నవతెలంగాణ
వరంగల్, హనుమకొండ, జనగామ
మహబూబాబాద్, ములుగు, భూపాలపల్లి
శుక్రవారం 19 మే 2023

ఏకే హెల్పింగ్ ఫౌండేషన్ చేయూత



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

జాతీయ స్థాయి క్రికెట్ పోటీలలో అండర్ 16 మహారాష్ట్ర పుణె లో మే 20 నుండి 22 వరకు జరిగే జాతీయ స్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికైన భూపాలపల్లి మండలం గొర్లవేడు గ్రామానికి చెందిన తోట సాయిచరణ్‌కి చేయూతనందిస్తామని ఏకే హెల్పింగ్ ఫౌండేషన్ అధ్యక్షుడు శ్రీధర్ తెలిపారు గురువారం సాయి చరణ్‌కు సన్మానం కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చరణ్‌కు కావలసిన అన్ని సదుపాయాలు ఏకే హెల్పింగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తామని అన్నారు. భవిష్యత్తులో అన్ని విధాలుగా తోడ్పాటు అందిస్తాం అని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కొటం క్రిష్ణ, మర్రి రాము, పుప్పాల లక్ష్మణ్, ఇర్ఫాన్ అలీ పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనానికి తరలివెళ్ళిన మార్కండేయ కాలనీ వాసులు



నవతెలంగాణ-వరంగల్

వరంగల్ తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు నన్నపనేని నరేందర్ గురువారం సీకేఎం కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనానికి 12వ డివిజన్ మార్కండేయకాలనీవాసులు తరలివెళ్లారు. 12వ డివిజన్ కార్పొరేటర్ కావటి కవిత- రాజు యాదవ్, కాలనీ అధ్యక్షులు బూర రమేష్ ఆధ్వర్యంలో కాలనీ వాసులు స్వచ్ఛందంగా తరలివెళ్ళారు. ఎమ్మెల్యే నరేందర్ ప్రత్యేక చొరవతో కాలనీలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి సహకారం అందించారని, కాలనీలో మౌళిక వసతులు కల్పించారని కాలనీవాసులు ఎమ్మెల్యేకు మద్దతుగా ఆత్మీయ సమ్మేళనానికి తరలివెళ్ళారు.

బీజేపీ ఎంపీని అరెస్ట్ చేసి పార్లమెంట్ సభ్యత్వం రద్దు చేయాలి

ప్రజాసంఘాల భారీ రాస్తారోకో, ధర్నా

నవతెలంగాణ-హనుమకొండ /జనగామ



దేశానికి చెందిన మహిళా రెజ్లర్స్‌పై లైంగిక వేధింపులకు పాల్పడిన బీజేపీ ఎంపీ, చైర్మన్ బ్రిజ్ భూషణ్ చరణ్‌సింగ్‌ను అరెస్టు చేసి, పార్లమెంటు సభ్యత్వాన్ని రద్దు చేయాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా రాస్తారోకోలు, ధర్నాలు, నిరసన కార్యక్రమాలకు ఐదు ప్రజాసంఘాలు ఇచ్చిన పిలుపులో భాగంగా గురువారం హనుమకొండ జిల్లా కాకతీయ యూనివర్సిటీ జంక్షన్‌లో సీఐటీయూ, ఐద్వా, గిరిజన సంఘం, కేవీపీఎస్, ఆధ్వర్యంలో భారీ నిరసన, రాస్తారోకో నిర్వహించారు. వందలాదిమంది ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు. వి వీరన్న అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు టి ఉప్పలయ్య, ఐద్వా జిల్లా కార్యదర్శి ఎల్ దీప, గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి వి వీరన్న పాల్గొని ప్రసంగించారు. 23 రోజులకు పైగా రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడిన భూషణ్ చరణ్‌సింగ్‌ను కాపాడేందుకు ప్రధాని మోడీ ప్రయత్నించడం సిగ్గుచేటని అన్నారు. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద రెజ్లర్స్ నిరసన కార్యక్రమాలు చేస్తుంటే మోడీ పట్టనట్టు వ్యవహరించడం సరికాదన్నారు. అదే ప్రతిపక్ష పార్టీలలో రకరకాల ఆరోపణలు చేస్తూ నిత్యం ఈడీ, సిబిఐలను ఉపయోగించి కేసులు పెట్టి అరెస్టులు చేయించి జైలుకు పంపుతున్న బీజేపీకి ఆ పార్టీ ఎంపీని ఎందుకు అరెస్టు చేయట్లేదని ప్రశ్నించారు. దేశంలోని మేధావులు, వివిధ సంస్థలు ప్రజా సంఘాలు, రెజ్లర్ల నిరసనలతో ఉద్యమాలు చేస్తున్నప్పటికీ ఫలితం లేకుండా పోయిందన్నారు. బీజేపీ దేశభక్తి ముసుగులో మతోన్మాదాన్ని అమలు చేస్తూ, దేశ సంపదను కార్పొరేట్లకు తాకట్టు పెడుతున్నదని విమర్శించారు. ఇప్పటికైనా బిజెపి ఎంపీని అరెస్టు చేసి పార్లమెంటు సభ్యత్వాన్ని రద్దు చేయకుంటే దేశవ్యాప్తంగా బీజేపికి కర్ణాటకలో పట్టిన గతే పడుతుందన్నారు. సీఐటీయూ నాయకులు కుక్క ముడి రవీందర్, వల్లెపు రాజు, వల్లేపు లింగమూర్తి, బానోతు వెంకన్న, కే రాజేష్,రవీంద్ర చారి, ఇమ్మడి సుధాకర్, ఐద్వా నాయకులు జిల్లా అధ్యక్షురాలు జయశ్రీ, ఏం రమా, ఉమా,విజయ, స్వాతి,సుజాత, గిరిజన సంఘం నాయకులు తిరుపతి, సారయ్య, రమేషు, కెవిపిఎస్ నాయకులు ఏ బాబురావు పాల్గొన్నారు.

అలాగే జనగామ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో సీపీఐ(ఎం), ఏఐకేఎస్, సీఐటీయూ, ఐద్వా, ఎస్ఎఫ్ఐ తదితర ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ప్లకార్డులు చేత పట్టుకొని నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు ఇర్రీ అహల్య, భూక్య చందు నాయక్, చుంచు విజేందర్, శభాన ,బాణోత్ ధర్మభిక్షం, అజ్మీరా సురేష్ నాయక్ మాట్లాడారు. రెజ్లర్స్ పోరాటానికి మద్దతుగా ఈ నిరసన కార్యక్రమం చేపడుతున్నామన్నారు, కేంద్ర ప్రభుత్వం,బ్రిజ్ భూషణ్ సింగ్ ను తక్షణమే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. నిందితులపై పోక్సో చట్టంతో పాటు కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. వేధింపులు ఆరోపణలపై న్యాయమైన విచారణ జరిపాలన్నారు. ఇలాంటి ఘటనలు కారణం కాకూడదన్నారు. ప్రజాసంఘాల నాయకులు జోగు ప్రకాష్, చీర రజిత అంజమ్మ, శ్రీలాత చంద్రకళ చిర్ర శ్రీను తదితరులు పాల్గొన్నారు.



పేదలకు ఇండ్ల పట్టాలివ్వాలి

కలెక్టరేట్ ఎదుట సీపీఐ(ఎం) ధర్నా

నవతెలంగాణ-జనగామ



బచ్చన్నపేట మండలం చిన్న రాంచెర్ల గ్రామ రెవెన్యూ పరిధి ప్రభుత్వ భూమిని అక్రమార్కుల నుండి విడిపించి పేదలకు ఇండ్ల స్థలాల పట్టాలివ్వాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి డిమాండ్ చేశారు. గురువారం స్థానిక కలెక్టరేట్ ఎదుట మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ అధ్యక్షతన మండలానికి చెందిన ఇల్లు లేని నిరుపేదలు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మోకు కనకారెడ్డి మాట్లాడుతూ... బచ్చన్నపేట మండలం చిన్న రాంచెర్ల గ్రామ రెవెన్యూ పరిధి సర్వేనెంబర్ 174లో గోపాల్ నగర్ గ్రామపంచాయతీ పరిధి ప్రభుత్వ భూమి ఉందన్నారు. ఈ భూమిని అధికార పార్టీకి చెందిన గిరబోయిన అంజయ్య తప్పుడు పత్రాలు సష్టించి భూమి ఆక్రమించుకొని అక్రమంగా సాగు చేసుకుంటున్నారని అన్నారు. ఈ భూమిలో రెవెన్యూ అధికారులు ప్రభుత్వ భూమి అని బోర్డు కూడా ఏర్పాటు చేశారన్నారు. ఈ విషయం గ్రామ ప్రజలు సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో అనేకసార్లు ప్రభుత్వ అధికారుల దష్టికి తీసుకువెళ్లినప్పటికీ ఫలితం లేకుండా పోయిందని అన్నారు. కోట్ల విలువ చేసే భూమిని కొల్లగొట్టి ప్రభుత్వాన్ని ప్రజలను మోసం చేసే పద్ధతిలో అధికార పార్టీ నాయకుడు వ్యవహరిస్తున్నాడని అన్నారు. అధికారాన్ని అడ్డుపెట్టుకొని ప్రభుత్వ వనరులను ఆక్రమంగ దోచుకొంటున్నారన్నారు. దీనికి వ్యతిరేకంగా మండల ప్రజలు ప్రతిపక్ష నాయకులు ప్రజాసంఘాలు పెద్ద ఎత్తున పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఇల్లు లేని పేదలకు గతంలో డబుల్ బెడ్ రూములు నిర్మించి ఇస్తామని చెప్పి మండలంలో ఎక్కడ కూడా డబుల్ బెడ్ రూమ్ నిర్మించ లేదన్నారు.బీఆర్ఎస్ పాలనలో పేదలకు ఎక్కడ కూడా ఇండ్ల స్థలాలు ఇవ్వలేదు అన్నారు. పేద ప్రజలకు కనీసం నివాసం కోసం ఇండ్ల స్థలం ఇవ్వలేని దుస్థితిలో ఉన్నారని అన్నారు. ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకొని పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి ప్రభుత్వం ప్రకటించిన రూ.3లక్షలు ఇచ్చి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు జోగు ప్రకాష్, సుంచు విజేందర్, మండల నాయకులు మినలాపురం ఎల్లయ్య, రామగల అశోక్, కళ్లెంశైలజ, కర్రి నరేష్, మనీ భూ పోరాట నాయకులు పర్వతం నర్సింలు, కడకంచి బాలరాజ్, చింతల చంటి, గంగరబోయిన బుచ్చవ్వ , ఒడపల్లి సంపూర్ణ, అల్వాల రాజు, వీరబోయిన ఎల్లవా, గంగరబోయిన రాజవ్వ, బొట్టు ఏదమ్మా, లబ్ధిదారులు పాల్గొన్నారు.



లక్ష్య సాధన దిశగా కృషి చేయ్యాలి

ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి

నవతెలంగాణ-జనగామ

విద్యార్థులు లక్ష్యసాధన దిశగా కషిచేసి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి అన్నారు. గురువారం పిఆర్‌టియు టీఎస్ జనగామ జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు కొల్ల మహిపాల్‌రెడ్డి అధ్యక్షతన జిల్లా ప్రధాన కార్యదర్శి నూకల ఎల్లారెడ్డి సమన్వయంతో స్థానిక ఎస్ ఎమ్ఆర్ గార్డెన్‌లో జరిగిన పదవ తరగతి విద్యార్థులకు ప్రతిభా అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముత్తిరెడ్డి పాల్గొన్నారు. జిల్లా నుండి 10 జీపీఏ సాధించిన 14మంది విద్యార్థులను సన్మానించారు. విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జనగామ జిల్లాలోని వివిధ పాఠశాలల విద్యార్థులు ఈ సంవత్సరం పదవ తరగతి ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా మండల స్థాయిలో అవార్డులు పొందడం సంతోషకరమన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఈ విధంగా అత్యున్నత ఫలితాలు సాధించడం, ఇందుకు కృషి చేసిన ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు టియస్ రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమలాకర్‌రావు, మాజీ ఎంఎల్‌సి పూల రవీందర్, డీఈఓ కె రాము, పెద్ది వెంకటనారాయణ గౌడ్, కల్నల్ మాచర్ల భిక్షపతి, కనుకరాజు, ఎంఈఓలు బి భగవాన్, ఏ చంద్రారెడ్డి, వివిధ మండలాల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు ,మండల,జిల్లా,రాష్ట్ర బాధ్యులు విద్యార్థులు,విద్యార్థుల తల్లి దండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



పల్లెలు దేశానికే పట్టుకొమ్మలు

జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య

నవతెలంగాణ-పాలకుర్తి

గ్రామీణ పల్లెలు దేశానికే పట్టుకొమ్మలని,గ్రామాల పచ్చదనం పరిశుభ్రత అందరి బాధ్యతగా గుర్తించాలని జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య అన్నారు. ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాల్లో భాగంగా గురువారం మండలంలోని తొర్రూరు, విసునూరు గ్రామాలను సందర్శించి పారిశుధ్య పరిశుభ్రత కార్యక్రమాలను పరిశీలించారు. ఇంటింటికి తిరుగుతూ సైడ్ డ్రైనేజీ, అంతర్గత రోడ్లు, ఇంటింటికి జరుగుతున్న సెగ్రిగేషన్, నర్సరీలు పల్లె ప్రకతి వనాలు, వైకుంఠధామాలను పరిశీలించారు, మండలంలోని తొర్రూరులో ఆయిల్ ఫామ్ సాగును పరి శీలించారు. విసునూరులో జరుగుచున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని సంద ర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక పారిశుధ్య వారోత్సవాలను పురస్కరించుకొని జిల్లాలో ప్రతి గ్రామం వార్డు పరిశుభ్రత పచ్చదనంతో ఉండేలా సిబ్బంది పని చేయాలని సూచించారు. గ్రామ కార్యదర్శి లు వారికి కేటాయించిన లక్ష్యాలను సమయానుకూలంగా పూర్తి చేయాలని ఆదేశించారు. పాలకుర్తి మండలం తొర్రూరు గ్రామంలో ఆయిల్ పామ్ పంటల సాగుపై రైతులను, అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అధిక దిగు బడి కలిగిన ఆయిల్ పామ్ పంటలను అందరూ ఎంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి రంగాచారి, ఉద్యానవన శాఖ అధికారిని కె.ఆర్ లత, ఎంపీడీవో వనపర్తి అశోక్ కుమార్, ఆయా గ్రామాల సర్పంచులు నాయిని మల్లారెడ్డి, నకిర్త యాకయ్య, కంటి వెలుగు కార్యక్రమం వైద్యాధికారి వెంకటరమణ, పంచాయితీ కార్యదర్శులు మహేష్, వేణు మాధవ్, ఏఎన్ఎం వనజ, వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు రైతులు పాల్గొన్నారు.

పనుల్లో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి



రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మనఊరు మనబడి కార్యక్రమంలో జిల్లాలోని 149 పాఠశాలను ఎంపిక చేసి అభివద్ధి కార్యక్రమాల్లో ఆయా పాటశాలల్లో జరుగుతున్న పనుల పురోగతిపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మండలాల వారిగా పాఠశాలల్లో నిర్మాణం లో ఉన్న అదనపు తరగతి గదులు, త్రాగునీరు, మరుగుదొడ్ల నిర్మాణం, కాంపౌండ్ వాల్స్, తరగతి గదుల్లో ఫ్లోరింగ్ తదితర పెండింగ్ పనులను మే 31 లోగా పూర్తిచేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని ఆదేశించారు. పెండింగ్ పనులను పూర్తి చేయడం లో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ విజయలక్ష్మి ,మండల ప్రత్యేక అధికారులు, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులు, విద్యా శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అన్ని కాలనీలకు మిషన్ భగీరథ పైపులు వేయాలి

ప్రతిరోజు తాగునీరు అందించాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్

నవతెలంగాణ-మహబూబాబాద్



మహబూబాబాద్ పట్టణంలో ప్రతి కాలనీకి మిషన్ భగీరథ కొత్త పైపులైను వేసి ప్రతిరోజు నీరు అందించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. గురువారం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ ఆఫీస్ ముందు ఖాళీ బిందెలతో నిరసన చేపట్టి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సాధుల శ్రీనివాస్ మాట్లాడుతూ మిషన్ భగీరథ ప్రారంభించి ఆరు సంవత్సరాలు కావస్తున్నా ప్రభుత్వం, అధికారుల నిర్లక్ష్యం వల్ల ఇప్పటికీ పనులు పూర్తి కాలేదని విమర్శించారు. ప్రతి సంవత్సరం వేసవి వచ్చిందంటే ప్రభుత్వం ప్రజా ప్రతినిధులు మాయమాటలు చెప్పి కాలయాపన చేస్తున్నారన్నారు. శాశ్వత పరిష్కారం చూపకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. పట్టణంలో 50 సంవత్సరాల క్రితం వేసిన పాత పైప్ లైనుకు మిషన్ భగీరథ పైపులైనుకు లింకు చేస్తే నీటి ప్రవాహానికి ఎక్కడికక్కడ పైపులైన్ పగిలి రోడ్లు గుంతలమయంగా మారుతున్నాయని అన్నారు. వెంటనే కొత్త పైపు లైన్ వేయాలని డిమాండ్ చేశారు. నున్న నారాయణ కాలనీ, జ్యోతిబాస్ నగర్‌కాలనీ, గుండ్లకుంట హనుమంతరావునగర్, ఎల్బీజీ నగర్ కాలనీలలో పైప్ లైన్లు వేసి నల్లాలు బిగించినా నీరు రాక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వెంటనే మిషన్ భగీరథ నీరు ప్రతిరోజు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మాణిక్య నగర్, తోట బిక్షంనగర్, పాత కలెక్టర్ ఆఫీస్ వద్ద పైప్‌లైన్ వేసి పీరు అందించాలని డిమాండ్ చేశారు. మాణిక్య నగర్ కాలనీకి సిసి రోడ్డు, తోట బిక్షం నగర్‌కు బీటి రోడ్డు వేయాలని డిమాండ్ చేశారు. లేదంటే ప్రజలను సమీకరించి మున్సిపాలిటీని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సుర్లపు సోమయ్య, జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు చీపిరి యాకయ్య, హేమా నాయక్, పట్టణ కమిటీ సభ్యులు యమ గాని వెంకన్న, తోట శ్రీనివాస్, కుమ్మరి కుంట్ల నాగన్న, బానోతు వెంకన్న, తాజ్ను. సావిత్ర, ఉపేంద్ర, కళావతి, అనిత, రెహనా అనూష, షేర్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

నవతెలంగాణ 'ఎఫెక్ట్'.. భగీరథ పైప్‌లైన్ మరమ్మతులు

హర్షం వ్యక్తం చేసిన రెండు పంచాయతీల ప్రజలు

నవతెలంగాణ-గార్ల



మిషన్ భగీరథ పైప్ లైన్ కు మరమ్మత్తులు చేపట్టేది ఎవరు' అనే శీర్షికన గురువారం నవతెలంగాణ పత్రికలో కథనం ప్రచురితమైన విషయం విధితమే. అదే రోజు అధికారులు స్పందించి మరమ్మత్తులు చేపట్టారు. మండలంలోని శేరిపురం గ్రామ సమీపంలో ఆర్‌అండ్‌బీ రోడ్డు నిర్మాణ పనులలో భాగంగా అలుగుపై నిర్మిస్తున్న చప్టా నిర్మాణం చేపడుతున్న సమయంలో మిషన్ భగీరథ పైపును తొలగించి డమ్మీ చేశారు. దీంతో పినిరెడ్డిగూడెం, బాలాజీ తండా పంచాయతీలకు వారం రోజులపాటు తాగునీటి సరఫరా నిలిచిపోయింది. ఈ క్రమంలో అటు రోడ్డు నిర్మాణ కాంట్రాక్టర్ ఇటు మిషన్ భగీరథ అధికారులు పట్టించుకోకపోవడంతో నవతెలంగాణ అందించిన కథనం పై స్పందించిన మిషన్ భగీరథ ఎఈ వేణు గోపాల్ రెడ్డి వెంటనే యుద్ధ ప్రాతిపాదికన పైపు లైన్ ను జాయింట్ చేయించారు. గురువారం రాత్రి నుండే మిషన్ భగీరథ నీటిని సరఫరా చేస్తామని వెల్లడించారు. వారం రోజుల నీటి సమస్యను అధికారుల దష్టి కి తీసుకవెళ్ళి నీటి సమస్యను పరిష్కరించడానికి కృషి చేసిన నవతెలంగాణ పత్రిక కు ఆయా గ్రామాల ప్రజలు కతజ్ఞతలు తెలిపారు.

ప్రతిపక్షాల అబద్ధాల కోరు మాటలను నమ్మరు

ఎన్నికల్లో విజయం గులాబీదే

ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య

నవతెలంగాణ-రఘునాథపల్లి



రాష్ట్రంలో ప్రతిపక్షాలు చేస్తున్న అబద్ధాల కోరు మాటలను ప్రజలు ఎవరు నమ్మే స్థితిలో లేరని దేశంలో ఎక్కడలేని విధంగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ఆదుకుంటున్నారని మాజీ డిప్యూటీ సీఎం, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు. గురువారం మండల పరిధి నిడిగొండ గ్రామంలోని వెంకటేశ్వర ఫంక్షన్ హాల్‌లో సీనియర్ నాయకులు నామాల బుచ్చయ్యగౌడ్ అధ్యక్షత నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొని మాట్లాడారు. స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ అభివద్ధిలో నాలుగో స్థానంలో నిలిచిందని అన్నారు. నియోజకవర్గానికి 3,000 ఇండ్లు మంజూరయ్యాయని తెలిపారు. అత్యధికంగా దళితులు ఉన్న ఈ నియోజకవర్గంలో 11,000మంది లబ్దిదారులకు దళిత బంధు రానున్నట్లు వివరించారు. పనిచేసే ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలాగా కాపాడుకుంటున్నానని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ కేంద్రంలో అధికారంలోకొచ్చేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నారని తెలిపారు. రాబోయే కాలానికి మూడోసారి ముఖ్యమంత్రి కేసీఆర్ అని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 60 లక్షల సభ్యత్వాలు కలిగిన ఏకైక పార్టీ బీఆర్ఎస్ అన్నారు. త్వరలోనే ప్రతి గ్రామంలో పర్యటించి కార్యకర్తలను ఆదుకుంటానని వివరించారు. ఈ కార్యక్రమంలో స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి మాజీ ఎంపీపీ వై కుమార్ గౌడ్, జెడ్పీటీసీ ల జిల్లా ఫోరం అధ్యక్షులు బొల్లం మణికంఠ అజయ్, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ నామాల బుచ్చయ్య గౌడ్, జనగామ మార్కెట్ వైస్ చైర్మన్ మున్సిపట్ల విజయ్, యాక స్వామి గౌడ్, శివరాత్రి రాజు, మాల రాజు, మనోజ్ రెడ్డి, నియోజకవర్గ మహిళా ఇన్చార్జి మట్లపల్లి సునీత రాజు, తిప్పారావు రమ్య, లోకుంట్ల సుజన్ కుమార్, అశోక్, తిప్పారపు మమత పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వర్షం దెబ్బకు మామిడి రైతు అతలాకుతలం

నాణ్యత లోపంతో నష్టాల పాలు

ప్రభుత్వం ఆదుకోవాలన వేడుకోలు

నవతెలంగాణ-గోవిందరావుపేట



ములుగు జిల్లా గోవిందరావుపేట మండలవ్యాప్తంగా సుమారు 2వేల ఎకరాలకు పైగా రైతులు మామిడి తోటలు సాగు చేస్తున్నారు. ఈ సంవత్సరం మామిడి కాపు అధికంగా ఉండడంతో తోటలు పట్టిన వారు ఆశలు పెట్టుకున్నారు. తెగుళ్ల బారీ నుంచి తోటను రక్షించేందుకు అష్టకష్టాలు పడ్డారు. ఫలితంగా ఒకటి రెండు పర్యాయాలు కొంతమంది మామిడి కాయలను మార్కెట్‌కు తీసుకెళ్లగా మంచి ధర పలికిందని రైతులు పేర్కొంటున్నారు. మరింత రేటు పలుకుతుందనే దశలో అకాల వర్షాలు నష్టాల పాలు చేస్తున్నాయి. గత రెండు పర్యాయాలు వర్షాలు వరుసగా పడడంతో కాయలు నల్లబడి పురుగుచేరి నాణ్యత దెబ్బతింది. కాయల్లో పురుగు రావడంతో తీవ్ర నష్టం వాటిల్లింది.దీంతో రైతులు తోటలు పట్టిన గుత్తేదారులు లబోదిబోమంటున్నారు. మండల పరిధి చల్వాయి గ్రామం జిల్లెల్లగడ్డ ప్రాంతంలో శేషులు, మురళికి సంబంధించిన తోటలను పట్టిన గుత్తేదారు కోయకుండానే తోటలను వదిలివేశారు. నాణ్యత లేకపోవడంతో కోసిన కూళ్ల ట్రాన్స్‌పోర్ట్ భారం భయంతో తోటలను వదిలేసినట్లు పేర్కొంటున్నారు. గత సంవత్సరం కాపు తక్కువగా ఉన్న ధర ఉండటంతో లాభాలు వచ్చిన మాట వాస్తవమేనని, ఈసారి కాపు అధికంగా ఉన్నా పనికిరాకుండా పోయిందని ఆందోళన చెందుతున్నారు. కేవలం వర్షాల వల్లే ఇలా జరిగిందని ఇప్పుడు చేసేదేమీ లేక తోటలను వదిలేస్తున్నామని వాపోతున్నారు.

పెట్టుబడి రూ.20 లక్షలు... రూ.2లక్షలు కూడా రాలే...



ఈ సంవత్సరం రూ.20 లక్షలతో తోటలు పట్టాం. పూత దశ నుండి నేటి వరకు కావలా కూలీలకు మొత్తం రూ.25లక్షలకు పైగా ఖర్చు వచ్చింది. ఈ సంవత్సరం మొదటి దఫా కాయలు విక్రయించినప్పుడు రూ.2లక్షల నుంచి రూ.3లక్షలు చేతికి వచ్చాయి. బంగినపల్లి మామిడి రకం నాణ్యత లేకుండా పోయింది. దీంతో మార్కెట్‌లో డబ్బులు ఇచ్చేందుకు వ్యాపారులు తిరకాసు పెడుతున్నారు. నాణ్యత లేదని కాయ మచ్చ వచ్చిందంటూ డబ్బులు ఇవ్వడం లేదు. ప్రభుత్వం ఇప్పటికైనా మామిడి రైతుల బాధలను గుర్తించి కోయని కాయలను సర్వే చేసి న్యాయం చేయాలి.

–మహ్మద్ మాషూక్, గోవిందరావుపేట

'డబుల్' ఇండ్లు ఇవ్వకుంటే ప్రగతి భవనం ముట్టడిస్తాం

సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్

నవతెలంగాణ-జనగామ

హైకోర్టును ఆశ్రయించిన వెల్దండ గ్రామ అర్హులైన నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వకుంటే ప్రగతి భవనం ముట్టడిస్తామని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్ హెచ్చరించారు. నాలుగు నెలలుగా నర్మెట్ట మండలం వెల్దండ గ్రామంలో అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని ఆందోళన చేస్తున్న జిల్లా అధికారులు పట్టించుకోవడంలేదని అన్నారు. వారంలోగా వారికి ఇండ్లు కేటాయించకుంటే వెల్దండ గ్రామం నుండి ప్రగతి భవన్ వరకు పాదయాత్ర చేస్తామని అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద వెల్దండ గ్రామానికి చెందిన నిరుపేదలు ప్లకార్డులతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా విజేందర్ మాట్లాడుతూ వెల్దండ గ్రామంలో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లను అధికార పార్టీ నాయకులకు ప్రజాప్రతినిధుల బంధువులకు సొంత వ్యవసాయ భూములు కలిగిన వారికే కేటాయించారన్నారు. అర్హులైన నిరుపేదల పట్ల వివక్షత చూపుతున్న తాసిల్దార్ శ్రీనివాసును సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. తాసిల్దార్ ఎమ్మెల్యేకు తొత్తుగా మారి నిబంధనలకు విరుద్ధంగా ఇండ్ల పంపిణీ చేస్తున్నాడని ఆరోపించారు. హైకోర్టు కూడా అర్హులకు న్యాయం చేయాలని ఆదేశాలిచ్చినా అమలు చేయట్లేదన్నారు. పేదలకు న్యాయం చేయకుంటే ముఖ్యమంత్రి దష్టికి తీసుకెళ్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వెల్దండ గ్రామానికి చెందిన నిరుపేదలు చేర్యాల రాధిక, శివగారి సావిత్రి, మధుర బోయిన కొమురయ్య, చందా చంద్రకళ, అనిత, కళావతి, కొమరమ్మ, ఎల్లమ్మ, పీటర్ తదితరులు పాల్గొన్నారు.



పాఠ్యపుస్తకాలొచ్చేశాయ్...

పాఠశాల పునర్‌ప్రారంభం రోజునే అందించేందుకు ఏర్పాట్లు

జిల్లాలో 510 పాఠశాలల్లో 33,453 విద్యార్థులకు పంపిణీకి సిద్ధం

నవతెలంగాణ - ములుగు



సర్కారు బడిలో చదివే విద్యా ర్థులకు రాష్ట్ర ప్రభు త్వం ప్రైవేటుకు ధీటుగా వసతులను కల్పించ డంతో పాటు నాణ్యమై న, గుణాత్మ కమైన విద్య అం దించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అందులో భాగంగా జిల్లా కలెక్టర్ కృష్ణ ఆదిత్య ఆదే శానుసారం పాఠశాలల పునర్ ప్రారంభం రోజున విద్యార్థుల చేతుల్లో ఉచిత పాఠ్యపుస్తకాలు అందేలా ఏర్పాట్లలో భాగంగా అన్ని మండల కేంద్రాలకు ఉచిత పాఠ్యపుస్తకాలు చేరినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణిని తెలిపారు. జిల్లాలో 510 పాఠశాలలు ఉండగా, 33,453మంది విద్యార్థులు చదువుతున్నారని, వీరికి ఉచిత పాఠ్యపుస్తకాలు 2,24,120 అవసరం ఉందని ప్రభుత్వానికి ప్రతిపాదన పంపగా ఇప్పటివరకు జిల్లాకు 91,570 పుస్తకాలు చేరుకున్నాయన్నారు. కాగా 1,32,550 పుస్తకాలు రావాల్సి ఉందన్నారు. ఇప్పటికే జిల్లాలో 125 పాఠశాలల్లో మన ఊరు మనబడి పథకంలో భాగంగా సౌకర్యాలను మెరుగుపరిచినట్టు తెలిపారు. విద్యార్థులకు సరిపడా యూనిఫార్మ్, ఉచిత పాఠ్యపుస్తకాలు జూన్‌లో పాఠశాలలు పున ప్రారంభం రోజే విద్యార్థులకు ఉ పంపిణీ చేస్తారని తెలిపారు. జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశానుసారం కోఆర్డినేటర్లు అర్షం రాజు, సాంబయ్య, మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసులు వెంకటాపూర్ మండలంలో ఏకరూప దుస్తులు కుట్టడం, తయారీ తీరును పరిశీలించారు.

పకడ్బందీగా ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ

జిల్లాకు రావాల్సిన పాఠ్యపుస్తకాలు 2,24,120 కాగా 91,570 పుస్తకాలు జిల్లాకు చేరగా వాటిని వెంట వెంటనే మండల కేంద్రాలకు పంపించడం జరిగింది. రాబోయే పుస్తకాలను కూడా వెనువెంటనే మండల కేంద్రాలకు పంపించి పాఠశాల పున ప్రారంభంలోగా పాఠ్య పుస్తకాలు పాఠశాలలకు చేరే విధంగా చర్యలు తీసుకుంటున్నాం.

–జిల్లా ఉచిత పాఠ్యపుస్తకాల నోడల్ అధికారి అప్పని జయదేవ్

నెలాఖరులోపు దుస్తులు సిద్ధం చేయాలి

ప్రభుత్వ పాఠశాలల్లో చదువు తున్న విద్యార్థులకు పంపిణీ చేసే ఉచిత ఏకరూప దుస్తులను ఈ నెలాఖరు లోపు కుట్టించేలా ఎంఈవోలు, ప్రధానోపా ధ్యాయులు చర్యలు తీసుకోవాలి. జిల్లాలో 23,431 మంది విద్యా ర్థులకు రెండు జతలకు సరిపడా యూనిఫామ్ క్లాత్ వచ్చింది. బాల, బాలికలకు ప్రభుత్వం నిర్ణయించిన కొత్త మోడల్ ప్రకారం సరిపడా సైజుల్లో కుట్టాలి. కొత్త డిజైన్ ప్రకారం కుట్టు మిషన్ నిర్వాహకులకు అవగాహన కల్పించాలి. బడుల పునఃప్రారంభం నాటికి ముందే పాఠశాలలకు ఏక రూప దుస్తులు చేరుకునేలా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలి. ఇందుకు మండల విద్యాశాఖ అధికారులు, కోఆర్డినేటర్లు కృషి చేయాలి.

–జిల్లా విద్యాశాఖ అధికారి జి.పాణిని

దేశానికి రోల్డ్ మోడల్ నెల్లుట్ల : స్టేట్ అబ్జర్వర్ కళ్యాణి



నవతెలంగాణ-లింగాలఘనపురం

నెల్లుట్ల గ్రామం దేశానికి రోల్డ్ మోడల్ అని అసిస్టెంట్ డైరెక్టర్, స్టేట్ అబ్జర్వర్ ఎస్ కళ్యాణి అన్నారు. గురువారం మండలం లోని నెల్లుట్ల గ్రామంను సందర్శించి పరిశీలించారు. దేశానికీ రోల్డ్ మోడల్గా ఉంవని కిదిబిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిట్ల స్వరూప భూపాల్ రెడ్డి , డిఎల్పీఓ పార్థసారధి , ఎంపిడిఓ మల్లికార్జున్, కార్యదర్శి రొండ్ల శ్రీనివాస్ రెడ్డి ,వార్డు సభ్యులు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

ముమ్మరంగా వాహనాల తనిఖీలు



నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండల కేంద్రంలో గురువారం సాయంత్రం ఎస్సై భవన సేన ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలు ముమ్మరంగా చేపట్టారు. ఈ సందర్భంగా సరియైన ధ్రువీకరణ లేని వాహనదారులకు జరిమానా విధించి అనుమానితులను ప్రశ్నించి వదిలిపెట్టారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రతి డ్రైవర్ తప్పనిసరిగా లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. వాహనదారులు సరైన ధ్రువీకరణ పత్రాలు వెంట ఉంచుకోవాలని సూచించారు. లేదంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. సివిల్ సీఆర్పి పోలీసులు ఉన్నారు

ఉచిత క్యాన్సర్ పరీక్షలు చేయించుకోవాలి

జిల్లా అదనపు కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవతెలంగాణ - ములుగు

ఉచిత క్యాన్సర్ వైద్య పరీక్షలు చేయించుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. గురువారం కలెక్టరేట్ కార్యాలయంలో వైద్యారోగ్య శాఖ అధికారులతో జిల్లా వైద్య ఆరోగ్య సంబంధిత శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి అదనపు కలెక్టర్ మాట్లాడారు. జిల్లా యంత్రాంగం, జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో సోమ, మంగళ, బుధవారాల్లో ఏటూర్‌నాగారం ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో ఉచిత క్యాన్సర్ పరీక్షలు నిర్వహిస్తున్నామని అన్నారు. 35 ఏండ్లు పైబడిన మహిళలు క్యాన్సర్ లక్షణాలు ఉన్నవారు వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. పొగాకు, గుట్కా, పొగ తాగే వ్యక్తులు క్యాన్సర్ పరీక్షలు చేయించుకోవాలని కోరారు. అత్యాధునిక యంత్రాలతో పాటు ప్రతిమ ఆసుపత్రి డాక్టర్లు వైద్య సిబ్బంది ఉంటారని తెలిపారు. ఈ ఉచిత క్యాన్సర్ వైద్య పరీక్షలు జిల్లా ప్రజలకు వ్యాప్తి చేసేలా అధికారులు విస్తృత ప్రచారం చేయాలన్నారు. ఈ సమావేశంలో డిపిఓ వెంకయ్య, వైద్యారోగ్య శాఖ అధికారులు ప్రతిమ హాస్పిటల్ వైద్య సిబ్బంది సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నర్సరీలను జెడ్పీ సీఈవో సందర్శన

నవతెలంగాణ- కాటారం

కాటారం మండలంలోని జాతీయ ఉపాధి హామీ పథకం కింద ఏర్పాటు చేసిన నర్సరీలను జడ్పీ సీఈవో ఎల్ విజయలక్ష్మి గురువారం సందర్శించి పలు సూచనలు చేశారు. మొక్కలను గ్రేడింగ్ చేయాలని, రెండు పూటల నీరు పట్టాలని, కలుపు మొక్కలను తొలగించాలని, 100శాతం మొక్కలు బతికేలా చర్యలు చేపట్టాలని పంచాయతీ కార్యదర్శి, క్షేత్ర సహాయానికి సూచించారు. మండల పరిషత్ కార్యాలయాన్ని సందర్శించారు. మొదటిసారి కార్యాలయం వచ్చిన సందర్భంగా జెడ్పి సీఈవో విజయలక్ష్మిని ఎంపీపీ సమ్మయ్య శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శంకర్‌నాయక్, ఎంపీటీసీ రవీందర్ రావు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

డీఆర్‌డీఓ పీడీ పురుషోత్తం

నవతెలంగాణ-గణపురం

గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ వీధుల్లో చెత్త చెదారం లేకుండా క్లీన్ అండ్ గ్రీన్‌గా ఉంచాలని డీఆర్‌డీఓ పీడీ పురుషోత్తం అన్నారు. గురువారం మండలంలోని బుర్ర కాయల గూడెం గ్రామాన్ని పరిశీలించి ప్రధాన వీధుల్లో ఉన్న చెత్త చేదారాన్ని తీపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకునేందుకు స్పెషల్ డ్రైవ్ ఏర్పాటు చేశామన్నారు. జూన్ రెండు వరకు గ్రామాలను అద్దం తయారు చేయాలన్నారు. రానున్న వర్షాకాలంలో చెత్త చెదారంతో దోమలు ఈగలు వాలి ప్రజలు రోగాల బారిన పడకుండా ఉండేందుకు ముందస్తు జాగ్రత్తగా స్పెషల్ డ్రైవ్ ప్రోగ్రామ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నేటి నుండి గ్రామాలలో చెత్తాచెదారం లేకుండా చేయాలన్నారు. అనంతరం బుర్రకాయల గూడెంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిం చి రైతులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అరుంధతి. ఇన్‌చార్జ్ ఈవో పిఆర్‌డి హరిచంద్ర రెడ్డి, పంచాయతీ కార్యదర్శి అజయ్, తదితరులు పాల్గొన్నారు.

కొలతల ప్రకారమే కూలీలకు వేతనాలు

నవతెలంగాణ-మల్హర్‌రావు

జాతీయ గ్రామీణ ఉపాధీ హామీలో భాగంగా కూలీలకు ఇచ్చిన కొలతల ప్రకారం పనులు చేస్తే రోజు కూలి రూ.272 వస్తోందని ఉపాధిహామీ ఏపీఓ హరీష్ చెప్పారు. గ్రామాల్లో కూలీల సంఖ్యను పెంచాలనే ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గురువారం ఏపీఓ సిబ్బందితో కలిసి నాచారం,తాడిచెర్ల, ఆన్‌సాన్ పల్లి గ్రామాల్లో కూలీలు చేస్తున్న పని ప్రదేశాలను పర్యవేక్షణ నిర్వహించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో కూలీలు ముఖ్యంగా షిప్ గ్రేడింగ్, చెరువు పూడికతీత, ఖండింత కందకాలు,అడవుల్లో బంటాలు పనులు నిర్వహిస్తున్నట్లుగా తెలిపారు. మండలంలో అన్ని గ్రామాల్లో ఉపాది పనులు జోరుగా కొనసాగుతున్నాయని, మొత్తం కూలీలు 2,982 మంది పనులకు వెల్లుతున్నారని చెప్పారు. కూలీలకు రోజు ప్రభుత్వం అందించే రూ.272 కూలి రావాలంటే ప్రతి కూలి కొలతలు ప్రకారం పని చేయాలని తగు సూచనలు,సలహాలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టెక్నీకల్ రేగా శేఖర్, పిల్డ్ అసిస్టెంట్లు దరావత్ దేవేందర్, బానోతు కిరణ్,కూలీలు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ప్రత్యేక పారిశుద్ధ్య పనులు

నవతెలంగాణ-మల్హర్‌రావు

ప్రత్యేక పారిశుధ్య ప్రణాళికలో భాగంగా గురువారం మండలంలోని వల్లెంకుంట, మల్లారం గ్రామాల పంచాయతీ కార్యదర్శులు నరేశ్, రాజుల ఆధ్వర్యంలో విస్తృతంగా పారిశుద్ధ్య పనులు చేపట్టారు.గ్రామాల్లో సర్పంచ్ లు శనిగరం రమేష్,గొనె పద్మ శ్రీనివాసరావు, ఆశా వర్కర్, అంగన్వాడీ టీచర్, వివోఏ లు అందరూ గ్రామంలో పాదయాత్ర చేపట్టి చేయాల్సిన పనులు గుర్తించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ సిబ్బంది రోడ్లను శుభ్రం చేయడం, రోడ్లకు ఇరువైపుల్లో ఉన్న ముళ్ల పొదలను తొలగించడం, ప్రభుత్వ భవనాలను పరిశుభ్రం చేయడం,మురుగు నీటి గుంతల్లో నీరు నిల్వ ఉండే ప్రాంతాలను మొరంతో నింపడం, ఇంటింటికి తిరుగుతూ చెత్త సేకరణ చేయడం , సేకరించిన చెత్తను సిగ్రిగేషన్ చేయడం లాంటి పనులు చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు లింగన్నపేట శ్రీదర్, రాజన్నరవిందర్,మదు, పారిశుద్ధ్య సిబ్బంది, వైద్య, అంగన్‌వాడి సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలు వడదెబ్బ జాగ్రత్తలు తీసుకోవాలి

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండలంలోని ఎడపల్లి గ్రామంలో గురువారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, కాళేశ్వరం వైద్య ఆరోగ్య సిబ్బంది పర్యటించారు. భారీ ఎండలు, అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నందున, వడదెబ్బ తగిలే అవకాశం ఉన్నదని ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచించారు. పనుల దృష్ట్యా బయటకు వెళ్ళిన్నపుడు శరీరం లో డీ హైడ్రేషన్ అయి నీటి శాతం తగ్గి ప్రాణాపాయం జరుగుతుందని అన్నారు. శరీరాన్ని సూర్యకాంతి పడకుండా కప్పివుండే విధంగా పలుచని కాటన్ దుస్తుల్లు ధరించాలన్నారు. తలకు రుమాలు, క్యాప్ ధరించాలన్నారు. ఎక్కువ ఓరల్ రేహైడ్రెషన్ సాల్ట్ కలిగిన చల్లని నీటిని, నిమ్మరసం, తదితర పానియాలు తీసుకోవాలన్నారు. మలేరియా, లెప్రసీ, శానిటేషన్, తదితర వాటిపై అవగాహనా కల్పించారు. సర్పంచ్ కుమ్మరి చిన్న మల్లయ్య,హెల్త్ ఎక్స్టెంషన్ ఆఫీసర్ ఏ స్వామి, హెల్త్ అసిస్టెంట్ అడప రాజ రమణయ్య, ఆశ వర్కర్ మల్లేశ్వరి, ప్రజలు పాల్గొన్నారు.

రాపల్లికోట గ్రామంలో కార్డన్ సెర్చ్

నవతెలంగాణ-మహాదేవపూర్

మండలం లోని రాపల్లి కోట గ్రామంలో గురువారం ఉదయం కార్డన్ సెర్చ్ నిర్వహించడం జరిగింది. మావోయిస్టులు సమాచారం మేరకు గ్రామంలో సోదాలు చేసి ప్రతి ఇంటిని క్షుణ్ణంగా తనిఖీ చేయడం జరిగింది. అనంతరం గ్రామస్తులతో సమావేశం ఏర్పాటు చేసి ఎస్సై రాజ్ కుమార్ మాట్లాడుతూ అభివృద్ధి నిరోధకులైన మావోయిస్టులకు సహకరిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. గ్రామంలో అపరిచిత వ్యక్తులు సంచరిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. గ్రామంలో మత్తు పదార్థాలైన గంజాయి, గుట్కా, సారా వంటివి విక్రయించవద్దని.. ఒకవేళ ఎవరైనా నిబంధనలు అతిక్రమించి విక్రయాలు చేపడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామంలో ఏదైనా సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, సిఆర్పిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

కంటి వెలుగును వినియోగించుకోవాలి : ఎంపీపీ

నవతెలంగాణ-పాలకుర్తి

కంటి వెలుగును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ నల్ల నాగిరెడ్డి అన్నారు. రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదేశాల మేరకు గురువారం మండలంలోని మంచుప్పుల లో జడ్పీ ఫ్లోర్ లీడర్ పుస్కూరి శ్రీనివాసరావు, ఎంపీడీవో వనపర్తి అశోక్ కుమార్, సర్పంచు బొమ్మగాని కొమురయ్య లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు అందత్వ నివారణ లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి గ్రామ కో ఆర్డినేటర్ పబ్బతి వెంకట్ రెడ్డి, వైద్యాధికారి వెంకటరమణ, సూపర్వైజర్ ఇంద్రాణి, ఏఎన్ఎంలు వనజ, భాగ్య, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

దేశంలో ఏకైక రాష్ట్రప్రభుత్వం బీఆర్ఎస్

నవతెలంగాణ - స్టేషన్‌ఘన్‌పూర్

దేశంలో ఎక్కడాలేని విధంగా అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాలను అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రప్రభుత్వం బీఆర్ఎస్ అని మాజీ డి ప్యూటీ సీఎం ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య, జెడ్పీ చైర్మన్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు పాగాల సంపత్ రెడ్డి అన్నారు. గురువారం చిల్పూర్ మండల కేంద్రంలో రూ. 20లక్షలతో ఆరోగ్య ఉపకేంద్రానికి శంకు స్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రూ. 1116 కోట్లతో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభం జరిగిందని అన్నారు. ఆరోగ్య తెలంగాణలో భాగంగా జాతీయ మలేరియా దినోత్సవం సందర్భంగా 610 కేసులు మాత్రమే నమోదయ్యాయని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకున్నారని చెప్పారు.పల్లె ప్రగతిలో భాగంగా మరుగు లేకుండానే గ్రామాలు పోటీ పడి శుభ్రంగా ఉండడం వల్ల క్రిమి కీటకాలు లేకుండా, జాగ్రత్త వహించడంతో, రోగాలు అధిక స్థాయిలో ప్రబలకుండా తగ్గిపోయిందని అన్నారు. రాబోయే రోజుల్లోవంతులవారీగా ప్రొసీడింగ్స్ రాగానే ఆరోగ్య ఉప కేంద్రాల పనులు ప్రారంభం అవుతాయని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఆరోగ్య మహిళ ద్వారా58రకాల పరీక్షలు నిర్వహిస్తునట్లు పేర్కొన్నారు. రాష్ట్ర దశాబ్ది పురస్కరించుకుని 21 రోజులు ఘనంగా వేడుకలు నిర్వహించబోతున్నారని అన్నారు. ఐకాస మెచ్చుకునే విధంగా అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి అందిస్తున్నారని అన్నారు. నియోజక వర్గ వ్యాప్తంగా డబల్ బెడ్ రూం గతంలో 1400 మంజూరీ కాగా, ఒక్క రాఘవపూర్,లో మాత్రమే పంపిణీ చేశామని, ప్రారంభ మయ్యాయని, పల్లగుట్ట, కొత్తపల్లి, కళ్లెం లో లబ్ధిదారుల ఎంపిక అయిందని, రాజవరం, నష్కల్ గ్రామాల్లో త్వరలోనే ఇస్తామని అన్నారు. 3లక్షల వ్యయంతో గహలక్ష్మి పేరిట జాగా ఉన్నవారికి 3వేల ఇండ్లు వస్తాయని నవంబర్ లోపే ఇస్తామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో ఎంపిపి బొమ్మిశెట్టి సరితా బాలరాజు, సర్పంచ్ ఉద్దేమారి రాజ్ కుమార్, ఉప సర్పంచ్ మహేందర్, నియోజక కో ఆర్డినేటర్ పోలేపల్లి రంజిత్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ బాలరాజు, రంగు హరీష్, తదితరులు పాల్గొన్నారు.



శంకుస్థాపనల్లోనూ కక్కుర్తేనా...

గతంలో డబల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణం కోసం ఏర్పాటు చేసిన శంకుస్థాపననే, నేటి ఆరోగ్య ఉపకేంద్రం నిర్మాణం కోసం అదే స్థానంలో శంకుస్థాపన చేయడం సదరు గుత్తేదారు కక్కుర్తికి నిదర్శనమని పలువురు విమర్శిస్తున్నారు.

కళ్యాణలక్ష్మీ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ

నవతెలంగాణ -తాడ్వాయి

మండల కేంద్రంలోని రైతు వేదిక భవన్ ఆవరణలో తాసిల్దార్ ములుగు శ్రీనివాస్ అధ్యక్షతన మండలంలోని మిగతా ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి గురువారం 61 కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ములుగు ఎమ్మెల్యే సీతక్క మాట్లాడుతూ దళారులను నమ్మి మోసపోవద్దని, పెళ్లి జరిగిన వెంటనే నేరుగా మీ సేవాలో దరఖాస్తు చేసుకొని మండల తాసిల్దార్ కార్యాలయంలో ఇస్తే సరిపోతుందని అన్నారు. 18 సంవత్సరాలు దాటిన ఆడపిల్లలకు మాత్రమే పెళ్లిళ్ళు చేయాలని తెలిపారు. ములుగు జడ్పీ వైస్ చైర్మన్ బడే నాగజ్యోతి మాట్లాడుతూ పేదింటి ఆడపడుచులకు అండగా ముఖ్యమంత్రి కేసీఆర్ నిలిచారని అన్నారు. ఆడబిడ్డల కష్టాలను చూసిన సీఎం కేసీఆర్ వారి కష్టాలను దూరం చేసేందుకు కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలను ప్రవేశపెట్టారన్నారు. ఎంపీపీ గొంది వాణిశ్రీ, గ్రంథాలయ చైర్మన్ గోవింద్ నాయక్, ఎంపీడీవో సత్యాంజనేయ ప్రసాద్, వైస్ ఎంపీపీ పాక కాంత, సర్పంచులు పుల్లూరి గౌరమ్మ, నాగేశ్వరరావు, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పులుసం పురుషోత్తం, ఎంపిటిసి జయమ్మ, ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



కళ్యాణ లక్ష్మితో పేదల్లో సంతోషం

గోవిందరావుపేట : కళ్యాణలక్ష్మితో ఆడపిల్లల పెళ్లిళ్ల చేసిన అమ్మల కళ్ళల్లో సంతోషం కనిపిస్తుందని ఎమ్మెల్యే సీతక్క అన్నారు. గురువారం మండల కేంద్రంలో తహసిల్దార్ అల్లం రాజకుమార్ ఆధ్వర్యంలో 59 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మీ చెక్కులు పంపిణీ చేశారు. తహసిల్దార్ రాజకుమార్, ములుగు జిల్లా వైస్ జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి, ములుగు జిల్లా గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, ఎంపీపీ సూడి శ్రీనివాస్ రెడ్డి , ఎంపీటీసీలు గోపిదాసు ఏడుకొండలు, గుండెబోయిన నాగలక్ష్మి- అనిల్ యాదవ్, చాపల ఉమాదేవి- నరేందర్ రెడ్డి, ఎలిశాల స్వరూప, తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.



అనుమతులు లేకుండా నిర్వహించడం నేరం

బాలల సంక్షేమ సమితి సభ్యులు


నవతెలంగాణ- ములుగు

అనుమతులు లేకుండా అద్దె రూములను నిర్వహించడం చట్టరీత్యా నేరమని బాలల సంక్షేమ సమితి సభ్యులు డాక్టర్ ఆకులపల్లి మధు, షాహెద బేగం అన్నారు. బుస్సాపూర్ గ్రామంలో ప్రైవేటు అద్దె రూములలో బుస్సాపూర్ గ్రామానికి చెందిన అబ్బాయిలు, ములుగు ప్రాంతానికి చెందిన అమ్మాయిలతో ఉంటున్నారని, అద్దె రూములు మైనర్ బాలలకు వసతి కల్పించి అసాంఘిక కార్యక్రమాలకు నిలయాలుగా మారుతున్నాయని అందిన విశ్వసనీయ సమాచారం మేరకు బాలల సంక్షేమ సమితి సభ్యులు డాక్టర్ ఆకులపల్లి మధు, షాహెదా బేగం తో జిల్లా సంక్షేమ అధికారి ఇపి ప్రేమలత జిల్లా బాలల పరిరక్షణ అధికారి జె.ఓంకార్, స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ కరుణాకర్ తో కలిసి గురువారం అద్దెకిస్తున్న ఇండ్లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రామంలోని అద్దె రూములను తనిఖీ చేస్తూ, సదరు యజమానులు ప్రభుత్వ నిబంధనలు తప్పకుండా పాటించాలన్నారు. కానీ ఇట్టి అద్దె రూములు ఎలాంటి ప్రభుత్వ నిబంధనలు పాటించడం లేదని, లైసెన్స్ కూడా తీసుకోలేదని అన్నారు. చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. మైనర్ బాలలకు ఎలాంటి అనుమతులు లేకుండా వసతి కల్పించడం నేరమని తెలిపారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయానికి వెళ్లి గ్రామ సర్పంచ్, కార్యదర్శులతో సమావేశమై అనధికారికంగా నిర్వహిస్తున్న వసతి గహాలను అద్దే రూములను తనిఖీ చేయాలని సూచించారు. ఏదైనా అవాంఛనీయ సంఘటన జరిగితే చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామంలో సదరు యజమానులను పిలిపించి సమావేశపరిచి నిబంధనలను తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారుల బందంతో పాటు గ్రామ సర్పంచ్ శ్రీమతి శ్రీలత, కార్యదర్శి అశోక్, సోషల్ వర్కర్ సుమన్, చైల్డ్ లైన్ రజినీ తదితరులు పాల్గొన్నారు.

గుడుంబా స్థావరాలపై పోలీసుల దాడులు

250 లి బెల్లం పానకం ధ్వంసం

ఆరుగురిపై కేసు నమోదు




నవతెలంగాణ-చిట్యాల

నాటు సారా తయారు చేస్తున్న కేంద్రాలపై దాడులు చేసి బెల్లం పానకాన్ని ధ్వంసం చేసి నాటు సార స్వాధీన పరుచుకొని ఆరుగురు పై కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి తెలిపారు. గురువారం మండలంలోని బాసింగ్ పల్లి గ్రామంలో నాటు సారా తయారు చేస్తున్న కేంద్రాలపై ఎక్సైజ్ పోలీసు సిబ్బంది ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 250 లీటర్ల బెల్లం ధ్వంసం చేశారు. 12 లీటర్ల నాటు సారా 20 కిలోల బెల్లాన్ని స్వాధీన పరుచుకొని తయారు చేస్తున్న ఆరుగురిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. గ్రామానికి చెందిన అజ్మీర శ్రీనివాస్, అజ్మీర రవీందర్, సమ్మయ్య ,మొగిలి, నరేష్, కుడిమాల సమ్మయ్య ఆరుగురి వ్యక్తులపై కేసు నమోదు చేసి చిట్యాల తాసిల్దార్ ముందు బైండ్ వర్క్ చేసినట్లు తెలిపారు. ఎస్సై మార్నింగ్ కానిస్టేబుల్స్ బాలకృష్ణ ,విజయ్ కుమార్, అలీ, ముజాఫర్లు పాల్గొన్నారు.

గిరిజన ప్రాంతాల్లో ఇంటింటికి మంచినీటి సరఫరా

ఐటీడీఏ పీఓ అంకిత్



నవతెలంగాణ- ఏటూరునాగారం ఐటీడీఏ

సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ(ఐటీడీఏ) పరిధి గిరిజన గూడేలు, గిరిజన తండాల్లో ప్రతి ఇంటికి నీటి సరఫరా మిషన్ భగీరథ ద్వారా జరిగేలా చూసేందుకు వాటర్‌మెన్‌లను నియమించినట్లు ఐటీడీఏ పీఓ అంకిత్ తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని ఐటీడీఏ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఐటీడీఏ పీఓ అంకిత్ మాట్లాడారు. ములుగు జిల్లాలోని 9 మండలాల్లో 351 గిరిజన ఆవాస ప్రాంతాల్లో 142 మందిని భగీరథ వాటర్‌మెన్‌లుగా తీసుకోవడం జరిగిందన్నారు. వేసవిలో గిరిజన పల్లెల దాహార్తిని తీర్చడానికి తెలంగాణ ప్రభుత్వం గిరిజన సంక్షేమశాఖ కృషి చేస్తోందన్నారు. మిషన్ భగీరథ పైపులైన్ ద్వారా వచ్చే నీటిని ఉదయం, సాయంత్రం సమయపాలన పాటిస్తూ నీరందించాలన్నారు. నీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో మిషన్ భగీరథ ఈఈ శుభాష్, డీఈఈలు రవీందర్, సతీష్, 9 మండలాల ఏఈఈలు, పీసా కోఆర్డినేటర్ కొమురం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.


సునీల్‌రెడ్డి సైన్యం ఆదర్శం



నవతెలంగాణ-మహాదేవపూర్

మంథని పేద ప్రజల పెన్నిధి యువ నాయకులు బీజేపీ మంథని రాష్ట్ర నాయకులు, మంథని నియోజకవర్గ ఇన్చార్జి సునీల్ రెడ్డి ఆదేశాల మేరకు బీజేప మండల ఉపాధ్యక్షులు గుజ్జుల శంకర్ ఆధ్వర్యంలో అంబర్ పల్లి గ్రామంలో వాలీబాల్ కిట్టును గురువారం యువతకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం మండల ఉపాధ్యక్షఉలు లింగంపల్లి జోగేశ్వరరావు, సోషల్ మీడియా నారం సుమన్, గ్రామ యువ నాయకులు గుజ్జుల మహేష్, షేర్ చింటు, వాలీబాల్ టీం సభ్యులు సంజీవ్, రవి, ధనంజయ్, రాకేష్, శశి తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు సుభిక్షంగా ఉండాలి : దుద్దిళ్ల శ్రీనుబాబు



నవతెలంగాణ-మల్హర్‌రావు

ప్రజలు సుభిక్షంగా ఉండాలని శ్రీపాద ట్రస్ట్ చైర్మన్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు దుద్దిళ్ల శ్రీనుబాబు ఆకాంక్షించారు. మండల కేంద్రమైన తాడిచెర్లలో బొడ్రాయి వేడుకలు గురువారం ప్రారంభమయ్యాయి. బొడ్రాయి,భూలక్ష్మీ, మహాలక్ష్మీ, పోచమ్మ, పోతారాజులను ఆయన దర్శించుకున్నారు. కమిటీ సభ్యులు గోపూజ,యాగశాల ప్రవేశం, మహాగణపతి గౌరి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ ఎస్సి అధ్యక్షుడు దండు రమేష్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బడితేల రాజయ్య,ఉప సర్పంచ్ చెంద్రయ్య, గ్రామశాఖ అధ్యక్షుడు కేశరపు చెంద్రయ్య, యూత్ బొబ్బిలి రాజు గౌడ్,రావుల అంజయ్య,రాజా సమ్మయ్య పాల్గొన్నారు.

ముమ్మరంగా కొనసాగుతున్న తైక్వాండో ఉచిత వేసవి క్రీడా శిబిరం

నవతెలంగాణ- తాడ్వాయి

మండలంలోని బయ్యక్కపేట గ్రామంలో తెలంగాణ పోలీస్ కోచ్ డైరెక్టర్ పాయం సురేష్ శిష్యుడు చందా హనుమంతరావు ఆధ్వర్యంలో తైక్వాండో కరాటే వేసవి ఉచిత శిక్షణ శిబిరం ఈనెల మే 1 నుంచి ముమ్మరంగా కొనసాగుతుంది. ములుగు జిల్లా యువజన మరియు క్రీడల శాఖ ఆధ్వర్యంలో ఉచిత వేసవి తీరగల శిక్షణ శిబిరం ముమ్మురంగా కొనసాగుతుంది. ప్రతిరోజు ఉదయం సాయంత్రం విద్యార్థులు శిక్షణ శిబిరాలలో క్రమశిక్షణతో కూడిన క్రీడా విద్యను నేర్చుకుంటున్నారు. ఈ సందర్భంగా టైక్వాండో కోచ్ చంద హనుమంతరావు మాట్లాడుతూ టైక్వాండో కరాటే విద్యార్థులకు సంపూర్ణ ఆరోగ్యంతో పాటు, వ్యక్తిగతంగా రక్షణ ఉంటుందని అన్నారు. విద్యార్థులు అందరూ ప్రభుత్వం అందిస్తున్న వేసవి ఉచిత తైకాండో శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.





ధాన్యం కొనకుంటే.. ఆత్మహత్య చేసుకుంటా...

రైతు ఆత్మహత్యాయత్నం

నవతెలంగాణ - స్టేషన్‌ఘన్‌పూర్

వడ్ల కొనుగోళ్లు లేట్? అవుతుండడంతో తీవ్ర ఆవేదనకు గురైన జనగామ జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్‌కు చెందిన రైతు కామల్ల వెంకటయ్య అనే రైతు పురుగుల మందు డబ్బా పట్టుకుని ఆత్మహత్య యత్నానికి గురువారం పాల్పడ్డాడు.తనకున్న కాస్త పొలంలో పండించిన వరి ధాన్యం కొనుగోలుసెంటర్?కు వడ్లు తెచ్చి నెలైంది. ఇప్పటివరకూ కొంటలేరు. ఇవ్వాళ కొనకుంటే ఆత్మహత్య చేసుకుంట అని కన్నీళ్లు పెట్టుకున్నడు. దదీంతోసదరు కేంద్రంలో ని సిబ్బంది కొంటామని, ఆగాలని, ఎలాంటి తీవ్ర నిర్ణయం తీసుకోవద్దని కోరినా తన నిర్ణయం మారలేదు. పక్కనే ఉన్న తోటి రైతులు అడ్డుకున్నారు. రైతులు విలేకరులతో మాట్లాడుతూ ప్రతీ బస్తాకు 41కిలోకు కంటాకు పైగా, అదనంగా మరో 3కిలోలు ఇస్తేనే మిల్లర్లు తీసుకుంటారని తెల్చేసి చెప్పడంతో , కొనుగోలు వారం రోజులుగా నిలిచిపోయాయని వాపోయారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ధాన్యం కొనుగోలు పారదర్శకంగా చేపట్టాలని కోరారు. గొనేల వెంకన్న, నీల గట్టయ్య, కుంభం విజయ్, పొన్నం శ్రీను, తదితర రైతులు పాల్గొన్నారు.

పోలిస్ కుటుంబాలకు అండగా ఉంటాం

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి జె సురేందర్‌రెడ్డి

నవతెలంగాణ-భూపాలపల్లి

విధి నిర్వహణలో అకస్మాత్తుగా మరణించిన పోలీస్ కుటుంబాలకు పూర్తి సహకారం అందిస్తామని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ జే సురేందర్ రెడ్డి అన్నారు. మహాదేవ్‌పూర్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తూ ఇటీవల గుండెపోటుతో ఏఎస్ఐ చేరాలు మృతిచెందాడు. ఆయన సతీమణి సౌందర్యకు గురువారం జిల్లా జిల్లా పోలీస్ కార్యాలయంలో భద్రత పథకంలో భాగంగా మంజూరు అయిన రూ. 7లక్షల 80 వేల చెక్కును అందించారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం తరఫున అందాల్సిన బకాయిలను త్వరితగతిన అందజేసే విధంగా తగు చర్యలు తీసుకోవాలనీ, కుటుంబ పెద్ద దిక్కును కోల్పోయిన పోలీసు కుటుంబాలకు పోలీసుశాఖ అండగా ఉంటుందని ఎస్పి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీసు కార్యాలయ ఏఓ అయుబ్ ఖాన్, సీనియర్ అసిస్టెంట్ శివరాంరెడ్డి, సీసీ షసి యొద్దిన్, దివంగత ఏఎస్ఐ చేరాలు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



కబరాస్తాన్‌లో నిర్మాణాలు చేయొద్దు

ముస్లిం సోదరుల ఆందోళన

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని మల్లారం గ్రామంలో ఉన్న కబరాస్తాన్ (గోరిలా గడ్డ)లో ప్రభుత్వ భవనాలు, ప్రయివేటు ఇండ్ల నిర్మాణాలు చేయొద్దని ముస్లీములు బాపుమియా, మహిబు, అంకుస్,రజియా,రాజ్ మహ్మద్,అఫ్జల్, రహీం, షాజాహన్, హకీమ్ తదితరులు కోరారు. సంఘటన స్థలంవద్ద గురువారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు. మాట్లాడారు 70 సంవత్సరాల క్రితం గ్రామంలోని సర్వే నెంబర్ 57 విస్తీర్ణం 15 గుంటల ప్రభుత్వ భూమి మైనార్టీలకు (వక్ఫ్ బోర్డు) కింద అప్పటి ప్రభుత్వం కేటాయించినట్లు చెప్పారు. కొన్నేళ్లుగా కబరాస్తాన్ చుట్టూ ఇండ్ల నిర్మాణాలు చేపట్టడంతో దాదాపాపుగా ఇప్పటికే 10 గుంటల భూమిని పలువురు కబ్జా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్న కాస్త భూమిలో అధికారులు ప్రభుత్వ ఆరోగ్య ఉప కేంద్రాన్ని (హెల్త్ సెంటర్)ను నిర్మాణం చేపట్టేందుకు ప్రయత్నించగా తాము అడ్డుకున్నట్లు తెలిపారు. కబరాస్తాన్ లో ఇప్పటికే మరణించిన 12 మంది ముస్లిం పెద్దల మృత దేహాలను సమాధి చేసినట్లు చెప్పారు. ఇందుకు నిదర్శనమే ఆరోగ్య కేంద్రానికి పునాది తీసే క్రమంలో పలువురి మృతదేహాల ఎముకలు బయటపడటమేనని అన్నారు. సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు కబరాస్తాన్ కు ఇచ్చిన భూమినిలో నిర్మాణాలు చేయవద్దని కోరారు.

కుట్టు శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

సర్పంచ్ మాధం మమత సుధాకర్

నవతెలంగాణ-గణపురం

ఉచిత కుట్టు శిక్షణను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని గాంధీనగర్ సర్పంచ్ మాదం మమతసుధాకర్ అన్నారు. గురువారం మండలంలోని గాంధీనగర్ గ్రామంలో కెపి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత కుట్టు శిక్షణను భూపాలపల్లి జిల్లా క్లస్టర్ ఆర్గనైజర్ బీరెల్లి రవితేజ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రిటైర్డ్ ఐపీఎస్ అధికారి టి కృష్ణ ప్రసాద్ స్థాపించిన కెపి ఫౌండేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ, ఆంధ్ర. ఇతర రాష్ట్రాలలో ఉచిత కుట్టు శిక్షణను ఏర్పాటు చేశారన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు కృషి చేస్తున్నామన్నారు. 40 రోజులపాటు కుట్టు శిక్షణ తరగతులు ఏర్పాటుచేసి అనంతరం సర్టిఫికెట్లు అందిస్తామన్నారు. మంచి నైపుణ్యం గల మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్ కూడా అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ డిప్యూటీ చీఫ్ షర్లి, మహారాష్ట్ర టీం సభ్యులు శుభం. దీపాలి, సలోని, నాయకులు భువన సుందర్, శ్రీనివాస్, విక్రమ్, ఉదయ్, తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

కాటాపూర్ సర్పంచ్ పుల్లూరు గౌరమ్మ

నవతెలంగాణ- తాడ్వాయి

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం అని కాటాపూర్ సర్పంచ్ పుల్లూరు గౌరమ్మ అన్నారు. మండలంలోని కాటాపూర్ గ్రామంలో గురువారం గిరిజన సహకార సంస్థ ఏటూర్ నాగారం (జిసిసి) ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం రైతు బీమా, రైతుబంధు ప్రవేశపెట్టిందని అన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తేవాలని, దళారులను నమ్మి మోసపోవద్దని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించిందని, ఏ వన్ గ్రేడ్ 2060 రూపాయలు, బి గ్రేడ్ ధాన్యం 2040 రూపాయలతో కొనుగోలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో వివో లీడర్ పాలకుర్తి రోజా, హమాలి సంఘం నాయకులు, రైతులు షేక్ ముజఫర్, కూలీలు పాల్గొన్నారు.

సభ్యత్వం కోసం సొసైటీ సభ్యులకు స్కిల్ టెస్ట్

నవతెలంగాణ - నర్మెట్ట

నర్మెట మండల కేంద్రంలోని ఊర చెరువులో జిల్లా మత్స్యశాఖ అధికారి బానోత్ నాగులు ఆధ్వర్యంలో నర్మెట, తరిగొప్పుల గానుగపాడు మత్స్యశాఖ సొసైటీలలో సభ్యత్వం కోసం గురువారం నర్మెట్ట మండల కేంద్రం లోని ఊర చెరువులో సభ్యులకు స్కిల్ టెస్ట్ నిర్వహించారు. జిల్లా మత్స్యశాఖ అధ్యక్షుడు బస్సా మల్లేశం గారు హాజరై 18 సంవత్సరాలు నిండిన ప్రతి సభ్యుడు సొసైటీలో సభ్యత్వం తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నర్మెట సొసైటీ అధ్యక్షులు ఈట్టబోయిన ఉపేందర్ తరిగొప్పుల అధ్యక్షుడు సిల్వర్ ఉప్పలయ్య, గానుపాడు అధ్యక్షులు సొనయ్య, నర్మట్ట ఉపాధ్యక్షులు జోగయ్య, డైరెక్టర్లు పులి ఉపేందర్, ఉప్పలగడ్డ సర్పంచ్ నీరటి రాణి సుధాకర్, ఆగపేట సర్పంచ్ ముప్పిడి లక్ష్మి ప్రతాప్, పులి మధుసూదన్, పులి రాజు, బోయిన రాజు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

వరంగల్, హనుమకొండ

శుక్రవారం 19 మే 2023 3

రైతులను ఇబ్బందులకు గురిచేస్తే కఠిన చర్యలు



నవతెలంగాణ-రాయపర్తి

నిబంధనలను పాటించకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చిన రైతులను ఇబ్బందులకు గురిచేసే కఠినచర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్సై బండారి రాజు అన్నారు. గురువారం మండలంలోని, మైలారం వివిధ గ్రామాల్లోని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. రైతులను అడిగి ధాన్యం విక్రయాల్లో ఎదుర్కొంటున్న సమస్యల గురించి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అధిక తరుగు, తూకం నెపంతో నిర్వాహకులు రైతులను ఇక్కట్లకు గురి చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. టోకెన్ ప్రకారం కాంటాలు పెట్టాలని తెలిపారు. రైతులకు నిలువ నీడ, తాగునీరు వంటి సౌకర్యాలు కల్పించాలని పేర్కొన్నారు. రైతులు సైతం దళారులను నమ్మి మోసపోకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆయనతోపాటు ఏఎస్ఐ సదానందం, ఐకేపీ నిర్వాహకులు ఉన్నారు.


కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి : జెడ్పీ వైస్ చైర్మన్ శ్రీరాములు



నవతెలంగాణ-ఐనవోలు

ప్రభుత్వం ప్రజాసంక్షేమమే ధ్యేయంగా అమలుచేస్తున్న కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీ వైస్ చైర్మన్ గజ్జల శ్రీరాములు కోరారు. గురువారం మండలం రెడ్డిపాలెంలో సర్పంచ్ బాల్‌రెడ్డి ఆధ్వర్యంలో 'కంటివెలుగు' శిబిరాన్ని శ్రీరాములు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతీఒక్కరూ కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాకేష్, ఉప సర్పంచ్, వైద్య సిబ్బంది డాక్టర్ వివేక్ సూపర్వైజర్ కమల గ్రేస్, సరిత, అరుంధతి, నవీన్, సజన, ఆశలు, శోభరాణి, రమాదేవి, సునీత, అనిత, రాజేశ్వరి, డాక్టర్ జి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.


గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులకు ఎంపీ వద్దిరాజు సన్మానం



నవతెలంగాణ-వరంగల్

నూతనంగా ఎన్నికైన గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు ప్రధాన కార్యదర్శి బొల్లారం సదయ్యలను గురువారం రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర వారి నివాసంలో ఘనంగా సత్కరించారు. ఈనెల 24న ఐజేయూ ఆధ్వర్యంలో నిర్వహించతలపెట్టిన అభినందనసభలో పాల్గొనాలని ముందుగా వారు ఆహ్వానిస్తూ జర్నలిస్టుల చిరకాల కోరిక అయిన ఇళ్ల స్థలాల విషయాన్ని రాజ్యసభ సభ్యులుగా ఉన్న ఆయన దృష్టికి తీసుకెళ్లగా ముఖ్యమంత్రి కేసీఆర్‌తో మాట్లాడి త్వరలో పరిష్కరిస్తారని హామీఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర కార్యదర్శి గాడి పెళ్లి మధు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వల్లాల వెంకటరమణ, వరంగల్ ప్రెస్‌క్లబ్ మాజీ అధ్యక్షులు గడ్డం కేశమూర్తి, టీయూడబ్ల్యూజేయు జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి కంకణాల సంతోష్ తదితరులు ఉన్నారు.


స్వేచ్ఛ జేఏసీ కరపత్రం ఆవిష్కరణ



నవతెలంగాణ-కాజీపేట

కాజీపేట రైల్వే జనరల్ ఇన్‌స్టిట్యూట్‌లో రిటైర్డ్ ఎంప్లాయిస్ రైల్వే జేఏసీ చైర్మన్ కొండ్ర నరసింగారావు అధ్యక్షతన స్వేచ్ఛ జేఏసీ కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమం గురువారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రైల్వే జేఏసీ కన్వీనర్ దేవులపల్లి రాఘవేందర్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఉమ్మడి జిల్లాకన్వీనర్ పాల రవికుమార్ హాజరై కరపత్రాలు ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ మే 21న సాయంత్రం 5 గంటలకు హనుమకొండ హరితగ్రాండ్ హోటల్లో స్వేచ్ఛ జేఏసీ ఉమ్మడి వరంగల్ జిల్లా నిర్వహిస్తున్న 'మతతత్వ సమాజం వద్దు-మానవ సమాజాన్ని నిర్మించుకుందాం' అనే నినాదంతో కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మతం లేక పోయినా మనిషి బతకగలడు కానీ మనిషి నమ్మకపోతే మతం ఉండదన్నారు. ఈ కార్యక్ర మంలో అనుమల శ్రీనివాస్, ఎస్ లక్ష్మీనారాయణ, ప్రేమ్ కుమార్, సాగర్, జి రాజ న్న, ఉప్పుల బాబు, బి నరహరి, మేక మల్ల నరసింగరావు పాల్గొన్నారు.

బాధితుడికి ఎల్‌వోసీ అందజేత



నవతెలంగాణ-మట్టెవాడ

రెండు కిడ్నీలుపాడైపోయి తీవ్ర అనారోగ్య పరిస్థితులతో కొట్టుమిట్టాడుతున్న యువకునికి రూ.5 లక్షల ఎల్‌ఓసి అందజేసి వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నాన్నకునేని నరేందర్ మానవత్వాన్ని చాటుకున్నారు. వివరాల్లోకి వెళితే వరంగల్ బీఆర్‌నగర్‌కు చెందిన చెమిడ మహేష్ రెండుకిడ్నీలు పాడై తీవ్ర అనారోగ్యంతో విషమ పరిస్థితుల్లో ఉన్నాడు.ఆ యువకుడికి తన తండ్రి కిడ్నీదాతగా నిలిచి ఇస్తానని అన్నప్పటికీ కిడ్నీ మార్పిడి కోసం హాస్పిటల్‌లో అయ్యే ఖర్చుకు వారి కుటుంబ ఆర్థిక స్థోమత అంతంత మాత్రమే ఉండి మూడు నెలల క్రితం ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ సంప్రదించారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ముందస్తు వైద్యానికి రూ.2 లక్షల ఎల్‌ఓసిని అందించారు. పూర్తి కిడ్నీ మార్పిడి ఆపరేషన్ జరుగుతున్న తరుణంలో వారికి అండగా రూ.5లక్షల ఎల్‌ఓసిని గురువారం ఎమ్మెల్యే తన నివాసంలో మహేష్ కుటుంబ సభ్యులకు అందించి కష్టాల్లో ఉన్న వారికి తాను అండగా నిలబడతానని మరోసారి తన ఉదారత చాటుకున్నారు. ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్‌ప్రభుత్వం ద్వారా మహేష్ వైద్యానికి 7లక్షలు అందించి కిడ్నీ మార్పిడికి సహకరించినందుకు మహేష్ కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో 33వ డివిజన్ అధ్యక్షులు మరిపెల్లి వినయ్, మహేష్ కుటుంబసభ్యులు ఉన్నారు.

మద్దతు ధర చెల్లించేందుకే కొనుగోలు కేంద్రాలు



నవతెలంగాణ-శాయంపేట

రైతులు పండించిన పంటలను విక్రయించడానికి ప్రభుత్వం దళారీ వ్యవస్థను నిర్మూలించడానికి గ్రామాలలో కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేస్తుందని పీఏసీఎస్ చైర్మన్ కుసుమ శరత్ అన్నారు. మండలంలోని గట్లకానీపర్తి గ్రామంలో ఓ డి సి ఎం ఎస్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయగా ముఖ్యఅతిథిగా చైర్మన్ శరత్ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలలో ఏ గ్రేడ్ ధాన్యానికి రూ. 2060, సీ గ్రేడ్ ధాన్యానికి రూ.2040 మద్దతు ధర చెల్లిస్తుందన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని ప్రైవేటు వ్యాపారులకు విక్రయించకుండా కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బొమ్మకంటి సాంబయ్య, ఎంపిటిసి బత్తిని రజిని సత్యనారాయణ, పి ఎ సి ఎస్ డైరెక్టర్ గుర్రం రామచంద్రం, ఉప సర్పంచ్ బోడకుంటి సురేష్, కో ఆప్షన్ సభ్యులు గుర్రం అశోక్, వార్డు సభ్యులు కరుణాకర్, సురేష్, మల్లేశం, మాజీ ఉపసర్పంచ్ బొమ్మకంటి సాంబయ్య, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

నిరుపేదలకు నీడ కల్పించడమే సీఎం కేసీఆర్ లక్ష్యం

ప్రభుత్వచీఫ్‌విప్ వినయ్‌భాస్కర్



నవతెలంగాణ-హన్మకొండ


రాష్ట్రంలోని నిరుపేదలకు నీడకల్పించడమే ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష్యమని ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. గురువారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గం లోని అంబేద్కర్‌నగర్, సాయి నగర్, శ్రీనివాస్‌కాలనీల్లోని గుడిసెవాసులకు దాస్యం ఇళ్ల స్థలాల పట్టాల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు గూడు, నీడ కల్పించాలనే సీఎం కేసీఆర్ జీవో నెం 58ను జారీ చేశారన్నారు. నియోజకవర్గంలోని గుడిసెవాసులు 40ఏళ్ల నిరీక్షణను కేసీఆర్ నెరవేర్చారని కొనియాడారు. 75 ఏళ్ల కాంగ్రెస్, బీజేపీలు పాలించినా నిరుపేదలను పట్టించుకున్న పాపానపోలేదన్నారు. నిరుపేదలకు భద్రతా, భరోసాను కల్పిస్తున్న కేసీఆర్ ప్రభుత్వం ఇప్పటికే చాలామందికి 58 జీవో పట్టాల ను అందించడం జరిగిందన్నారు. మొన్న పోచమ్మకుంటలో పట్టాల పంపిణీ ఒక పండగ వాతావరణం సంతరించుకుందని నేడు అంబేద్కర్‌నగర్, సాయినగర్, శ్రీనివాసకాలనీల్లో ఇళ్లపట్టాలను పంపిణీ చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. అర్హులైన ప్రతీఒక్కరికీ హక్కు కల్పించాలనే నియోజకవర్గ వ్యాప్తంగా పర్యటిస్తున్నానని గత ప్రభుత్వాలు నిరుపే దలకు కనీస మౌలిక వసతులు కల్పించలేక పోయాయని ఆవేదన వ్యక్తంచేశారు. అర్హులైన పేదలు ప్రతి ఒక్కరూ 58 జీవో ద్వారా దరఖాస్తు చేసుకోవాలని లోటుపాట్లుఉంటే అధికారులతో సమన్వయం చేసుకొని హక్కు కల్పించే బాధ్యత తీసుకుంటానన్నారు. గురువారం 54 ఇళ్లకు పట్టాలు పంపిణీ చేసినట్లు వివరించారు. ఈకార్యక్రమంలో ఆర్డీవో వాసుచందర్, తహశీల్దార్ రాజ్‌కుమార్, డివిజన్ అధ్యక్షులు పొడిశెట్టి అనిల్, నాయకులు కారు ఉపేందర్, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

జీతం ఫుల్... విధులు నిల్..!

బడుల వైపు కన్నెత్తి చూడని ఉపాధ్యాయులు

విద్యాశాఖ ఆదేశాలు బేఖాతర్ చేస్తున్న వైనం

చోద్యం చూస్తున్న సంబంధిత అధికారులు



PROCEEDINGS OF THE DIRECTOR OF SCHOOL EDUCATION
TELANGANA, HYDERABAD

Sub:- School Education – Conduct of SSC Advance Supplementary Examinations May/June 2023 – Instructions issued to all the Heads of Schools including Clerical staff and Office Subordinates to be present during Summer Vacation - Reg.

Director of School Education




నవతెలంగాణ-రాయపర్తి

తప్పటడుగుల నుంచి తప్పించాల్సినవారే తప్పుటడుగులు వేస్తున్నారు... పిల్లలను సక్రమమార్గంలో నడిపి భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాల్సిన వారే విధులకు ఎగనామం పెడుతూ వక్రబుద్ధి ప్రదర్శిస్తున్నారా ? అంటే అవుననే సమాధానాలే ఎక్కువగా వినిపిస్తున్నాయి. ప్రభుత్వం ఆశించిన మేర ఉపాధ్యాయులు అంతటిస్థాయిలో పనిచేస్తున్నారా? అంటే సమాధానం వెతుక్కోవాల్సిన పరిస్థితి వస్తోంది. వివరాల్లోకి వెళితే తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ ఈనెల 12న జీవో నెం.79/జీఈఎస్/2023 జారీ చేస్తూ ప్రతి సెకండరీ ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు, సీనియర్ అసిస్టెంట్ లేదా క్లర్క్, అటెండర్ విధులకు హాజరు కావాలని ఆదేశాలు జారీ చేయగా 'నవ తెలంగాణ' మండలంలోని పాఠశాలలను సందర్శించింది. వివిధ పాఠశాలలకు చెందిన ప్రధానోపాధ్యాయులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ జీతం ఫుల్లు విధులు నిల్లు అనే చందంగా ప్రజాధనాన్ని దండుకుంటున్నారు. మండలంలో 12 సెకండరీ ప్రభుత్వ పాఠశాలలు ఉండగా కొత్తూరు, పెర్కవేడు, కొలనుపల్లి పాఠశాలలు మినహా కాట్రపల్లి, రాయపర్తి, మైలారం, ఊకల్, కొండూరు, సన్నూరు ప్రభుత్వ పాఠశాలల తలుపులు తెరుచుకోలేదు. వివిధ గ్రామాలకు చెందిన ప్రధానోపాధ్యాయులు పాఠశాలల వైపు ఓర కంటైనా చూడకపోవడం గమనార్హం. ఇదిలా ఉండగా కాట్రపల్లి ప్రభుత్వ పాఠశాలకు చెందిన ఓ ఉపాధ్యాయుడు ఏడుకొండల వెంకటేశ్వరుడికిని తలనీలాలు ఇచ్చినట్టే వ్యవహరిస్తున్నాడని గ్రామస్తులు అంటున్నారు. రాష్ట్రసర్కారు అందిస్తున్న పూర్తివేతనం తీసుకుంటూ విధులకు డుమ్మా కొడుతూ పవిత్రమైన ఉపాధ్యాయ వత్తికి మచ్చ తెస్తున్నారు అని మండల ప్రజలు విమర్శిస్తున్నారు. జీతాలు అధిక మొత్తంలో తీసుకుంటూ విధులకు హాజరుకాని ఉపాధ్యాయులపై చర్యలుతీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు విద్యాశాఖ ఉన్నత అధికారులను డిమాండ్ చేస్తున్నారు.

పదవ తరగతిలో 50 మంది ఫెయిల్...

మండలంలో 12 సెకండరీ ప్రభుత్వ పాఠశాలల్లోని 453 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 403 మంది విద్యార్థులు ఉత్తీర్ణులు కాగా 50 మంది విద్యార్థులు ఫెయిల్‌అయ్యారు. అందులో ఫెయిల్‌అయిన విద్యార్థులు అధికశాతం సైన్స్ సబ్జెక్టులో తప్పినట్లు సమాచారం. సర్కారు బడులను ప్రభుత్వం అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తూ విద్య నైపుణ్యాన్ని పెంపొందించేందుకు ఎన్ని కార్యక్రమాలను తీసుకొచ్చినప్పటికీ కొంతమంది ఉపాధ్యాయుల తీరుతో ప్రభుత్వ లక్ష్యం మసకబారుతుంది. ఎంతోమంది ఉపాధ్యాయులు విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం అహర్నిశలు కష్టి చేస్తుండగా కొంతమంది ఉపాధ్యాయులు ప్రైవేటు వ్యాపారాలను మూడు పువ్వులు ఆరుకాయలుగా పెంపొందించుకుంటూ ఉపాధ్యాయ వృత్తిని నిర్లక్ష్యం చేస్తున్నారు. ఇలాంటి ఉపాధ్యాయులు ఇప్పటికైనా మారాలని ప్రజలు కోరుకుంటున్నారు.

హాజరుకాని ఉపాధ్యాయులపై చర్యలు : నోముల రంగయ్య, రాయపర్తి ఎంఈఓ



విధులకు హాజరుకాని ఉపాధ్యాయులపై చర్యలు తీసుకుంటాను. 12వ తేదీ నుంచి ఉన్నత పాఠశాల్లో ఉపాధ్యాయులు విధులకు హాజరు కావాల్సిఉంది. కానీ కొన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయులు హాజరు కాకపోవడం బాధాకరం. విచారణ చేపట్టి విధులకు హాజరు కాని ఉపాధ్యాయులపై చర్యలు తీసుకుంటాము.

పద్మావతి ఫిల్లింగ్‌స్టేషన్‌లో ఘరానా మోసం

డీలర్ షిప్‌ను రద్దు చేయాలని వినియోగదారుల డిమాండ్

నవతెలంగాణ-పర్వతగిరి



వాహనదారులను తప్పుడు కొలతలతో దగా చేస్తూ దోపిడీకి పాల్పడుతున్న పర్వతగిరి మండల కేంద్రంలోని పద్మావతి ఫిల్లింగ్ స్టేషన్‌పై తూనికలు, కొలతల అధికారులు వెంటనే విచారణ జరిపి చర్యలు తీసుకుని సీజ్ చేసి డీలర్‌షిప్ రద్దు చేయాలని వినియోగదారులు, రైతులు డిమాండ్ చేస్తున్నారు. బాధితులు బొబ్బాల ప్రతాప్‌రెడ్డి గురువారం విలేకరులతో మాట్లాడారు. ఆయన కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. తనవ్యవసాయ ట్రాక్టర్‌లో డీజిల్‌నిమిత్తం రాత్రి 7.30 గంటలకు పెట్రోల్‌పంపుకు వెళ్లి రూ.1850ల డీజిల్ కావాలని సిబ్బందిని కోరడంతో మెషిన్‌లో అంతే మొత్తానికి ఫీడ్ చేసి డీజిల్ క్యాన్‌లో పోయగా ఆరు లీటర్ల మేరకు తగ్గినట్లు గుర్తించిన తాను మరో వినియోగదారుడికి పోసిన డీజిల్‌ను పరిశీలించి డీజీల్ తక్కువగా వచ్చిందని ప్రభుత్వ నిర్ణీత కొలతల జార్‌తో కొలచి పోయాలని ఈవిషయంపై సిబ్బందిని ప్రశ్నించగా వారు పొంతనలేని సమాధానాలు చెబుతూ యజమానికి సమాచారం అందించారన్నారు. దీంతో నాకు జరిగిన మోసాన్ని పలువురు పాత్రికేయులకుసమాచారం అందించడంతో పెట్రోల్‌పంపు యజమాని వచ్చి తనపై ఆగ్రహం వ్యక్తంచేస్తూ విలేకరిపై దౌర్జన్యంగా వ్యవహరిస్తూ ఫొటోలు, వీడియోలు తీయకుండా అడ్డుకున్నారన్నారు. ఈ క్రమంలో మరికొంత మంది వాహనదారులు అక్కడకు చేరుకోగానే తమదే పొరపాటు అని డీజిల్‌ను 5లీటర్లు, 1 లీటర్ కొలతలు వేయగా 6 లీటర్లు తక్కువ డీజిల్ వచ్చినట్లు చెప్పారు. రైతులు, వాహనదారులను అడ్డగోలుగా మోసం చేస్తున్న పద్మావతి ఫిల్లింగ్‌స్టేషన్ యజమానిపై చర్యలు తీసుకుని డీలర్‌షిప్ రద్దు చేయాలని అధికారులను కోరారు.

దళితబంధును దళారుల పరం చేయవద్దు : డీహెచ్‌పీఎస్



నవతెలంగాణ-మట్టెవాడ

దళితుల అందరికీ దళిత బంధు ఇస్తామని చెప్పి ఏడాది గడుస్తున్న సీఎం కెసిఆర్ మాటలు నేటికీ అమలు కాలేదని డి హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్ అన్నారు.గురువారం సంఘీ ఏలేందర్ అధ్యక్షతన శివనగర్ లోని స్థానిక తమ్మెర భవన్‌లో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడితే కాపలా కుక్కగా ఉంటానని, ఇంటికొక ఉద్యోగం ఇస్తానని, ప్రతిపేదవారికి మూడెకరాల భూమి ఇస్తానని , మోసంచేసి 9ఏళ్ల అయిందన్నారు. దళిత బంధు ఇస్తామని చెప్పి కొందరికే యిచ్చారని, దళితబంధు అర్హులకు కాకుండా పోతుందని ఈ పథకం దళారుల పరం అవుతుందని అన్నారు. దళితబంధు అర్హుల ఎంపిక మంత్రి క్యాంపు ఆఫీసుల్లో కాకుండా గ్రామ సభలుపెట్టి అర్హులకు ఇవ్వాల న్నారు.స్వాతంత్ర్యం తర్వాత రాజకీయ నాయకులు ఎంపిక చేయడం ఇదే మొదటి సారి అని ప్రతి పథకం ప్రభుత్వ అధికారుల ద్వారా అమలు చేయబడిందన్నారు.

మండలంలోని ప్రతీ దళిత కుటుంబానికి దళిత బంధు ఇవ్వాలన్నారు దళితబంధులో రాజకీయ జోక్యం అరికట్టలన్నారు పారదర్శకంగా ప్రజాస్వామ్యయుతంగా ఇవ్వాలన్నారు గతంలో నియోజకవర్గానికి 500చొప్పున వస్తే గ్రామదళితులకు తెలియకుండా అడ్డగోలుగా పంచుకున్నారని చెప్పారు రూ. 17700 కోట్లు విడుదల చేశామని చెబుతున్న ప్రభుత్వం అర్హులకే ఆ నిధులు చెందలన్నారు. దళిత బంధు దళారుల బంధు కావొద్దన్నారు. బీఆర్ఎస్ నేతలు దళిత బంధు లబ్దిదారుల నుండి లంచాలు వసూలు చేయడం మానుకోవలన్నారు.

దళిత బంధు ప్రతి దళిత కుటుంబానికి వచ్చే వరకు దళితులను ఐక్యం చేసి పోరాడుతామని స్పష్టం చేశారు. యువతకు ఉపాదిలేక ఇబ్బందులు పడుతున్నారని వారిని గుర్తించి దళితబంధు మంజూరి చేయాలన్నారు. దళితులు తరతరాలుగా అనుభవిస్తున్న అసైన్డ్ భూములకు ధరణి పట్టా పాస్ బుక్ లు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలతో స్వాతంత్ర్యం వచ్చిన 75 ఏళ్ల తర్వాత కూడా దళితులు తీవ్ర వివక్షకు గురికావడం బాధాకరమన్నారు. కేంద్ర ప్రభుత్వం రిజర్వేషన్ల ఎత్తివేతకు కుట్రలో భాగంగా ప్రభుత్వరంగ సంస్థలను అమ్మేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం దళితులకు లబ్ధి చేకూర్చే 27 పథకాలనురద్దు చేసిందని ఆందోళన వ్యక్తం చేశారు.

ఈ సమావేశంలో సంఘం నాయకులు జన్ను రవి, గుండె బద్రి, గన్నారపు రమేష్, మచ్చ సుధీర్, ఆరోగ్యం, బత్తుల సుప్రియ, యాకయ్య, మహేష్, దేవపాల, శంకర్, పైడి తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే అరూరి



నవతెలంగాణ-పర్వతగిరి


మండలంలోని చౌటపల్లి సొసైటీ పరిధి లోని కొంకపాక గ్రామంలో గురువారం బీఆర్ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో ఎలాంటి అవకతవకలు లేకుండా కొనుగోళ్లు చేయాలని అధికారులు,సిబ్బందికి సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలను పరామర్శ

మండలంలోని కొంకపాక గ్రామానికి చెందిన వార్డు సభ్యులు మాదాసి రమేష్ తల్లి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా గురువారం ఎమ్మెల్యే ఆరూరి ఆ కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం అదే గ్రామానికి చెందిన వర్కాల కనుకయ్య అనారోగ్యం మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం చేశారు. ఎమ్మెల్యే వెంట ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు ఉన్నారు.

పేదల గుండెల్లో కామ్రేడ్ రామసురేందర్


సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ఆరూరి కుమార్



నవతెలంగాణ-మట్టెవాడ

కామ్రేడ్ రామ సురేందర్ 22వ వర్ధంతి రామన్నపేట రఘునాథ్ కాలనీలో సీపీఎం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సీపీఎం శాఖ కార్యదర్శి కొల్లోజు రమేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ఆరూరి కుమార్ హాజరై రామా సురేందర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడుతూ రామ సురేందర్ అనేకమంది నిరుపేదల నిలువ నీడ కోసం పోరాటాలు నిర్వహించి పేదల పక్షాన నిలిచారని, అత్యంత ప్రజాదారణ కలిగిన నాయకుడిగా శివనగర్ కార్పొరేటర్‌గా ప్రజల కోసం సేవలందించి తన తుది శ్వాస వరకు నమ్మిన సిద్ధాంతం కోసం నిలిచిన ఆదర్శ నాయకుడిగా ఉన్నాడన్నారు. ఆయన స్ఫూర్తితో నేటికీ ఎర్ర జెండా నాయకత్వాన ఇళ్ల స్థలాల పోరాటాలు విస్తృతంగా కొనసాగుతున్నాయని నాటి నుండి నేటివరకు సాగుతున్న పోరాటాల్లో రామసురేందర్‌ను ఆయన జ్ఞాపకాలని గుడిసెవాసులంతా గుండెల నిండానిలుపుకున్నరన్నారు. ఆయన స్ఫూర్తితోనే పోరాటలు మరింత ముందుకు తీసుకువెళ్లాలని ప్రజల్ని మరింత ఐక్యపరచాలని అప్పుడే ఆయనకు ఘననివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో భారతపు వీరస్వామి, దామర శ్రీనివాసు, చరమందచారి, రాజు, విజయ్‌కుమార్, దరిపెల్లి కుమార్, ఆనందం, మాదాసు వీరస్వామి జన్ను యాకయ్య రాజయ్య పాల్గొన్నారు.


కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయండి



నవతెలంగాణ-చెన్నారావుపేట

గొల్లకురుమలకు గొర్రెల పంపిణీలో నగదు బదిలీ చేయాలని డిమాండ్ చేస్తూ మే 22న జరిగే కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని తెలంగాణ గొర్రెలు,మేకల పెంపకందార్ల కార్యదర్శి జక్క రవి పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో మండల ఉపాధ్యక్షుడు కుండే కుమారస్వామి అధ్యక్షతన నిర్వహించిన గొల్లకురుమల సమావేశానికి ముఖ్యఅతిథిగా జక్క రవి హాజరై మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గంలో మధ్యంతర ఎన్నికల సందర్భంగా గొల్లకురుమలకు ఏ విధంగా అయితే అకౌంట్లోకి నగదు బదిలీ చేశారు అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఏ,బి- లిస్టులో పేరు లేని వారి పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు తక్షణమే సీ-లిస్టు ప్రకటించి 18ఏళ్ల నిండిన ప్రతి ఒక్కరికి గొర్రెల పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు, గొర్రెల పంపిణీలో గొర్రెలు తీసుకుని వారికి బీసీ కార్పొరేషన్ రుణాలు అందించి ఆర్థిక ఎదుగుదలకు సహకరించాలని ప్రభుత్వాన్ని కోరారు. డిమాండ్ల సాధనకై 22న వరంగల్ జిల్లా కలెక్టరేట్ ముందు నిర్వహించే ధర్నా కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి గొల్లకురుమల అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు, ఈ కార్యక్రమంలో కోరే పెద్ద మల్లయ్య, కాసాని రవి, కాసాని మల్లయ్య, చిట్టి లింగయ్య, కోరే బాబు,మండల అయిలుమల్లు తదితరులు పాల్గొన్నారు.

సంపూర్ణ పారిశుధ్యమే లక్ష్యం : డీపీఓ



నవతెలంగాణ-రాయపర్తి

పల్లెల్లో సంపూర్ణ పారిశుధ్యం లక్ష్యంగా ప్రత్యేక పారిశుధ్యం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వరంగల్ జిల్లా డిపిఓ కల్పన ఉపోద్ఘాటించారు. గురువారం మండలంలోని రాగన్న గూడెం గ్రామాన్ని సందర్శించారు. గ్రామంలో పారిశుధ్య పనులను పరిశీలించారు. డంపింగ్ యార్డ్ నిర్వహణ గూర్చి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మెరుగైన పారిశుధ్యం నిర్వహణపై ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించి స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దాలని సూచించారు. పరిశుభ్రత, స్వచ్ఛ సమ్మేళనం, పచ్చదనం ప్రజల ఆరోగ్యానికి దిక్సూచిఅని పేర్కొన్నారు. మెరుగైన పారిశుధ్యం నిర్వహణతో కూడిన ఆరోగ్యవంతమైన సమాజాన్ని రూపొందించడమే లక్ష్యంగా ప్రభుత్వం కార్యక్రమాలను నిర్వహిస్తుంది అన్నారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచేందుకు పంచాయతీ పాలకవర్గం, సంబంధిత అధికారులు కృషి చేయాలన్నారు. గ్రామస్తులు పారిశుధ్యంపై ఏకతాటిపై నిలిచి మంచి నిర్ణయం తీసుకుంటే ఆ నిర్ణయం చక్కగా అమలవుతుందన్నారు. రహదారులకు ఇరువైపులా చెత్త కనబడకుండా, ఖాళీ స్థలంలో చెత్త, వ్యర్థాలు వేయకుండా చూడటంతోపాటు అవసరమైన ఖాళీ ప్రదేశాల్లో మొక్కలు నాటాలన్నారు. ఆమెతోపాటు ఎంపీఓ తుల రాంమ్మోహన్, సర్పంచ్ రెంటాల గోవర్ధన్‌రెడ్డి, గ్రామపంచాయతీ కార్యదర్శి లక్ష్మి, గ్రామస్తులు ఉన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో దోపిడీని అరికట్టాలి

ఏఐకేఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎండి.ఇస్మాయిల్

నవతెలంగాణ-సంగెం

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో జరుగుతున్న దోపిడీని అరికట్టి రైతన్నలకు న్యాయం చేయాలని ఏఐకేఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎండి.ఇస్మాయిల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని షాపురం,లోహిత,ఆశాలపల్లి కాపులకనపర్తి గ్రామాల్లో గలవరిధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతు సంఘం ఆధ్వర్యంలో గురువారం సందర్శించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు జరుగు తున్న అన్యాయాన్ని మోసాలను రైతులద్వారా తెలుసుకోవడం జరిగిందన్నారు. షాపురంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి15 రోజులు అయినప్పటికీ కొ నుగోలు కేంద్రాలలో కాంటాలుకాక రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నా రన్నారు. గోనె సంచులకు కొనుగోలు సెంటర్‌లో డబ్బులు తీసుకొని ఇస్తున్నారని, అదేవిధంగా కొనుగోలు సెంటర్‌కు ధాన్యం రాక ముందే పొలాల నుండే రైతులు నేరుగా రైస్ మిల్లర్లకు పంపిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో గోనే రామచందర్, శ్రీనివాస్,సాంబయ్య, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా నిల్వ ఉంచిన నల్లబెల్లం పట్టివేత

నవతెలంగాణ-పెద్దవంగర

మండల కేంద్రంలో అక్రమంగా నిల్వ ఉంచిన నల్ల బెల్లాన్ని ఎక్సైజ్ పోలీసులు బుధవారం రాత్రి స్వాధీనం చేసుకున్నారు. ఎక్సైజ్ సీఐ అశోక్ తెలిపిన వివరాల ప్రకారం మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండల కేంద్రానికి చెందిన మునుగోటి మధు అక్రమంగా 200 కేజీల నల్ల బెల్లాన్ని నిల్వ ఉంచారు. విశ్వసనీయ సమాచారం మేరకు రాత్రి సోదాలు నిర్వహించగా, టాటాఏసీ వాహనంలో విక్రయదారులకు తరలిస్తున్న క్ర మంలో పోలీసులకు పట్టుబడ్డారు. మధుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎక్సైజ్ సీఐ తెలిపారు. అక్రమ వ్యాపారాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

అవినీతిని నిరూపిస్తే రాజీనామాకు సిద్ధం



నవతెలంగాణ-కొత్తగూడ

పోగులపల్లి సహకారసంఘంలో అవినీతి జరిగినట్టు ఆధారాలతో నిరూపిస్తే ఈ క్షణమే రాజీనామా చేసి పోవడానికి సిద్ధమని ఒడీసీఎంఎస్ వైస్‌చై ర్మన్ దేశిడి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని పీఏసీఎస్ పోగులపల్లి కార్యా లయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొంతమంది పనిగట్టుకొని సోషల్ మీడి యా వేదికగా నిరాధారణమైన ఆరోపణలు చేస్తున్నారన్నారు. ప్రతిపక్ష పార్టీకి చెందిన కొంతమంది తమ డైరెక్టర్లకు డబ్బులు ఆశ చూపెట్టి అవిశ్వాస తీర్మానం పెట్టే విధంగా చేశారని చెప్పారు. తమ పార్టీ డైరెక్టర్లు పార్టీ నిబంధనలకులోబడి పని చేస్తారన్నారు. తాను చైర్మన్ అయినప్పటి నుండి సంఘం అభివృద్ధికి కృషి చేశాను తప్ప అవినీతికి పాల్పడలేదన్నారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ ఈసం కమలమ్మ స్వామి, డైరెక్టర్లు గజ్జి కొమురెల్లి, కొమ్మనబోయిన వేణు, లక్ష్మయ్య, భూక్య సురేష్ తదితరులు పాల్గొన్నారు.

డీఎంఎఫ్‌టీ నిధులపై కలెక్టర్‌కు సర్పంచ్‌ల వినతి



నవతెలంగాణ-బయ్యారం

డీఎంఎఫ్‌టీ నిధులపై మండలంలోని కొన్ని గ్రామ పంచాయతీల సర్పంచ్‌లు గురువారం జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతి ప త్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డీ ఎంఎఫ్‌టీ నిధులను పనులు చేసుకోవడానికి, సర్పంచ్‌లకు వీలులేకుండా ఇల్లందు ఎమ్మెల్యే అనుచరులు, బీ ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు, వైస్ ఎంపీపీ తాతాగణేష్ అనే వక్తి తీర్మానాలు ఇవ్వ వల సిందిగా డిమాండ్ చేస్తూన్నారని, లేనిపక్షంలో పనులు నిలిపివేస్తామని స ర్పం చ్‌లని భయభ్రాంతులకు గురిచేస్తూ, మానసికంగా ఇబ్బందులు పెడుతున్నా రని పేర్కొన్నారు. తీర్మానాలుఈఈ ఆఫీస్‌లో, అగ్రిమెంట్ కానివ్వకుండా అడ్డుకు న్నా రని, ఈ విషయంపై ఒకపక్క సర్పంచ్‌లకు 14,15 నెలల నుంచి బిల్లులు రాక నానా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజన సర్పంచ్‌ల మని, వారిని హేళనచేస్తూ, చులకనగా మాట్లాడటం జరుగుతుందని, రెండు మూడేళ్ల నుండి వచ్చిన ఎస్‌ఆర్‌ఈజీఎస్ నిధులు, సరైన అవగహన లేక కొన్ని పంచాయతీలకే, పెట్టడం వలన, సరైన సమయానికి చేయక పోవడం వలన అవి ల్యాప్స్ అవటం జరిగిందని, ఒక పక్క సర్పంచ్‌లు బిల్లులు రాక, అప్పుల బాధతో, ఆత్మహత్యలు చేసుకొంటుంటే, వారికి వచ్చిన పనులు కూడా వారిని చేసుకొని వ్వకుండా అడ్డుపడుతున్న ఈ విషయంపై జిల్లా కలెక్టర్‌కు డీఎంఎఫ్‌టీ నిధులను సర్పంచ్‌లే వాడుకునే విధంగా వినతిపత్రం ఇవ్వడం జరిగిందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు పోలెబోయిన వెంక టేశ్వర్లు, సర్పంచ్‌లు పూసంమణి, చింత రమణ, వజ్జ అనసూర్య, వట్టం స్వరూప, కల్తీ కృష్ణవేణి, బిజ్జ స్వరూప తదితరులు పాల్గొన్నారు.

బిల్లులు చెల్లించకుంటే ఉద్యమమే

సర్పంచ్‌ల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బీరవెల్లి యాదగిరి రెడ్డి



నవతెలంగాణ-నెల్లికుదురు

గ్రామ అభివృద్ధి కోసం సర్పంచులు అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టి అల నిర్వహిస్తే నేటికి బిల్లులు రాలేదని పెండింగ్‌లో ఉన్న బిల్లులను తక్షణమే ప్రభుత్వం చెల్లించాలని సర్పంచ్‌ల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బీరవెల్లి యాదగిరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు మండల కేంద్రంలోని ఎంపీడీవో శేషాద్రి, ఎంపీవో బండారు పార్థసారథికి సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు భీముడుతో కలిసి సర్పంచ్‌ల సంఘం ఆధ్వర్యంలో మా పెండింగ్‌లోని బిల్లులను వెంటనే ఇవ్వాలని వినతిపత్రాన్ని గురువారం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ సమస్యను పరిష్కరించాలని ఎంపీడీవో, ఎంపిఓలకు వినతి పత్రాన్ని అం దించామన్నారు ఈ ప్రభుత్వంలో గ్రామాభివృద్ధి కోసం ప్రభుత్వం అమలుచేస్తున్న అభివృద్ధి పనులు ముందుండి నడిపించామన్నారు. అభివద్ధి పనులు చేసి ఏళ్ల గడుస్తున్నా చేసిన పనుల బిల్లులు రాక అప్పులకు మిత్తీలు పెరిగి అనేక ఇబ్బందు లు పాలవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్‌ఎఫ్‌సి జనరల్ ఫండ్ టిఎఫిసీ నెలనెల వారిగా రాకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. సెంట్రల్ నిధులు అవి కూడా రావడం లేదని అన్నారు. మే నెలలో సర్పంచ్‌లు అంతతా ఏకమై ఆందోళన బాటలో సాగాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. ఇప్పటికే కొంత మంది సర్పంచులు ఆత్మహత్యలు చేసుకున్నారని గుర్తు చేశారు.

ప్రభుత్వం, అధికారులు స్పందించి సర్పంచ్‌ల సమస్యలను తక్షణమే పరిష్క రించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సర్పంచ్‌లు గాయపు జైపాల్ రెడ్డి, బొమ్మెర అశోక్ గౌడ్, నరేష్, పరమేష్ గుగులోతు జయ, మాన్సింగ్ ఉబ్బని అనిల్, కొమ్ము అనిల్, చీరాల లక్ష్మీ జనార్దన్ రెడ్డి నారాయణరెడ్డి, శారదహనుమునాయక్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్‌కు ఎంపిక

నవతెలంగాణ-మహబూబాబాద్

తెలంగాణ రాష్ట్ర సీనియర్ మెన్, ఉమెన్ అథ్లెటిక్స్ ఛాంపియన్ పోటీలకు క్రీడాకారుల ఎంపిక కోసమే ఈనెల 21న ఆదివారం ఉదయం 8 గంటల నుండి మహబూబాబాద్ ఎన్‌టీఆర్ స్టేడియంలో క్రీడాకారుల సెలక్షన్స్ నిర్వహిం చనున్నట్లు జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి బాస నాగమణి తెలిపారు. ఈ సెలక్షన్స్ లో ఎంపికైన వారు ఈ నెల 25, 26 తేదీల్లో ఖమ్మం పటేల్ స్టేడియంలో జరగబోయే రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హులవుతారని తెలిపారు.

లారీ ఢీకొని వ్యక్తి మృతి



నవతెలంగాణ-దంతాలపల్లి

మండల కేంద్రంలో గురువారం లారీఢీకొని వ్యక్తి మృతి చెందాడు. ఎస్సై కూ చిపూడి జగదీష్ తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన తూర్పాటి శివరాం (51) టీ తాగేందుకు వెళ్తున్న క్రమంలో సూర్యాపేట నుంచి వరంగల్‌కి వెళ్లే లారీడ్రైవర్ అతివేగంగా తూర్పాటి శివరాంను లారీతో ఢీకొట్టడంతో తీవ్రగాయాలపాలుకాగా పో లీసులు క్షతగాత్రుడిని 108లో వరంగల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మతి చెందాడు. మతుడి భార్య ఫిర్యాదు మే రకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

'ఉపాధి'లో కనీస సౌకర్యాలు కల్పించాలి

టీవీకేఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు బాణాల రాజన్న



నవతెలంగాణ-చిన్నగూడూరు

జాతీయ గ్రామీణ ఉపాధి పథకంలో పనిచేసు న్న కూలీలకు మౌళిక వసతు లుకల్పించి వారంవా రం వే తనాలు చెల్లించాలని తెలం గాణ వ్యవసాయ కార్మిక సం ఘం జిల్లా ఉపాధ్యక్షులు బాణాల రాజన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురు వారం మండల కేంద్రంలో జరుగుతున్న ఉపాధి పనులను పరిశీలించి మాట్లాడు తూ కనీస వసతులు మంచినీరు, టెంట్లు, మెడికల్ కిట్లు, గడ్డపార తదితర పని ముట్లు కూలీలకు ఇవ్వడం లేదన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా రోజు కూ లి రూ.600లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉపాధిజాబ్ కార్డు కలిగిన ప్రతి కు టుంబానికి వంద రోజులు పని కల్పించి వలసలు నివారించాలని డిమాండ్ చేశా రు. ఈకార్యక్రమంలో ఉపాధి కూలీలు పిల్లి నర్సయ్య, పిల్లి వీరయ్య, కొమ్ము రాజు, వెంకన్న, సుజాత, పద్మ, యాకమ్మ, సరస్వతి, రాంబాబు, భద్రయ్య పాల్గొన్నారు.

శ్రీరామగిరి జాయింట్ చెక్‌పవర్ సభ్యుడి ఎన్నిక



నవతెలంగాణ-నెల్లికుదురు

మండలంలోని శ్రీరామగిరి గ్రామంలో డీపీఓ ఆదేశాల మేరకు జాయింట్ చెక్ పవర్ సభ్యుడి ఎన్నిక నిర్వహించినట్లు ఎంపీఓ బండారు పార్థసారథి తెలిపా రు. శ్రీరామగిరి గ్రామంలో గురువారం గ్రామపంచాయతీలో వార్డు సభ్యులతో కలిసి జాయింట్ చెక్ పవర్ సభ్యుడి ఎన్నిక కార్యక్రమాన్ని సర్పంచ్ జ్యోతితో కలిసి గురువారం నిర్వహించారు. వార్డు సభ్యుల, సర్పంచ్ సమక్షంలో రెండవ సంతకం అభ్యర్థికి ఎన్నిక నిర్వహించగా ఆరవ వార్డు సభ్యుడు గణేష్‌కు మెజార్టీ రావడంతో ఆరో వార్డుకు చెందిన పోరాడ్ల గణేష్‌ను జాయింట్ చెక్ పవర్ సభ్యుడిగా ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో వార్డు సభ్యులు పాల్గొన్నారు

బీఆర్ఎస్ శ్రేణులు హర్షం

బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి జాయింట్ చెక్ పవర్ దక్కించుకోవడం పట్ల బీఆర్ ఎస్ శ్రేణులు శ్రీరామగిరి గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీనివాస్, ఎంపీటీసీ సుభాషిని, కళాధర్ రాజులు హర్షం వ్యక్తం చేశారు.

సమస్యలు పరిష్కరించాలని వీవోఏల ధర్నా





నవతెలంగాణ-మహబూబాబాద్

ఐకేపీ వీవోల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గురువారం ఆర్డిఓ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించి ఆర్డీవో కొమురయ్యకు వినతి పత్రం అం దజేశారు. ఈసందర్భంగా కష్టవేణి అధ్యక్షతన నిర్వహించిన ధర్నాలో సమ్మట రాజ మౌళి, కుమ్మరి కుంట్ల నాగన్నలు మాట్లాడారు. అనేక సంవత్సరాలుగా తక్కువ వేతనంఇచ్చి వెట్టిచాకిరి చేయించుకోవడం జరుగుతుందన్నారు. వీవోఏలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, గౌరవ వేతనం వద్దని కనీస వేతనం ఇవ్వాలని సరిపోతుందో గుర్తించాలని, గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరారు. ప్రతి ఐకేపీ వీ వోకు రూ.10లక్షల బీమా చేయించాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని పనివారం తగ్గించాలని కోరారు.తక్షణమే వీవోఏలను పిలిచిరాష్ట్ర ప్రభుత్వం వారి తో చర్చించాలని, లేనియెడల పెద్దఎత్తున జనసమీకరణ చేసి అసెంబ్లీని ముట్టడి చేస్తామని వారుహెచ్చరించారు. ఈ కార్యక్రమంలో లలిత, వసంతకుమారి, శ్రీల త, వీరన్న, అరుణ, శ్రీలత, అక్బర్, మీనాక్షిలు పాల్గొన్నారు.

తొర్రూరు : ఐకేపీ వీవోఏలకు కనీస వేతన చట్టం అమలు చేసి జీతాలు చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, వీఎ ఎల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని వీవోఏ ల సంఘం (సీఐటీయు అనుబంధం) జిల్లా కన్వీనర్ చింత మౌనిక, వివోఏ ల సంఘం జిల్లా నాయకులు చిల్ల నిరంజన్, సీఐటీయు జిల్లా కమిటీ సభ్యులు ఇసంపల్లి సైదులు, జమ్ముల శ్రీనివాస్‌లు డిమాండ్ చేశారు. గురువారం తొర్రూరు డివిజన్ పరిధిలోని ఐదు మండలాల ఐకెపి, వీవోఏల సమస్యలను పరిష్కరించాలని డివిజన్ కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ నుండి ఆర్డిఓ కార్యాలయం వరకు నెల్లికుదురు, నరసింహుల పేట, దంతాలపల్లి, మండలాల వివోఏలు ర్యాలీగా వెళ్లి ఆర్డీవోకు వినతి పత్రం అందజేశారు. వివో ఏ లకు సంఘీభావం తెలపడానికి ఆర్డీవో కార్యాలయానికి వచ్చిన సీపీఎం తొర్రూరు మండల కార్యదర్శి ఎండి.యాకూబ్ తో కలిసి చింత మౌనిక, చిల్ల నిరంజన్, ఇసంపల్లి సైదులు, జమ్ముల శ్రీనివాస్‌లు మాట్లాడుతూ ఐకేపీ వీవోఏలు గత 32 రోజుల నుండి మండుటెండల్లో 9 డిమాండ్లతో నిరవధిక సమ్మె నిర్వహిస్తుంటే రాష్ట్ర ప్రభుత్వానికి చెవు మీద పేను పారినట్లు కూడా లేదా..? అని ప్రశ్నించారు. సమస్యలను వెంటనే పరిష్కరించాలని 32 రోజుల నుండి సమ్మె చేస్తున్నా మంత్రి గాని ఎమ్మెల్యే గాని స్పందించడం లేదని మహిళాభివద్ధి తెలంగాణలో చాలా గొప్పగా ఉందని చెప్తున్న రాష్ట్ర ప్రభుత్వం మహిళల సమస్యలు పరిష్కరించడంలో మహిళా సంఘాలను బలోపేతం చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం చెందుతుందని విమర్శించారు. వీవోఏల సమస్యల పట్ల నిర్లక్ష్య ధోరణిని వీడి చర్చలకు పిలిచి సమ్మెను విరమింప చేయాలని అలా స్పందించని పక్షంలో అన్ని ప్రజా సంఘాలను, కార్మిక సంఘాలను, అన్ని ప్రతిపక్ష పార్టీలను కలుపుకొని ప్రగతి భవన్ ముట్టడి కార్యక్రమం నిర్వహించడానికి కార్యాచరణ సిద్ధం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. తొర్రూరు పరిధిలో ఉన్న ఐదు మండలాల వీవోఏలు తమ సమస్యలపై అందరూ సంఘటితంగా పోరాడితేనే సమస్యలు పరిష్కారం అవుతాయని పెద్దవంగర, తొర్రూరు మండలాల వీవోఏ లు కూడా కలిసి పనిచేయాలన్నారు. పెద్దవంగర, తొర్రూరు మండలాల వీవోఏలకు కూడా జరిపే కార్యక్రమ వివరాలు తెలియజేస్తున్నామని అయినా కూడా పెద్దవంగర, తొర్రూరు మండలాల వివోఏలు ఏ కార్యక్రమంలో పాల్గొనడం లేదని... పెద్ద వంగర, తొర్రూరు మండలాల వీవోఏలు ఎవరి ఒత్తిళ్లకు లొంగకుండా ఎవరి బెదిరింపులకు భయపడకుండా మన హక్కులను మనం సాధించుకోవడానికి సంఘటితంగా ముందుకు రావాలని వీవోఏల సంఘం జిల్లా కన్వీనర్ చింత మౌనిక కోరారు. మీకు ఎలాంటి సమస్యలు వచ్చినా సీఐటీయు మరియు ప్రతిపక్ష పార్టీలన్నీ మనకు అండగా ఉన్నాయని ఎవరి ఒత్తిళ్లకు లొంగవద్దని పెద్ద వంగర, తొర్రూర్ మండలాల వీవోఏలకు సూచించారు. వినతిపత్రం అందుకున్న ఆర్డీవో రమేష్ బాబు మాట్లాడుతూ మీ సమస్యలను ఉన్నతాధికారులకు తెలియజే స్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు జిల్లా నాయకులు మార్క సాంబయ్య, తిమ్మిడి రవి, ఐకేపీ వీవోఏల సంఘం నాయకులు హనుమంత్, రాధిక, రమ, మంజుల, రమేష్, గడ్డల రాము, ఇందిరా, కవిత, విజయలక్ష్మి, సోమశేఖర్, వెంకన్న, టి.రజిత, రమ, విజయ, తదితర వీవోఏలు పాల్గొన్నారు.

విత్తనాల ధరలను వెంటనే తగ్గించాలి







నవతెలంగాణ-బయ్యారం

వర్షాకాలం పంట పత్తి విత్తనాల ధరలను తగ్గిం చాలని కోరుతూ గురువారం సీపీఐ ఎంఎల్ ప్రజా పంథా అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం ఆధ్వ ర్యంలో మండల డిప్యూటీ తహసీల్దార్‌కు వినతి ప త్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపి ఐ ఎంఎల్ ప్రజాపంథా బయ్యారం సంయుక్త మం డల కార్యదర్శి బిల్లాకంటి సూర్యం మాట్లాడుతూ ప త్తివిత్తనాలపై కేంద్రంలో మోడీ ప్రభుత్వం పత్తి విత్త నాల ప్యాకెట్‌పై రూ.43లు పెంచడానికి బడా కంపె నీలతో ఒప్పందం చేసుకుందన్నారు. దీంతో రైతాం గంపై అధిక భారం పడుతుందన్నారు. ఒక జిల్లాలో రైతాంగానికి రూ.8 కోట్ల నష్టం వాటిల్లుతుందన్నారు. కష్టించి పనిచేసే రైతాంగంపై పత్తి విత్తనాల ప్యాకె ట్‌పై ఇలా ధరలు పెంచడం రైతాంగం నడ్డివిరిచే చర్యఅని అన్నారు. ఇప్పటికైనా కేంద్రంలో మోడీ ప్ర భుత్వం రాష్ట్ర ప్రభుత్వాలు పత్తి విత్తనాలపై తగు చ ర్యలు తీసుకోవాలని, పెంచిన విత్తనాల ధరలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రైతాం గానికి అవసరమైన విత్తనాలను అందుబాటులో ఉం చాలన్నారు. బ్లాక్ మార్కెట్‌ను అరికట్టాలని, దోషు లపై క్రిమినల్ కేసులుపెట్టాలన్నారు. రాష్ట్రంలో కేసీ ఆర్ ప్రభుత్వం రైతాంగానికి లక్ష రూపాయలు రుణ మాఫీ వెంటనే చేసి కొత్త రుణాలు వెంటనే ఇవ్వాలని, వ్యవసాయ రైతాంగానికి పరికరాలనుఉచితంగా అం దించాలని, సబ్సిడీలపై ఎరువులు పురుగు మందులు సరఫరా చేయాలని, పంట నష్టపోయిన రైతాంగానికి ఎకరాకు రూ.30 వేలు రైతాంగానికి అందించాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో అఖిల భారత ప్రగతిశీల వ్యవ సాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు ఉమ్మగాని సత్యం, రైతు సంఘంనాయకులు నారాయణరెడ్డి, పూర్ణ, రవి, అప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

గూడూరు : వర్షాకాలానికి రైతులకు అవస రమగు విత్తనాల ప్యాకెట్ 450 గ్రాముల ప్యాకెట్ కు గతంలో ఉన్న రూ.700లు నుండి రూ.743కు కేంద్ర ప్రభుత్వం పెంచడం సరికాదని తక్షణమే పెరి గిన పత్తి విత్తనాలు ధరలను తగ్గించాలని సీపీఐ (ఎం ఎల్)ప్రజాపంథా కేసముద్రం గూడూరు సంయుక్త మండలాల సహాయ కార్యదర్శి ఫైండ్ల యాకయ్య డిమాండ్ చేశారు .జిల్లా కమిటీ పిలుపులో భాగంగా నేడు తహసిల్దార్ కార్యాలయంలోవినతిపత్రం అంద జేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విత్తనాల కంపెనీలో లాభాలకోసం ధరలుపెంచి రైతులపై భా రం మోపడం సరికాదన్నా రు. ఉమ్మడి వరంగల్ జిల్లా 3లక్షల ఎకరాలలో పత్తి సాగవుతుందని ప్యాకె ట్ కు 43 పెంచడం వల్ల రూ.10 కోట్లభారం రైతు లపై పడనుందన్నారు. పత్తి విత్తనాలు డిమాండ్‌ను బట్టి కొందరు వ్యాపారులు బ్లాక్ మార్కెట్ చేసే ప్ర మాదం ఉందని, నకిలీ విత్తనాలు సరఫరా చేసే అవ కాశం ఉందన్నారు. అలాంటి వారిపై క్రిమినల్ కేసు లు పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. మిర్చి, మొ క్కజొన్న తదితర విత్తనాల కల్తీ అరికట్టాలని లేదంటే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో మండ లాల కమిటీసభ్యుడు అడ్డూరి బ్రహ్మచారి పాల్గొన్నా రు.

నెల్లికుదురు :వర్షాకాలానికి రైతులకు అవస రమగు విత్తనాల ప్యాకెట్ 450 గ్రాముల ప్యాకెట్‌కు గతంలో ఉన్న 700 రూపాయల నుండి 743కు కేం ద్ర ప్రభుత్వం పెంచిన పత్తి విత్తనాల ధరలను తగ్గిం చాలని సీపీఐ(ఎంఎల్)ప్రజాపంధా నెల్లికుదురు సంయుక్త మండలాల కార్యదర్శి ఇరుగు అనిల్ ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు .జిల్లా కమిటీ పిలుపులో భాగంగా గురువారం నెల్లికుదురు తాహశీల్దార్ కా ర్యాలయంలో డిప్యూటీ తాహశీల్దార్ తరంగిణికి విన తిపత్రం ఇచ్చే కార్యక్రమాన్ని నిర్వహించారు. అనం తరం ఆయన మాట్లాడుతూ విత్తనాల కంపెనీలో లాభాల కోసం ధరలు పెంచి రైతులపై భారం మోపడం సరైంది కాదని ప్రభుత్వంపై మండిప డ్డారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో సుమారు 3 లక్షల ఎకరాలలో పత్తిసాగు అవుతుందన్నారు. ఒక్క ప్యాకె ట్‌కు 43 పెంచడం వల్ల 10 కోట్ల రూపాయల పెను భారం రైతులపై పడనుందన్నారు. పత్తివిత్తనాల డిమాండ్‌ను బట్టి కొందరు వ్యాపారులు బ్లాక్ మార్కె ట్ చేసే ప్రమాదం ఉందని, నకిలీ విత్తనాలు సరఫరా చేసే అవకాశం ఉందని అలా కాకుండా ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు.అలాంటి వారిపై క్రిమినల్ కేసులు పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. మిర్చి, మొక్కజొన్న తదితర విత్తనాల కల్తీ అరికట్టాలని లేదంటే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. కల్తీ విత్తనాల నిరోధానికి టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయాలని క్రిమినల్ కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో యాకలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కష్టాలు తీరుతాయి : బలరాంనాయక్




నవతెలంగాణ-నెల్లికుదురు

వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తేనే పేదల బ్రతుకులు కష్టాలు కడతేరుతాయని కాంగ్రెస్ పార్టీ మాజీ కేంద్రమంత్రి పోరిక బలరాంనాయక్ అన్నారు. మండలం లోని పార్వతమ్మ గూడెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఏదేళ్ల యాదవ రెడ్డి స్వగహంలో గురువారం విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పు డు పిల్లలకు విద్యాభివృద్ధి కోసం ఎన్నో పాఠశాలలు నిర్మిం చామని వారి విద్యాభివద్ధి కోసం కూడా పేద కుటుంబాలు ఉన్నత స్థాయికిఎదగాలని ఉద్దేశంతో ఫీజు రీయంబర్స్ మెం ట్ అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీది అన్నారు. తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ ప్రాంత ప్రజలు బాగుపడాలని వా రి బతుకుల్లో వెలుగులు నింపేందుకు సోనియా గాంధీ తె లంగాణ ఇచ్చిందన్నారు. సోనియాగాంధీ ఇస్తేనే వచ్చిన తె లంగాణలో ప్రజలను మోసం చేసి కేసీఆర్ గద్దెనెక్కాడన్నా రు. బీఆర్ఎస్, బిజెపిలు ప్రజలను మోసం చేయడమే తప్ప వారి అభివృద్ధిని పట్టించుకోవడం లేదన్నారు. తిరిగి కాం గ్రెస్ అధికారంలోకి వస్తేనే ప్రజలకు, రైతులకు, విద్యా ర్థులకు అన్నిరంగాలకు వసతులు ఏర్పడి అన్నిరంగాలుగా అభివృద్ధి చెందినందుకు అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమ న్నారు. మహబూబాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి మురళి నాయక్ ఎవరో మాకు తెలియదన్నారు. ను నావత్ రాధ మహిళా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా కూ డా కొనసాగుతుందని ఆరోజు నుండి పార్టీకి, అభివద్ధికి కషి చేస్తుందన్నారు. మహబూబాబాద్ నియోజకవర్గానికి ఎమ్మె ల్యే శంకర్‌నాయక్ చేసిన అభివద్ధి ఏమి లేదన్నారు. ఆరోజు నేను ఎంపీగా ఉన్నప్పుడు తీసుకువచ్చిన అభివృద్ధి పనులు కని పిస్తున్నాయని తెలిపారు.

ఈకార్యక్రమంలో డీసీసీ జిల్లాఉపాధ్యక్షుడు యాదవరె డ్డి, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు నునావత్ రాధ, జిల్లా నాయకులు మేకల వీరన్న, తోట వెంకన్న, మండల నాయకులు కొమ్మరి కుంట్ల మౌనేందర్, మల్లేష్, శ్రీరా మగిరి, మాజీ ఉప సర్పంచ్ గంజి గోవర్ధన్ నాయకులు గొ ల్లపల్లి ప్రభాకర్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు

కాంగ్రెస్ పార్టీ వైపు చూస్తున్న దేశ ప్రజలు



నవతెలంగాణ-బయ్యారం

ప్రజా వ్యతిరేక విధానలను అవలంబిస్తున్న బిజెపి పా ర్టీకి కర్ణాటక ప్రజలు గట్టి బుద్ధి చెప్పారని, దేశ ప్రజలు నేడు కాంగ్రెస్ పార్టీ వైపు చూస్తున్నారని కాంగ్రెస్ పార్టీ సత్తుపల్లి ఆర్గనైజింగ్ కో-ఆర్డినేటర్ వడ్లమూడి సురేష్ అన్నారు. గురువారం మండల పరిధిలోని కొత్తపేటలో ఏర్పాటు చేసి న విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజ్యాం గ వ్యవస్థను ధ్వంసం చేయడం ప్రభుత్వరంగ వ్యవస్థలను అమ్మడం, ప్రభుత్వాలను కూలదోయడం, ప్రతిపక్షాలపై కక్ష సాధింపులకు దిగడం, నిరుద్యోగం, మిత్తిమీరిన అప్పులు, విఫలమైన మోదీ సర్కార్‌ని ప్రజలు తిరస్కరించారని, కర్ణాటక గెలుపుకు కషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. గత 9 ఏళ్లుగా తెలంగాణలో మాయమాటలు చెప్పి అమలు కాని హామీలు, కల్లిబొల్లి మాటలతో మోసం చేసింది బీఆర్ఎస్ వల్ల ప్రజలకు ఒరిగింది ఏమిలేదన్నారు. కర్ణాటక విజయాన్ని స్ఫూర్తిగా తీసుకొని తెలంగాణలో రా బోయే ఎన్నికలలో కలిసికట్టుగా బీఆర్ఎస్ పార్టీని ఓడిం చి కేసీఆర్‌ని ఇంటికి సాగనంపాలన్నారు.

ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలి



నవతెలంగాణ-పెద్దవంగర

ధాన్యం కొనుగోలు అనంతరం వెంటనే కొనుగో లు కేంద్రాల నుండి మిల్లులకు తరలించాలని తహశీల్దార్ రమేష్ బాబు అన్నారు. గురువారం మండలంలోని పోచారం, గంట్లకుంట గ్రామాల్లోని కొనుగో లు కేంద్రాలను పరిశీలించి, రికార్డులను తనిఖీ చేశారు. పలువురు రైతులు కొను గోలు కేంద్రాల్లోని సమస్యలను తహశీల్దార్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందిం చిన ఆయన ధాన్యంలోడింగ్, అన్‌లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం తహశీల్దార్ మాట్లాడుతూ..రైతులకు ఇ బ్బందులు లేకుండా చూడాలన్నారు. ధాన్యం మిల్లులకు తరలించేందుకు అధికా రులు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలన్నారు. మిల్లుల్లో ధాన్యందిగుమతి వేగం గా జరిగేలా చూసుకోవాలని చెప్పారు. పోచారం సెంటర్ లో బస్తాలు లేవని, గంట్లకుంట గ్రామంలో ధాన్యం లోడింగ్ కావడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు స్పందించి, ధాన్యం కొనుగోలు వేగవంతం చే యాలని కోరుతున్నారు. ఈకార్యక్రమంలో ఆర్ఐ భూక్య లష్కర్, కోనుగోలు కేం ద్రం నిర్వాహకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలి



నవతెలంగాణ-గూడూరు

చాకలి కులస్తులను ఎస్సీ జాబితాలో చేర్చాలని చాకలి ఎస్సీ సాధన సమితి రాష్ట్ర ఉ పాధ్యక్షులు ఎదునూరి వెంకన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండలం కేంద్రం లో చాకలి ఎస్సీ సాధన సమితి పెద్దగూడూరు అధ్యక్షులు రసమల్ల యాకయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావే శానికి ముఖ్యఅతిథిగా చాకలి ఎస్సీ సాధన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏదునూ రి వెంకన్న హాజరయ్యారు.ఈనెల 28వ తేదీన సుందరయ్య విజ్ఞాన కేంద్రం లో జరగబోయే చాకలి ఎస్సీసాధన సమితి 6వ వార్షికోత్సవ మహాసభ గోడ పత్రికల ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ వార్షికోత్సవ మహాస భలో చాకలి కులస్తులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. జరగబోయే ఎన్నికల మేనిఫెస్టో అన్ని రాజకీయపార్టీలు రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని ప్రధానమైన డిమాండ్, చాకలి చాకలి కులస్తులను ఎస్సీ జాబితాలో చేర్చాలనే ఆశయంతో పోరాటం సాగిస్తున్నామని తెలిపారు. చాకలి కులస్తులను ఎస్సీ జాబి తాలో చేర్చడానికి రాష్ట్ర అసెంబ్లీలో తీర్మాణం చేసి పార్లమెంట్‌కు పంపించాలని, అదేవిధంగా వాషర్‌మెన్ ఫెడరేషన్‌ను పునరుద్ధరణ చేసి పాలకవర్గం నియ మించాలని, వృత్తిదారులకు 50ఏళ్లకే పెన్షన్‌లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇప్ప టికే 18 రాష్ట్రాలలో 3 కేంద్ర పాలిత ప్రాంతాలలో చాకలి కులస్తులు ఎస్సీ జాబి తాలో ఉన్నారని, తెలంగాణ రాష్ట్రంలో కూడా చాకలి కులస్తులను ఎస్సీ జాబితా లో చేర్చాలన్నారు . ఈకార్యక్రమంలో రాసమల్ల వెంకన్న, తంగళ్ళపల్లి కష్ణ, నల్లతీ గల యాకయ్య, మడిపెద్ది భాస్కర్, బుచ్చి రాములు, కందికొండ చిట్టి బాబు, వెం కన్న, సాయిలు, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ బీమా చెక్కులు పంపిణీ



నవతెలంగాణ-గూడూరు

మండలంలోని సీతానాగారం గ్రామంలో ఇటీవలే ట్రాక్టర్ బోల్తా పడి మృ తిచెందిన చొప్పదండి సాంబయ్య కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ రాజీవ్ గాంధీ ప్ర మాద బీమా చెక్కును మాజీ కేంద్రమంత్రి పోరిక బలరాంనాయక్ అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అధికారంలో లేకపోయినా కార్యకర్తల క్షేమం కోసం రూ.2లక్షల ప్రమాద బీమా ఇస్తున్న ఏకైక పార్టీ తెలంగాణా కాంగ్రెస్ అని అన్నారు. కార్యకర్తల సంక్షేమం కోసం టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి నాయక త్వంలో కాంగ్రెస్ పార్టీ సభ్యత్వ నమోదులో భాగంగా మహబూబాబాద్ నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం తీసుకున్న 42,971 మందికి బలరాంనాయక్ వారందరి పేరుమీద ఇన్సూరెన్స్ కంపెనీకి డబ్బులుచెల్లించారు. అందులో భాగం గా సాంబయ్య భార్య రమకు ఇంటికి వెళ్లి రూ.2లక్షల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కత్తి స్వామి, మహిళ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురా లు నునవత్ రాధ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నునావత్ రమేష్, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు మేకల వీరన్న యాదవ్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు తోట వెంకన్న, మైనార్టీ సెల్ రాష్ట్ర నాయకులు యాకుబ్ పాషా, బుడిగే సతీష్, చంటి స్వామి, రియాజ్ అన్సారీ, అంబాలశివకుమార్, సీతారాంరెడ్డి, తుళ్ళ ప్రణయ్, ఎడ్ల నరేష్‌రె డ్డి, మారం కిషన్ రెడ్డి ,జె.వాగ్య నాయక్, పండుగంటి వెంకటేశ్వర్లు, గొట్టం సుధా కర్, సంకపెల్లి రాంరెడ్డి, సతీష్‌రెడ్డి, రంగారెడ్డి, హెూలియానాయక్ పాల్గొన్నారు.

'మిషన్ వాత్సల్య' పథకానికి అర్హుల ఎంపిక

నవతెలంగాణ-దామెర

ప్రభుత్వం నూతనంగా అమలు చేస్తున్న మిషన్ వాత్సల్య పథకానికి అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసి జిల్లా కమిటీకి ప్రతిపాదనలు పంపిస్తూ తీర్మాణం చేసినట్లు ఎంపీపీ కాగితాల శంకర్ తెలిపారు. ఎంపీపీ అధ్యక్షతన మండల చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ సమావేశం నిర్వహించి మిషన్ వాత్సల్య పథకానికి సంబంధించి మండలంలోని దామెర సెక్టార్ కు సంబంధించిన ఆరు గ్రామాల నుండి బాలల సంరక్షణ అవసరమున్న గ్రామ బాలల సంరక్షణ కమిటీ తీర్మానం చేసిన దరఖాస్తులను మండల చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ 118 దరఖాస్తులను పరిశీలించి మిషన్ వాత్సల్య పథకం కింద అర్హులుగా గుర్తించిజిల్లా కమిటీకి సిఫార్సుచేస్తూ తీర్మానం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, ఎస్సై ముత్యం రాజేందర్, సూపర్‌వైజర్ రాణి, అంగన్‌వాడీ టీచర్స్ వాణి, జ్యోతి, ఉదయ, సంధ్య వనజ, గౌరీ, రమ పాల్గొనడం జరిగినది.

వసుంధర ఇన్‌ఫ్రా డెవలప్‌మెంట్ బ్రాంచ్ ప్రారంభం



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హన్మకొండ అలంకార్ జంక్షన్ హెచ్‌పీగ్యాస్ ఎదురుగా విం టేజ్ అపార్ట్మెంట్స్ సెకండ్ ఫ్లోర్‌లో శుభ ప్రారంభమైంది. ఈ ప్రారం భోత్సవానికి వసుంధర రియల్‌ఎస్టేట్ చైర్మన్ కేశవులు ముఖ్య అతి థిగా విచ్చేసి, ఉమ్మడి వరంగల్ జిల్లా బ్రాంచ్ ఇంచార్జ్ సయ్యద్ అభిబ్ హుస్సేన్ తో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ కేశవులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వసుంధర రియల్ ఎస్టేట్‌లో అతి తక్కువ ధరలతో పేద ప్రజల కోసం1 గుంట (121 గజాలు) రూ.2.55 లక్షలతో ఇవ్వబడుతుందని ఈఎంఐ సౌకర్యం కూడా కల్పిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ ఇంచార్జ్ కుమార్ గౌడ్, మార్కెటింగ్ ఏజెంట్ రామచందర్ , రాజు,వ్యాపారులు పాల్గొన్నారు.

వాహన పత్రాలు కలిగి ఉండాలి : ఎస్ఐ

నవతెలంగాణ-శాయంపేట

ప్రతి వాహనదారుడు తమ వాహనానికి సంబంధించిన రిజిస్ట్రేషన్, ఫిట్నెస్, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ తదితర పత్రాలను కలిగి ఉండాలని, లేనట్లయితే వాహనాలను సీజ్ చేస్తామని ఎస్సై ఇమ్మడి వీరభద్రరావు వాహనదారులను హెచ్చరించారు. పరకాల హనుమకొండ ప్రధాన రహదారిలోని మాందారిపేట స్టేజి వద్ద గురువారం పోలీసులు వాహన తనిఖీలు చేపట్టారు. ప్రతి వాహనాన్ని ఆపి వాహన పత్రాలను తనిఖీ చేశారు. వాహనానికి సంబంధించిన పత్రాలు లేని వాహనాలను పోలీస్ స్టేషన్కు తరలించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మద్యం తాగి వాహనాలు నడపవద్దని, ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలని, అధిక వేగంతో ప్రయాణించవద్దని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్లనే ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

శివాలయానికి విరాళం

నవతెలంగాణ-దామెర

దామెర మండలంలోని వెంకటాపూర్‌లో నూతనంగా నిర్మిస్తున్న శివాలయానికి గ్రామస్తుల కోరిక మేరకు కాంగ్రెస్ నాయకులతో కలిసి ఇనగల వెంకట్రాం రెడ్డి సందర్శించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించా రు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శివాలయ నిర్మాణానికి ఇనగాల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా నావంతుగా తగిన ఆర్థికసహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు మన్నెం ప్రకాష్ రెడ్డి ,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పోలేపాక శ్రీనివాస్, జిల్లా నాయకులు సదరం పోచ య్య, జక్కుల ఇందిరా, మండల ప్రధాన కార్యదర్శి దురిశెట్టి బిక్షపతి, పిఎసిఎస్ డైరెక్టర్ పంచగిరి శ్రీను, బాబురావు, మహేందర్, శ్రావణ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

వన్యప్రాణులను వేటాడితే కఠిన చర్యలు

నవతెలంగాణ-శాయంపేట

మూగజీవాలైన వన్యప్రాణులను వేటాడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఓరుగల్లు వైల్డ్ లైఫ్ సభ్యులు, వరంగల్ అటవీ సంరక్షణ కమిటీ సభ్యులు మారపల్లి సునీల్ వేటగాళ్లను హెచ్చరించారు. మండలంలోని పత్తిపాక గ్రామానికి చెందిన పాషా మరో ఇద్దరు వ్యక్తులతో కలిసి పక్షులను వేటాడడానికి గురువారం ఉచ్చు బిగించాడు. విషయం తెలుసుకున్న సునీల్ అక్కడకు చేరుకొని వేటగాళ్లకు కౌన్సిలింగ్ ఇచ్చారు. వేట సామాగ్రిని స్వాధీనం చేసుకొని ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించారు. మరొకసారి వన్యప్రాణులను వేటాడినట్లు కనిపిస్తే ఫారెస్ట్ అధికారులతో మాట్లాడి క్రిమినల్ కేసునమోదు చేస్తామని హెచ్చరించారు. వన్యప్రాణులను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని సునీల్ తెలిపారు.

ఆకారపు గుడిలో మజ్జిగ పంపిణీ



నవతెలంగాణ-మట్టెవాడ

మండుటెండలలో వెల బాటసారులకు వడదెబ్బ తగలకుండా ప్రజా ఆరోగ్య దృష్ట్యా మాస శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని గురువారం మహాదేవుని సన్నిధి అయిన వరంగల్ స్టేషన్‌రోడ్డులోని శ్రీ కాశీ విశ్వేశ్వరస్వామి దేవస్థానం ఆకారపు వారి గుడి ముందు ప్రధాన రహదారిపై దేవాదాయ సహాయ కమిషనర్‌ఆదేశాల మేరకు వేసవి కాలంలో పెట్టిన చలివేంద్రంలో దాతల సహకారంతో ఆలయ ప్రధాన అర్చకులు లంక శివకుమార్ ఆధ్వర్యంలో చల్లని మజ్జిగను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు జగన్మోహన్ శర్మ పైడిపల్లి శ్రీనివాస్, తేజశ్రీ, సాగర్, విజయ, గుమ్మడి వెంకటేశ్వర్లు, ఆలయ ట్రస్ట్ ఆకారపు హరీష్ స్వాతి దంపతులు, గోపి కిషన్ లాహోటి, గోవర్ధన్ మందని, అయితే వంశీ ,ముక్తేశ్వర, రజిత, శివప్రసాద్, వీరన్న సాగర్, లక్ష్మి, ఈవో వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ బాలికల పాఠశాల ప్రిన్సిపాల్‌కు సన్మానం



నవతెలంగాణ-కాజీపేట

కాజీపేట ప్రభుత్వ బాలబాలికల ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులు 2023 పరీక్ష ఫలితాలలో 90శాతం ఉత్తీర్ణత సాధించిన సందర్భంగా కాజీపేట డీజిల్‌షెడ్ ఇనిస్టిట్యూట్ ఎవర్‌గ్రీన్‌వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మామిడాల రాజేంద్రం, ఉపాధ్యాయులు శ్రీనివాస్‌లకు గురువారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండలోజు కష్ణమూర్తి, అబ్దుల్ నాసిర్,నర్సయ్య. బత్తిని రాజెందర్ చంద్రమౌళి, ఖాదర్, కుమారస్వామి, ఆదం తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన సీఎంకప్ క్రీడా పోటీలు



నవతెలంగాణ-వేలేరు

మండలప్రజాపరిషత్ కార్యాలయం వేలేరులో సిఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీలలో విజేతలైన క్రీడాకారులకు బహుమతులు, ప్రశంసా పత్రాలను పోటీల కన్వీనర్, ఎంపిడిఓ జవహర్‌రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా ఎంపిపి సమ్మిరెడ్డి, వేలేరు ఉపసర్పంచ్ సద్దాం హుసేన్, తహశీల్దారు డి.సమ్మయ్య, ఎస్సై హరితలు పాల్గొని గురువారం అందజేశారు. సిఎం కప్ మండలస్థాయి క్రీడా పోటీల్లో కబడ్డీ, ఖోఖో విభాగంలో వేలేరు గ్రామ జట్టు విజేతగా, పీచర గ్రామ జట్టు ద్వితీయ స్థానంలో నిలిచాయి. వాలీబాల్ క్రీడలో వేలేరు గ్రామ జట్టు విజేతగా, కమ్మరిపేట్ గ్రామ జట్టు రెండవ స్థానంలో నిలిచాయి. కార్యక్రమంలో జెడ్పీ హెచ్ఎస్ పిడి శ్యామ్‌సుందర్, పీఈటీలు, కార్యదర్శులు, అధికారులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-నడికూడ

మండలంలోని రాయపర్తికి చెందిన బీఆర్ఎస్ నాయకులు చిగురుమామిడి రవికుమార్ తండ్రి ఉప్పలయ్య మృతిచెందగా గురువారం తెలంగాణ రాష్ట్ర రజక సంఘాల సమితి రాష్ట్ర కో-కన్వీనర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు దురిశెట్టి చంద్రమౌళి మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ పరామర్శలో తిరుపతి రెడ్డి, గౌడ సంఘం అధ్యక్షులు బాబు, మాజీ ఎంపీటీసీ కొయ్యడ నాగరాజు,పోశాల భిక్షపతి, కోడెపాక కిషన్, తంగేళ్ల రాజజగత్ ప్రకాష్, తిప్పర్తి ప్రశాంత్ రెడ్డి, మాట్ల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు పర్యావరణ స్పృహ కలిగి ఉండాలి

నవతెలంగాణ-హన్మకొండ

జన విజ్ఞాన వేదిక, అటవీశాఖ సంయుక్త ఆధ్వర్యంలో కాకతీ య జూపార్కులో విద్యార్థులకు గురువారం ప్రారంభమైన 'ఉచిత వేసవి సజనోత్సవ శిబిరం' ప్రారంభం సందర్భంగా హనుమకొండ జిల్లా కమిటి ప్రధాన కార్యదర్శి జాతీయ అవార్డు గ్రహీత పరికి పండ్ల వేణు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరైన విశ్రాంత అటవీశాఖ అధికారి కాజీపేట పురుషోత్తం, నిట్ విశ్రాంత ఆచా ర్యులు కె.లక్ష్మారెడ్డిలు మాట్లాడుతూ విద్యార్థులు పర్యావరణ స్పృహ కలిగి ఉండాలని, పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని అన్నారు. మొదటిరోజు శిక్షణలో భాగంగా జాతీయ అవార్డు గ్రహీత బండారి రమేష్ గణిత భావాలను విద్యార్థులకు సులభంగా అవగాహన పరుస్తూ విద్యార్థులచే స్వయంగా అనేక పజిల్స్ చేయించారు. ఈ కార్యక్రమంలో వకుళాభరణం శ్రీనివాస్, తిప్పర్తి మురళీమోహన్, మహేశ్, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులు నిలిపివేత

నవతెలంగాణ-ఖానాపురం

మండల పరిధిలోని ధర్మ రావు పేట గ్రామ శివారులో అక్రమంగా నిర్మిస్తున్న ఫంక్షన్‌హాల్‌పై పలు కథనాలతో 'నవ తెలంగాణ'లో ప్రచురణ కావడంతో స్పందించిన జిల్లాయంత్రాంగం పంచాయతీ కార్యదర్శి తగు చర్యలు తీసుకో వాల్సిందిగా ఆదేశించారు. దీంతో పంచాయతీ కార్యదర్శి ఫంక్షన్ హాల్ యజమానికి నోటీసులు అందజేసి అక్రమంగా నిర్మిస్తున్న ఫంక్షన్ హాల్ నిర్మాణాలను కూలగొట్టి తక్షణమే పనులు నిలుపుదల చేసేందుకు తగు చర్యలు తీసుకున్నట్టు తెలిపారు. ఫంక్షన్ హాల్ పనులు పూర్తిగా నిలిపివేయబడ్డాయని అనుమతులు పొందిన తర్వాతనే పనులు కొనసాగుతాయని, గ్రామ పంచాయతీ నుండి అనుమతులు లేకుండా నూతన నిర్మాణాలు చేపట్టొద్దని అట్టి వారిపై పంచాయతీరాజ్ చట్టం 2018 ప్రకారం తగు చర్యలు తీసుకుంటామని గ్రామ ప్రజలకు సమాచారం అందించినట్టు ఈ సందర్భంగా గ్రామ కార్యదర్శి చంద్రశేఖర్ తెలిపారు.

ప్రతి పేదవాడి ఇల్లుకు పట్టాలు వచ్చే వరకు పోరాడుతాం

సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య

నామకరణ సభలో సీపీఎం నేతలకు బోనాలతో ఘన స్వాగతం



నవతెలంగాణ-మట్టెవాడ

ప్రతి పేద వాడికి కూడు గూడు దక్కడం కోసం ప్రజలకు తోడు నీడగా ఉంటూ చివరి వరకు పోరాడే ఏకైక పార్టీ సీపీఎం పార్టీ అని ఆ పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య అన్నారు. సీపీఎం కరీమాబాద్ ఏరియా కమిటీ ఆధ్వర్యంలో ఆ ఏరియా కమిటీ కార్యదర్శి మొక్కెర రామస్వామి అధ్యక్షతన వాంబే కాలనీ ఫేజ్-02లో గుడిసెవాసుల కాలనీకి నామకరణ మహోత్సవ సభను గురువారం ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమానికి సీపీఎం పార్టీ నాయకులతో కలిసి విచ్చేసిన ఆయనకు గుడిసెవాసులు బ్రహ్మరథం పట్టారు. బతుకమ్మలు, బోనాలు నెత్తిన పెట్టుకొని ఎర్రజెండాలు చేతబూని కోలాటాలు ఆడుతూ ఘనంగా స్వాగతం తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన సభను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ 9 సంవత్సరాలుగా ఇల్లు లేని నిరుపేదలు రాష్ట్ర ప్రభుత్వం డబుల్ బెడ్ రూంలు ఇవ్వకపోవడంతో ఎర్రజెండానీడన సీపీఎం పార్టీ ఇచ్చిన భూ పోరాటాల పిలుపుమేరకు పేదలు ప్రభుత్వ భూములలో గుడిసెలు వేసుకుని జీవిస్తున్నారన్నారు. వేలమంది ప్రజలు కిరాయిలు కట్టలేక ఇబ్బందులు పడుతూ ప్రభుత్వ స్థలాలలో గుడిసెలు వేసుకొని సంవత్సర కాలంగా హాయిగా బ్రతుకుతున్నారన్నారు. ఇదే స్ఫూర్తితో సీపీఎం పార్టీ ఎర్రజెండా నీడన ఐక్యంగా ఉంటూ పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. పోరాటాలే మన హక్కులను సాధించి పెడతాయని పోరాటాలతోనే గుడిసెలు నిలబడ్డాయని అదే పోరాటాలతో ఇల్లులకు పట్టాలు సాధించుకోవడంతోపాటు పక్క ఇండ్ల నిర్మాణానికి రూ.15 లక్షలు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందేవరకు అలుపెరగకుండా పోరాడుదామన్నారు.

ఐద్వా రాష్ట్ర నాయకురాలు మల్లు లక్ష్మీ మాట్లాడుతూ ఇండ్లు సాధించుకోవడంలో మహిళల పాత్ర ఎంతో కీలకమని హక్కుల సాధన కోసం ఐక్యంగా ఉద్యమిద్దామన్నారు. దేశవ్యాప్తంగా మహిళల పట్ల జరుగుతున్న అకృత్యాలపై ప్రతి ఒక్కరూ స్పందించాల్సిన అవసరం ఉందన్నారు. వరంగల్ జిల్లా కార్యదర్శి చింతా మల్ల రంగయ్య మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రతి పేదవాడి నడ్డి విరిచేలా అధిక ధరలతో పీడిస్తుందని బిజెపిని తరిమి కొట్టాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందన్నారు. సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో జిల్లాలో వేల సంఖ్యలో పేదలు గుడిసెలు వేసుకొని జీవిస్తున్నారని, ప్రతి ఒక్క గుడిసె వాసులకు పట్టాలు అందించడంతోపాటు పక్కాఇండ్లు నిర్మించిఇవ్వాలని డిమాండ్‌చేశారు. ఈకార్యక్రమంలో సీఐటీయు జిల్లా అధ్యక్షులు మాలోతు సాగర్, ఆపార్టీ కార్యవర్గ సభ్యులు నలిగంటి రత్నమాల, సింగారపు బాబు, ఆరోరి కుమార్ అకినేపల్లి యాదగిరి, ఎండి బషీర్, నాయకులు ప్రభాకర్, చల్లా మల్లయ్య, గుడిసెవాసులు పాల్గొన్నారు.

రెజర్లపై లైంగిక వేధింపులకు పాల్పడిన బీజేపీ ఎంపీని బహిష్కరించాలి

ఐద్వా రాష్ట్రకార్యదర్శి మల్లు లక్ష్మి



నవతెలంగాణ-మట్టెవాడ

భారతదేశ ఖ్యాతిని ఖండాంతరాలకు వ్యాప్తి చేసినటువంటి మహిళ రెజ్లర్లపై బిజెపి ఎంపీ, రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా(డబ్ల్యుఎఫ్ఐ) చీఫ్ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ లైంగిక వేధింపులు క్షమించరానివని ఆయనను అన్ని పదవుల నుండి తొలగించాలని ఐద్వ రాష్ట్ర కార్యదర్శి మల్లురాజ్యం డిమాండ్ చేశారు. భారత మహిళ రెజ్లర్లపై లైంగిక వేధింపులు చేశాడని ఆరోపిస్తూ జంతర్ మంతర్ వద్ద నిరసన తెలుపుతున్న భారత రెజ్లర్లకు మద్దతుగా ఐద్వా నిరసన కార్యక్రమంలో భాగంగా వరంగల్‌లో కొవ్వొత్తుల ర్యాలీని నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం భేటీ బచావో బేటి పడావో అంటూ నీతి మాటలు చెప్తుతుందని, ఆచరణను మాత్రం చేపట్టడం లేదని మండిపడ్డారు. వారి పార్టీలోని ఎంపీ అయినా బ్రిజ్ బూషన్‌చరణ్‌సింగ్ భారత మహిళా రెజ్లర్లు మహిళల పై లైంగిక వేధింపులకు పాటుపడుతున్నాడని వారు ఆరోపిస్తూ ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద 25 రోజులుగా ధర్నా చేస్తున్న వారికి న్యాయం చేయకపోవడం బిజెపి తీరుకు నిదర్శనమన్నారు.

ఇకనైనా కేంద్ర ప్రభుత్వం బ్రిజ్ బూషన్‌ను అన్ని పదవుల నుండి తొలగించి చట్టం ప్రకారం శిక్షించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఐద్వా తరపున పెద్ద ఎత్తున మహిళలను ఏకం చేసి ఉద్యమాలను చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో వరంగల్ జిల్లా కార్యదర్శి నలుగంటి రత్నమాల, జిల్లా సభ్యులు మాలోతు ప్రత్యూష, ఉషారాణి దివ్య, తదితరులు పాల్గొన్నారు.

నిర్మాణరంగ కార్మికుల పెండింగ్ క్లైమ్స్‌ను వెంటనే పరిష్కరించాలి



నవతెలంగాణ-నర్సంపేట

నిర్మాణ రంగ కార్మికుల సమస్యలను, పెండింగ్ క్లైమ్స్‌లను వెంటనే పరిష్కరించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కొరబోయిన కుమారస్వామి డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలో సీఐటీయు, ఏఐఏడబ్ల్యూయు ఆధ్వర్యంలో ర్యాలీ చేపట్టి సహాయ కార్మిక కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా కుమారస్వామి మాట్లాడుతూభవన నిర్మాణ కార్మికులు వివాహ కానుక, ప్రసూతి కానుక, మరణ సహాయం కోసం ఆన్లైన్ చేసిన క్లెయిమ్స్ పరిష్కరించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. సంవత్సరం ఆరునెలలుగా నర్సంపేట సర్కిల్ పరిధిలోని ఏడు మండలాల లేబర్ కార్డు క్లెయిమ్స్ ఆన్‌లైన్ అయినా వివాహ కానుక, ప్రసూతి కానుక, మరణ సహాయం, ప్రమాద బీమా ఫైల్స్ పై అధికారులకు చేరవేయుడంలో అసిస్టెంట్ లేబర్ అధికారి తీవ్ర జాప్యం చేయడం వల్ల కార్మికులు నష్టపోవాల్సివస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు బుర్రి ఆంజనేయులు మాట్లాడుతూ నిర్మాణ కార్మికులకు పనులు దొరకక చాలీచాలని వేతనాలతో జీవనం కొనసాగిస్తున్నారని, ఒకపక్క కార్మిక సంక్షేమ బోర్డులో వందల కోట్ల నిధులు ఉన్నప్పటికీ క్లెయిమ్స్‌ను వెనువెంటనే నోడల్ ఆఫీసర్‌కు చేరవేయుటలో స్థానిక లేబర్ ఆఫీసర్ నిర్లక్ష్యాన్ని వీడి వెంటనే కార్మికుల ఖాతాల్లో డబ్బులు జమ చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు లింగాల భాస్కర్, మినుముల భారతి, చంద్రకళ తదితర కార్మికులు పాల్గొన్నారు.

రైతులకు సమస్యలు లేకుండా చూడాలి



నవతెలంగాణ-నడికూడ

సీపీ ఏవీ రంగనాథ్ ఆదేశాల మేరకు గురువారం నడికూడ మండలంలోని రాయపర్తి గ్రామంలోని ఐకేపీ సెంటర్స్‌ను పరకాల సిఐ కిషన్ నడికూడ మండల సబ్ ఇన్స్పెక్టర్ శివ కృష్ణతో కలిసి సందర్శించి అక్కడ ఉన్న రైతులను పరామర్శించి వారికున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పీఏసీఎస్ చైర్మెన్ నాగయ్యతో రైతుల సమస్యలైనా గన్నీ బ్యాగులు, ట్రాన్స్పోర్టేషన్ గురించి చర్చించి, కాంట్రాక్టర్ సంపత్‌ను సంప్రదించి రెండు లారీల బ్యాగ్స్ ను సమకూర్చారు. అలాగే సిఐ కిషన్ రైస్‌మిల్లు ఓనర్లతో తాలు సమస్యల గురించి మాట్లాడి తూకం సరిగా వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాయపర్తి గ్రామ సర్పంచ్ రావుల సరిత రాజిరెడ్డి, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు దురిశెట్టి చంద్రమౌళి, గ్రామ నాయకులు, సిబ్బంది గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక శిక్షణ బాలల సంరక్షణకు దోహదం

సీడబ్ల్యుసీ చైర్మన్ అన్నమనేని అనిల్‌చందర్‌రావు



నవతెలంగాణ-సుబేదారి

రక్షణ, సంరక్షణ అవసరమైన బాలబాలికలకు మరిన్ని సేవలు అందించడానికి శిక్షణ కార్యక్రమాలు దోహదపడతాయని సీడబ్ల్యుసీ చైర్మన్ అన్నమనేని అనిల్‌చందర్‌రావు అన్నారు. బాలల హక్కుల పరిరక్షణకు, సంరక్షణ కొరకు దేశంలోని అన్ని రాష్ట్రాల చైల్డ్ వెల్ఫేర్‌కమిటీలు అవలంభించాల్సిన ఉత్తమ పద్ధతులపై రెండురోజుల అవగాహన సదస్సు న్యూఢిల్లీలోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ కో-ఆపరేషన్ అండ్ చైల్డ్ డెవలప్‌మెంట్ ఆధ్వర్యంలో ఈనెల 16, 17, తేదీల్లో జరిగింది . కాగా తెలంగాణ రాష్ట్రం నుండి హనుమకొండ జిల్లా సీడబ్ల్యుసీ చైర్మన్‌అనిల్ చందర్‌రావుకు ఆహ్వానం అందగా శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలల రక్షణ సంరక్షణ కోసం రెండురోజుల శిక్షణ కార్యక్రమం ఎంతగానో దోహదపడిందని,అద్భుతమైన అభ్యాసం, ఫలవంతమైనఅనుభవాన్ని నేర్పించాయని, దేశంలోని అన్ని రాష్ట్రాల నుండి వచ్చిన చైల్డ్ వెల్ఫేర్ కమిటీ వారి అనుభవాలను పంచుకున్నారని తెలిపారు.

బాలల సమస్యలను పరిష్కరించడంలో బాలల సంక్షేమ సమితి అనేక సవాళ్లను ఎదుర్కొని వారి పునరావాసం కోసం చర్యలు చేపడుతున్నామన్నారు.

ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా నేర్చుకున్న విషయాలకు అనుగుణంగా బాలల రక్షణ సంరక్షణ కోసం మరిన్ని సేవా, పునరావాస కార్యక్రమాలు చేపడతామని అన్నారు.

బాలల రక్షణ సంరక్షణ కోసం చర్యలు చేపడుతూ మెరుగైన పునరావాస చర్యలు నిమిత్తం రాష్ట్రం నుండి ముగ్గురినిఎంపిక చేసిన తెలంగాణ రాష్ట్ర మహిళాభివృద్ధి శిశుసంక్షేమ శాఖ కమిషనర్ భారతి హోలీ కేరికి, రెండు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని అన్ని రాష్ట్రాల బాలల సంక్షేమ సమితి వారిని సమన్వయ పరచిన నేషనల్ ఇన్స్టిట్యూట్ అఫ్ పబ్లిక్ కో ఆపరేషన్ అండ్ చైల్డ్ డెవలప్‌మెంట్ సంస్థ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ నవీదా ఖాటున్,జాయింట్ డైరెక్టర్ సంఘమిత్రభారికి ఈ సందర్భంగా అనిల్ చందర్ రావు, రమాదేవి, సైమన్‌లు కృతజ్ఞతలు తెలిపారు.

కొనుగోలు కేంద్రంలో భారీగా పేరుకుపోయిన ధాన్యం నిల్వలు

వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం కోసం రైతుల నిరీక్షణ



నవతెలంగాణ-శాయంపేట

రైతులు ఆరుగాలం శ్రమించి, అప్పులు తెచ్చి పంట సాగు చేయడం ఒక ఎత్తు అయితే, పండించిన పంటను విక్రయించడం మరొక ఎత్తు అవుతుంది. ఇటీవల కురిసిన వర్షాలకు పంటలకు తీవ్ర నష్టం వాటిల్లగా, మిగిలిన వరిధాన్యాన్ని కోసి ఆరబెట్టి విక్రయించడానికి కొనుగోలు కేంద్రాలకు తీసుకురాగా, మండలం లోని జోగంపల్లి వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అధికారులు ఇప్పటివరకు ప్రారంభించలేదు. కొనుగోలు కేంద్రం ప్రాంగణంలో భారీగా వరిధాన్యం కుప్పలు పేరుకుపోయాయి. ఇటీవల వర్షాలు కురిసే ప్రమాదం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేస్తుండడంతో టార్పాలిన్ కవర్లు కప్పుకుంటూ ధాన్యం వద్దే రైతులు పడికాపులు కాస్తున్నారు. జోగంపల్లి కొనుగోలు కేంద్రాన్ని గత ఎనిమిదేళ్ల నుండి పీఏసీఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తుండగా ఈ ఏడాది ఓడిసిఎంఎస్ కు కేటాయించగా నిర్వాహకులు కేంద్రం నిర్వహించడానికి సిద్ధపడకపోవడంతో సందిగ్ధంలో కొట్టుమిట్టాడుతుంది. ఇప్పటికే పీఏసీఎస్ ఆధ్వర్యంలో 10,000 బస్తాల గన్ని సంచులను జోగంపల్లి కొనుగోలు కేంద్రం వద్ద దిగుమతి చేసుకున్నారు. ఉన్నతాధికారుల నుండి స్పష్టమైన ఉత్తర్వులు జారీ కాకపోవడంతో కేంద్రం ఎవరు నిర్వహించాలో తెలియక ఊగిసలాసటలో కొట్టుమిట్టాడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సత్వరమే కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి వరి ధాన్యం కొనుగోలు చేసి తమ కష్టాలు తొలగించాలని రైతులు చల్లా ఎల్లారెడ్డి, రాజు, దయాకర్ రెడ్డి, గోరంట్ల వైకుంఠం, దూదిపాల తిరుపతిరెడ్డి, కౌటం ప్రభాకర్, పల్లెబోయిన సాంబయ్యలు వేడుకుంటున్నారు.

మహిళలు సాధించిన ప్రగతి దేశ ప్రగతికి కొలమానం



నవతెలంగాణ-హన్మకొండ

మహిళలు సాధించిన ప్రగతి దేశ ప్రగతికి కొలమానమని దొడ్డి కొమరయ్య ఫౌండేషన్ చైర్మన్ ప్రముఖ విద్యావేత్త ఆసనాల శ్రీనివాస్ అన్నారు.గురువారం హనుమకొండ న్యూశాయం పేటలో జరిగే అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమైక్య రాజకీయ విజ్ఞాన తరగతులు మూడవ రోజు మాస్ సావిత్రి ప్రిన్సిపాల్‌గా వ్యవహరించగా దొడ్డికొమరయ్య ఫౌండేషన్ చైర్మన్ ప్రముఖ విద్యావేత్త ఆసనాల శ్రీనివాస్‌హాజరై తరగతులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆసనాల శ్రీనివాస్ మాట్లాడుతూ వేల సంవత్సరాల పోరాట ఫలితంగా మనం మహిళా హక్కులను సాధించుకున్నాం కానీ అవి ఈనాడు అమలుకు నోచుకోవడం లేదని విశ్వమానవ సమానత్వ జీవన విధానానికి దిక్సూచి కార్ల్ మార్క్స్ అని ఆయన అన్నారు సామాజిక మార్పు పోరాటాల ద్వారానే వస్తుంది. ఇందు కారత్ బిల్లును పూర్తిస్థాయిలో అమలు అయ్యేలా చూడాలని వారన్నారు స్త్రీ పురుషులకు ఆస్తి హక్కులో సమానవాటా అమలయ్యే విధంగా చూడాలి, ఫాసిజం మూలంగా ప్రపంచ మానవాళికి మనుగడకే ప్రమాదం వాటిల్లుతుందని అదేవిధంగా ప్రజల్లో మూఢనమ్మకాల్ని ప్రోత్సహిస్తూ సహజ వనరులను జాతి వనరులను కొద్ది మంది పెత్తందారులకు పెట్టుబడి దారులకు కట్టబెడుతుంది. అంబేద్కర్ జ్యోతి రావు పూలే సావిత్రిబాయి పూలే ఆశయాల కోసం మహిళలు ముందుండి పోరాటం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమైక్య రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు వస్కులసైదమ్మ ,కుంభం సుకన్య రాష్ట్ర సహాయ కార్యదర్శులు అంగడి పుష్ప ,వంగళ రాగ సుధా, కనకం సంధ్య రాష్ట్ర కమిటీ సభ్యులు జ్యోతి, విమల, పుష్పలత ,రమ ,గడ్డం సుధారాణి, యకామ్మ, కల్యాణి, పార్వతీ, అశ్వినీ, శివాని బిందు తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

నవతెలంగాణ-మట్టెవాడ

కేంద్ర ప్రభుత్వం చేపట్టిన మేరీ లైఫ్ కార్యక్రమంలో భాగంగా 41 డివిజన్ రజకవాడ, 32వ డివిజన్‌లోని ఎస్ఆర్ఆర్ తోట-2 అంగన్వాడి కేంద్రాల్లో పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉర్సు సెక్టార్ ఐసీడీఎస్ వరంగల్ ప్రాజెక్టు సూపర్‌వైజర్ బత్తిని రమాదేవి హాజరు అయి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అని అన్నారు. వర్షపునీరు నిల్వ రక్షిత మంచి నీరు, నీటిని పొదుపు చేసుకోవడం, తరచూ వాటర్ ట్యాంకులను శుభ్రం చేసుకోవాడం గురించి వివరించారు. ఆరో గ్యంగా ఉండాలంటే ఎరువులు లేని ఆకుకూరలు, కూరగాయలు మన పెరటి తోటలో పెంచుకోవాలని, రోజు తీసుకునే ఆహార పదార్థాలలో చిరుధాన్యాలు ఒకపూటైనా తీసుకోవాలని, మన ఇంటి ఆవరణలో

ఉన్న స్థలంలో ఔషధ మొక్కలైన తులసి, అశ్వగంధ , నిమ్మ, కరివేపాకు మొదలగు మొక్కలను పెంచుకోవాలని సూచించారు. ప్లాస్టిక్ బాటిల్స్‌లను, ప్లాస్టిక్ పాత్రలను, ప్లాస్టిక్ కవర్లను పూర్తిగా నిషేధించాలని తల్లులకు అవగాహన కల్పించారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అంగన్వాడి టీచర్లు వారి ఏరియాలోని ప్రజలకు అవగాహన కల్పించే బాధ్యత తీసుకోవాలని తెలిపారు. అనంతరం పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన ప్రతిజ్ఞ చేయించారు. ఈకార్యక్రమంలో అంగన్వాడీ కేంద్ర పర్యవేక్షణ సభ్యులు తల్లులు, యుక్త వయసు బాలికలు, పిల్లలు అంగన్వాడీ టీచర్లు రాధా, సునీత పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

సోషల్ మీడియా ఇంచార్జీ ఆరూరి విశాల్



నవతెలంగాణ-పర్వతగిరి

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల ని వర్ధన్నపేట నియోజక వర్గ సోషల్ మీడియా కన్వీనర్ అరూరి విశాల్ తెలిపారు. మండ లంలోని అనంతారం, ముడె త్తులతండా, మాల్యాతండా గ్రామ ముఖ్య నాయకులతో గురువారం ఆయన సమీక్షాసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోషల్ మీడియా వేదికగా ప్రభుత్వ సంక్షేమ, అభివద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే కాకుండా ప్రతిపక్షాల విమర్శలను ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలని వర్ధన్నపేట నియోజకవర్గ సోషల్ మీడియా ఇంచార్జ్‌అరూరి విశాల్ సూచించారు. అనంతా రం, ముడెత్తులతండా, మాల్యాతండా గ్రామ ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయ కులు, సోషల్ మీడియా బాధ్యులతో గ్రామల వారిగా సమావేశం నిర్వహించిన అరూరి విశాల్ వారికీ దిశా నిర్దేశం చేశారు.అలాగే నియోజకవర్గ పరిధిలో జరిగిన, జరుగుతున్న అభివద్ధి పనులను సోషల్ మీడియా వేదికగా మరింత లోతుగా ప్రజల్లోకి తులుసుకువెళ్లాలని పిలుపునిచ్చారు. బీజేపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక పాలనను ప్రజలకు వివరిస్తూ ప్రతిపక్షాల విమర్శలకు ఘాటుగా స్పందించాలని సూచించారు. ఈకార్యక్రమంలో మండల నాయకులు ఆయ గ్రామ ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే నరేందర్‌ను ఆశీర్వదించండి : బోడకుంట్ల



నవతెలంగాణ- కాశిబుగ్గ

వరంగల్ తూర్పు నియోజకవర్గ ప్రజలకు అండగా ఉంటున్న నరేందర్‌ను మరోసారి ఆశీర్వదించాలని ప్రభుత్వ మాజీ విప్ బోడకుంట్ల వెంకటేశ్వర్లు అన్నారు. గ్రేటర్ వరంగల్ 12,త 22, 23 డివిజన్ల కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం గురువారం సికేఎం కళాశాల మైదానంలో నిర్వహించారు ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ చీఫ్ విప్ బోడకుంట్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్‌ల నాయకత్వంలో వరంగల్ నగరం బ్రహ్మాండమైన అభివృద్ధి చెందుతుందన్నారు. రాష్ట్రంలో కనివిని ఎరుగని రీతిలో సంక్షేమ కార్యక్రమాలు బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తుందని, షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి, కేసీఆర్ కిట్, 24 గంటల కరెంట్ అందిస్తున్న ఘనత కేసీఆర్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. వరంగల్ జిల్లా ఏర్పాటుతోపాటు తూర్పు నియోజకవర్గం కేంద్రంగా కలెక్టరేట్ కార్యాలయం నిర్మాణం, 24 అంతస్తుల సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, నూతనబస్టాండ్‌వల్ల నియోజకవర్గం తూర్పు నియోజకవర్గం రూపురేఖలు మారుతున్నట్లు తెలిపారు. వరంగల్‌కు ప్రత్యేక గుర్తింపు చరిత్ర ఉందని దానికి కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.

తూర్పు నియోజకవర్గంలో నరేందర్ మేయర్‌గా, ఎమ్మెల్యేగా తూర్పు నియోజకవర్గంలో రోడ్లు, డ్రైనేజ్ వ్యవస్థను ఎంతో మెరుగుపరిచారన్నారు. కాకతీయుల కాలంలో వెలిసిన గొలుసుకట్టు చెరువు స్ఫూర్తితో మిషన్ కాకతీయ ద్వారా చెరువులు బాగు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం వరంగల్ ఎంపీ పసునూరి దయాకర్ మాట్లాడుతూ సామాన్య కుటుంబంలో జన్మించిన నరేందర్ ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆంల్ ఆశీర్వాదంతో ఎమ్మెల్యేగా ఎన్నికై నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేస్తున్నారని మరోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

తుర్పు ఎమ్మెల్యే నరేందర్ మాట్లాడుతూ బీఆర్ఎస్ అడ్డా ఓరుగల్లు గడ్డ అని సామాన్యులు అందరూ కలిసి ఒక సామాన్యుడి అయిన తనను ఎమ్మెల్యేగా చేశారన్నారు ఎలక్షన్ల ముందు తిరుగుతున్న ఇతర ప్రాంతాలకు చెందిన నాయకులకు ఈ ప్రాంతంపై అవగాహన లేదన్నారు. ఈకార్యక్రమంలో 12వ డివిజన్ కార్పొరేటర్ కావేటి కవితరాజుయాదవ్, మాజీ కార్పొరేటర్ ఎలగం లీలావతి సత్యనారాయణ, మావురపు గీత విజయభాస్కర్‌రెడ్డి, డివిజన్ ఇంచార్జిలు దుబ్బ శ్రీనివాస్, గోరంటాల మనోహర్, మార్కెట్ కమిటీ చైర్మన్ భాగ్యలక్ష్మి కుమారస్వామి, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

ఆత్మ చైర్మన్‌కు శ్రీరామ కృష్ణ సేవా ట్రస్ట్ పరామర్శ

నవతెలంగాణ -తాద్వాయి

ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన మండల కేంద్రానికి చెందిన ఏటూరునాగారం ఆత్మ చైర్మన్ దుర్గం రమణయ్య ను వారి స్వగహంలో శ్రీరామ కష్ణ సేవా ట్రస్ట్ చైర్మన్ బాడీషా నాగ రమేష్, ట్రస్ట్ సభ్యులు గురువారం సందర్శించి, పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్య క్రమంలో తుడుందెబ్బ మండల అధ్యక్షులు గౌరవబోయిన మోహన్ రావు, ట్రస్ట్ సభ్యులు బాడిశ ఆది నారాయణ, నవీన్, చౌలం వేణు, బోడ ప్రవీణ్, మునిగేల మహేష్, జానపట్ల జయరాజు తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ

భూపాలపల్లి, ములుగు, జనగామ

శుక్రవారం 19 మే 2023

6

ములుగు ఎమ్మెల్యే దనసరి సీతక్క పరామర్శ

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండల కేంద్రానికి చెందిన చెన్న కోటయ్య అనారోగ్యంతో, లక్ష్మీపురం గ్రామానికి చెందిన అల్లం భరత్ రోడ్డు ప్రమాదంలో కొన్ని రోజుల క్రితం మరణించారు. బాధిత కుటుంబాలను గురువారం ములుగు ఎమ్మెల్యే సీతక్క పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందించి పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రసపుత్ సీతారాంనాయక్, కిసాన్ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల ప్రభాకర్, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు పెండెం శ్రీకాంత్, జిల్లా నాయకులు కణతల నాగేందర్ రావు, పాలడుగు వెంకటకష్ణ, కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, గోపిదాసు ఏడుకొండలు, గుండెబోయిన నాగలక్ష్మి- అనిల్ యాదవ్, ఉమాదేవి- నరేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



జిల్లాలో 'కంటి వెలుగు' విజయవంతం

1, 64,929 మందికి కంటి పరీక్షలు

79 446 పురుషులు,85 204 స్త్రీలు

239 మది ట్రాన్స్ జెండర్స్

22097 మందికి రీడింగ్ గ్లాసెస్

15082 మందికి ప్రిస్కిప్షన్ గ్లాసెస్

డీఎంహెచ్ఓ అల్లెం అప్పయ్య



నవతెలంగాణ- ములుగు

ములుగు జిల్లాలో కంటి వెలుగు 2.0 కార్యక్రమము 2023 జనవరి 18 న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఈ కార్యక్రమము మే 17 తో విజయవంతంగా పూర్తయినదని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అల్లెం అప్పయ్య తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించబడిన కార్యక్రమం ములుగు జిల్లాలో 2023 జనవరి 18న ప్రారంభించబడినదని,ఈ కార్యక్రమంలో ఇరవై ఒక్క బందాలు, 79 రోజులు క్యాంపులను నిర్వహించడం జరిగిందన్నారు. జిల్లాలో 174 గ్రామపంచాయతీలను ఈ కంటి వెలుగు వైద్య శిబిరములు నిర్వహించడం జరిగిందని, జిల్లా లోని జనాభా 3,30,031 ఉండగా అర్హులైన వారిలో1,64,929 మందికి కంటి పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు.ఇందులో 79, 446 మంది పురుషులు, 85204 మంది స్త్రీలు, 239 మందికి ట్రాన్స్ జెండర్స్ పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు.ఈ క్యాంపులలో దగ్గర చూపు లోపం ఉన్నవారు 22097 మందిని గుర్తించి,వారికి రీడింగ్ గ్లాసెస్ పంపిణీ చేయడం జరిగిందని, ప్రెస్క్రిప్షన్ గ్లాసెస్ కోసం గుర్తించిన వారు 15082 మందికి గాను 11883 మందికి ప్రెస్క్రిప్షన్ గ్లాసెస్ అందజేయడం జరిగిందన్నారు.కంటి వెలుగు శిబిరాలు పూర్తయిన సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య జిల్లాలో శ్రమించి నిర్వహించిన కంటి వెలుగు బందాలను అభినందించారు. ఈ కంటి వెలుగులో కార్యక్రమంలో పాల్గొన్న బాధ్యతలు నిర్వహించిన ప్రోగ్రామ్ ఆఫీసర్స్ ని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సిబ్బందిని కొనియాడారు. ప్రభుత్వం ద్వారా అమలు పరచబడుతున్న ప్రతి ఒక్క కార్యక్రమం పట్ల వైద్య ఆరోగ్య సిబ్బంది ఉన్నతమైన, నాణ్యమైన సేవలు అందించాలని కోరారు. కంటి వెలుగు కార్యక్రమము ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పవన్ కు జిల్లాలో నిర్వహించిన శిబిరాల బందాలకు వైద్య సిబ్బందికి కతజ్ఞతలు తెలిపారు.

దళిత బహుజన రాజ్యాధికారమే వీరన్న లక్ష్యం

సామాజిక న్యాయవేదిక రాష్ట్ర అధ్యక్షుడు

యాశబోయిన సాంబయ్య యాదవ్



నవతెలంగాణ- ములుగు

మారోజు వీరన్న ఆశయ సాధన కోసం సమ సమాజ నిర్మాణం కోసం సామాజిక న్యాయ వేదిక పని చేస్తున్నదని సమాజంలోని కుల సంఘాలు వర్గ సంఘాలను నిర్మాణాత్మకంగా చక్కటి ఆలోచన విధానం తోనే వీరన్న కృషి చేశారని సామాజిక న్యాయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు యేశ బోయిన సాంబయ్య యాదవ్ కొనియాడారు. ములుగు జిల్లా కేంద్రంలో సామాజిక న్యాయ వేదిక ములుగు జిల్లా అధ్యక్షులు చల్లా లింగయ్య పటేల్ అధ్యక్షతన గురువారం జరిగిన సమావేశంలో సాంబయ్య యాదవ్ హాజరై మాట్లాడారు. వీరన్న ఆశయ సాధన కోసం, మనువాదులు అగ్రకులాల కుట్రల నుండి దళిత బహుజన సామాజిక వర్గాలను కాపాడు కోవడం అంబెడ్కర్, పూలే ఆలోచన విధానం, ఓటు హక్కు అనే ఆయుధం ద్వారా సాధ్యమన్నారు. దేశం లో 90 శాతం ఉన్న దళిత బహుజన కుల సంఘాలను చైతన్యం చేయాలని అన్నారు. దళిత బహుజనులు రాజ్యాధికారం కోసం వీరన్న స్పూర్తిని ఆదర్శంగా తీసుకొని పోరాటాలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక న్యాయ వేదిక ములుగు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోరే రవి యాదవ్, ముస్లిం న్యాయ వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ రఫతుల్ల, లంబాడీ న్యాయ వేదిక ములుగు జిల్లా అధ్యక్షులు అజ్మీరా మంజీనాయక్, జిల్లా ప్రదానకార్యదర్శి బాదావత్ రాజేందర్ నాయక్, ఒడ్డాల బుచ్చయ్య యాదవ్,మెదరి బిక్షపతి ముదిరాజ్, బాదావత్ వీరన్న నాయక్, కెలోత్ రాజేందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

తపాలా సేవలను ప్రతి ఇంటికి విస్తరించాలి

పోస్టల్ ఎస్పి పసునూరి ప్రభాకర్



నవతెలంగాణ - కాటారం

మహిళా సమ్మాన్ సేవింగ్ సర్టిఫికెట్స్ పథకంలో మహిళలకు అధిక సంఖ్యలో అకౌంట్స్ చేయించి ప్రభుత్వ లక్ష్యాలను చేరుకోవాలని పోస్టల్ ఎస్పి పసునూరి ప్రభాకర్ జీడిఎస్ సిబ్బందిని కోరారు. గురువారం కాటారం మండల కేంద్రంలో జరిగిన తపాలా శాఖ సిబ్బంది ప్రత్యేక కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ పథకంలో అత్యధిక శాతం మహిళలను మహిళా సమ్మాన్ సేవింగ్ సర్టిఫికెట్స్ పథకంలో భాగస్వాములను చేయాలని కోరారు. తపాలా శాఖలో అనేక పొదుపు పథకాలు ఉన్నాయని వాటన్నింటిపై అవగాహన కల్పించాలన్నారు. నిజాయితీ, నిబద్ధతతో పనిచేస్తే ప్రజలు తపాలా శాఖలో పొదుపు చేసేందుకు వారంతట వారే ముందుకు వస్తారని ఆయన స్పష్టం చేశారు. తపాలా శాఖ వినూత్న రీతిలో గ్రూప్ యాక్సిడెంట్ గార్డ్ పాలసీని కేవలం రూ.396కే అందుబాటులోకి తెచ్చిందని అన్నారు. కొంతమంది తపాలా శాఖ పట్ల అవగాహన లేని కారణంగానే ప్రైవేటు సంస్థల్లో పొదుపు చేసి నష్టపోతున్నారని, ఇది ప్రజలకు అర్థమయ్యే రీతిలో ప్రచారం చేసి దళారుల చేతుల్లో మోసపోకుండా చైతన్యం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో 50 మంది సిబ్బందితో పాటు మంథని సబ్ డివిజన్ ఇన్స్పెక్టర్ సయ్యద్ అజరుద్దీన్, మెయిల్ ఓర్షల్ బుర్రి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఆల్ ఇండియా ఆల్ ఇండియా గ్రామీణ బ్యాంక్ యూనియన్ డివిజన్ అధ్యక్షులు కుడుదుల కిష్టయ్య, సీనియర్ బిపిఎంలు మల్లయ్య, మురళి, పుల్లారెడ్డి సురేష్ రెడ్డి గోపాల్ శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమకారుడి కుటుంబానికి ప్రెస్ క్లబ్ చేయూత



నవతెలంగాణ-లింగాల ఘనపురం

మండల కేంద్రానికి చెందిన తెలంగాణ స్వరాష్ట్ర ఉద్యమంలో కీలకంగా పనిచేసి ఇటీవలే అనారోగ్యంతో మతి చెందిన కారంపురి శ్రీనివాస్ కుటుంబానికి గురువారం లింగాల ఘనపురం మండల ప్రెస్ క్లబ్ రూ.5వేల ఆర్థిక సాయం చేసి చేయూతను అందించారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బొడ్డు వెంకన్న నేతత్వంలో కమిటీ సభ్యులు కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు జానకి రాములు, జనరల్ సెక్రెటరీ రేగు యాదగిరి(గిరి), ట్రెజరర్ కర్రె వీరయ్య, కార్యవర్గ సభ్యులు ఇటుకల బాలకష్ణ, బొడ్డు రంజిత్, బర్ల శ్రీనివాస్, గాదె కిరణ్ కుమార్, శాడ పరుషరాములు, మైధం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య పనులను ఆకస్మిక తనిఖీలు



నవతెలంగాణ-లింగాలఘనపురం

17 నుండి 23వ తేదీ వరకు నిర్వహిస్తున్నటువంటి ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాన్ని లింగాల ఘనపురం , నెల్లుట్ల గ్రామం లో, రాష్ట్ర పరిశీలకురాలు %వా%.కళ్యాణి గురువారం ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా ఎంపీపీ ల ఫోరం అధ్యక్షురాలు , ఎంపీపీ చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డి , లింగాల ఘనపురం సర్పంచ్ సాదం విజయ మనోహర్ ,నెల్లుట్ల సర్పంచ్ స్వరూపరాణిభూపాల్ రెడ్డి %ఋత్రాఉ% పార్థసారథి, %వీూణఉ% మల్లిఖార్జున్ ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొనడం జరిగింది.

అత్యవసర పరిస్థితుల్లో తప్ప బయటకు వెళ్లొద్దు : ఎంపీపీ

నవతెలంగాణ-మహదేవపూర్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల ప్రజలు వేసవిలో అత్యవసర పరిస్థితుల్లో తప్ప బయటకు వెళ్లొద్దని ఎంపీపీ రాణి బాయ్ రామారావు గురువారం ప్రకటనలో పేర్కొన్నారు. ఎండ తీవ్రతకు గురికాకుండా తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. ఎండలు ఎక్కువైనప్పుడు తీవ్ర వడగాల్పులు వీచినప్పుడు వడదెబ్బకు గురయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని అన్నారు. తీవ్రమైన తల నొప్పి, నాడి వేగంగా కొట్టుకోవడం, నాలుక తడి ఆరిపోయి ఎండిపోవడం, శరీరంలో కనీస నీటి శాతం తగ్గిపోవడం, మనిషి పాక్షిక లేదా పూర్తిగా అపస్మారక స్థితికి చేరడం వడదెబ్బ లక్షణాలు అన్నారు. వడదెబ్బ బాధితులుంటే వెంటనే ప్రథమ చికిత్స చేయాలన్నారు. వడదెబ్బకు గురైన వారిని వెంటనే నీడకు తీసుకెళ్ళాలని, సదరు వ్యక్తి శరీరాన్ని చల్లని నీటిలో ముంచిన గుడ్డతో తుడవాలని అన్నారు. ఉప్పు కల్పిన మజ్జిగ, కొబ్బరి నీళ్ళు, గ్లూకోజ్ లేదా ఓఆర్ఎస్ కల్పిన నీటిని తాగించాలన్నారు. ప్రథమ చికిత్స అనంతరం వెంటనే సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లాలని కోరారు.



'రమేష్, ప్రవీణ్' ఆర్థికసాయం

నవతెలంగాణ- ములుగు

జిల్లా కేంద్రంలో ఇటీవల మృతి చెందిన తలగంపల నర్సయ్య కుటుంబ సభ్యులను శ్రీ రామ కృష్ణ సేవా ట్రస్ట్ చైర్మన్ బాడిశ నాగ రమేష్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు బాదం ప్రవీణ్ గురువారం పరామర్శించి 25 కేజీల బియ్యం, 4 వేల రూపాయల నగదు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షులు పల్లా బుచ్చయ్య, జిల్లా ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు పోరిక విజయ్ రామ్ నాయక్, ములుగు నియోజకవర్గ యువజన విభాగం ఇంచార్జ్ కోగిల మహేష్, ములుగు పట్టణ కమిటీ అధ్యక్షులు చెన్న విజయ్, మండల మైనారిటీ విభాగం అధ్యక్షుడు రాజా హుస్సేన్, సీనియర్ నాయకులు దొడ్డిపల్లి రఘుపతి,గజ్జి నగేష్,కనకం లింగమూర్తి,ఎంపెల్లి దిలీప్ ట్రస్ట్ సభ్యులు బాడిశ నవీన్ ,బాడిశ ఆదినారాయణ, మహేష్, వేణు తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 22న వాక్ - ఇన్ ఇంటర్వ్యూలు

జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ అప్పయ్య

నవతెలంగాణ- ములుగు

ములుగు జిల్లా కలెక్టర్ కష్ణ ఆదిత్య ఆదేశాల మేరకు జిల్లాలో ఎన్హెచ్ఎం కింద ఖాళీగా ఉన్న సైకాలజిస్ట్,ఆర్బిఎస్కె మెడికల్ ఆఫీసర్స్, రొయ్యూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కింద ఆయుర్వేదిక్ డాక్టర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, వాటి భర్తీకి ఈ నెల 22న ఉదయం 12 గంటలకు వాక్ - ఇన్ ఇంటర్వ్యూలు ములుగు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో నిర్వహిస్తున్నటుట జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అల్లెం అప్పయ్య గురువారం తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థులు హాజరు కావాలన్నారు. సైకాలజిస్ట్ పోస్టుకు విద్యార్హతలు సైకాలజీ ఇన్ డిగ్రీ క్వాలిఫికేషన్ ఉండవలెననీ, ఆర్బిఎస్కె మెడికల్ ఆఫీసర్ పోస్ట్ కొరకు బిఏఎంఎస్ పూర్తిచేసి ఉండాలన్నారు. ఆయుర్వేదిక్ డాక్టర్ పోస్ట్ కు బిఏఎంఎస్ పూర్తి చేసి ఉండాలన్నారు. అభ్యర్థులు తగు సర్టిఫికెట్లు తీసుకొని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయానికి రావాలన్నారు.

20న మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

మండల అభివృద్ధి అధికారి ఇక్బాల్ హుస్సేన్

నవతెలంగాణ- ములుగు

ములుగు మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం ఈనెల 20 న మండల పరిషత్ అధ్యక్షురాలు గండ్రకోట శ్రీదేవి అధ్యక్షతన ఉదయం 11 గంటలకు నిర్వహిస్తున్నట్లు మండల పరిషత్ అభివద్ధి అధికారి ఇక్బాల్ హుస్సేన్ గురువారం తెలిపారు. ఈ సమావేశానికి జిల్లా ప్రాదేశిక సభ్యురాలు, అన్ని గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచులు విధిగా సమావేశానికి హాజరై తమ గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించుకోవాలని ఆయన కోరారు. అదేవిధంగా అన్ని శాఖల అధికారులు విధిగా సమయానికి పూర్తి సమాచారంతో హాజరుకావాలని ఆయన సూచించారు.

ఆదర్శలో ఇంటర్మీడియట్ ప్రవేశాలు

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని ఎడ్లపల్లి గ్రామపరిదిలోగల జంగిడిపల్లిలో ఉన్న తెలంగాణ ఆదర్శ పాఠశాలలో ఇంటర్మీడియట్ ఆంగ్లమాద్యమంలో చదవాలనుకునే గ్రామీణ విద్యార్థులకు 2023-24 విద్యా సంవత్సరానికి గాను ఇంటర్ ప్రవేశాల కోసం ఈ నెల 25 వరకు ఆన్ లైన్ లో దరఖాస్తులు చేసుకోవాలని పాఠశాల ప్రిన్స్ పాల్ దూడ వెంకటేశ్వర్లు గురువారం ఒక ప్రకటనలో కోరారు. పదోతరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు ఎంపిసి,బైపిసి,సిఈసి గ్రూపులకు దరఖాస్తులు చేసుకొని సద్వినియోగం చేసుకోవాలన్నారు.మోడల్ స్కూల్ లో నాణ్యమైన విద్య అందించడం, సకల సౌకర్యాలు,మంచి ఫలితాలు వస్తున్నాయన్నారు. ఒక్కొక్క గ్రూపుకు 40 సీట్లు ఉంటాయన్నారు.

ప్రభుత్వ, ప్రయివేటు ఐటీఐలో అడ్మిషన్లు

నవతెలంగాణబిఏటూరునాగారం: ఐటీడీఏ

ప్రభుత్వ ప్రయివేటు ఐటీఐ కళాశాలల్లో అడ్మిషన్లు మొదలైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్‌రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆగస్టు 2023 సెషన్ కొరవకు ఎన్‌సీవీటీ ప్యాటన్ కింద వివిధ ఇంజనీరింగ్, నాన ఇంజనీరింగ్ ట్రేడ్‌లకు శిక్షణ పొందేందుకు అర్హులైన విద్యార్థుల నుంచి దరఖాస్తులను ఈనెల 17 నుంచి జూన్ 10 వరకు స్వీకరించనున్నట్లు పేర్కొన్నారు. అర్హులైన అభ్యర్థులు ఆన్‌లైన్ వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. మరింత సమాచారం కోసం 984938 9325, 8297338888, 9490456335 సంప్రదించాలన్నారు.

నేడు ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం

నవతెలంగాణ-మహాదేవపూర్

ఉమ్మడి వరంగల్‌లో నేడు జరగబోయే ఎంఆర్‌పియస్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ అదికార ప్రతినిధి బుర్రి సతీష్ మాదిగ హాజరు కానున్నారని విజయవంతం చేయాలని మండల కన్వీనర్ బెల్లంపల్లి సురేశ్ కోరారు. మంద కష్ణమాదిగ మిషన్ 50 రోజుల్లో భాగంగా కార్యచరణ నిమిత్తం ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. మహదేవపూర్ నుండి ఏంఆర్‌పియస్, ఎంఎస్‌ఎఫ్, యువ జన విభాగం ముఖ్య నాయకులు అధిక సంఖ్యలో హాజరు కావాలన్నారు. ఆయనవెంట ఏంఆర్‌పియస్ మండల కన్వీనర్ బెల్లంపల్లి సురేష్ మాదిగ, ఏంఆర్‌పియస్ నాయకులు మంథని రవితేజ, కొలుగురీ శ్రీకాంత్ ఉన్నారు.

ప్రకాష్ రెడ్డికి శుభాకాంక్షలు

నవతెలంగాణ-మహాదేవపూర్

ఏఐసిసి కార్యదర్శి కర్ణాటక రాష్ట్ర ఇంచార్జి మాజీ మంత్రి మంథని నియోజకవర్గ శాసనసభ సభ్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆశీస్సులతో భూపాలపల్లి జయశంకర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ప్రకాష్ రెడ్డి రెండవసారి నియామకమైన విషయం విధితమే. గురువారం మహాదేవపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాబు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీని మరింత ముందుకు తీసుకెళ్లడానికి కృషి చేయాలని కోరారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో భూపాలపల్లి, మంథని నియోజక వర్గాల్లో కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఇందుకు ప్రతి నాయకుడు, కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని అన్నారు.

జెడ్పీటీసీ గుడాల దంపతుల ఆశీర్వచనాలు

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ మండలం ఎన్కపల్లి గ్రామంలోని కాంగ్రెస్ నాయకుడు ముక్కెర వెంకటి కుమారుడు శ్యామ్ సుందర్ - కోమల వివాహం గురువారం జరిగింది. జెడ్పిటీసీ గుడాల అరుణ-శ్రీనివాస్ పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. వారివెంట సోషల్ మీడియా ఇన్చార్జి నవీన్, గ్రామ కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.



ఢిల్లీకి చేరిన డీసీసీ పంచాయితీ

రెండు రోజులుగా అక్కడే పొన్నాల



నవతెలంగాణ - జనగామ కలెక్టరేట్

జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి పంచాయతీ డిల్లీకి చేరింది. ఢీ అంటే ఢీ అంటూ రెండు వర్గాలు అంటుండడంతో పీసీసీ ఎప్పుడో చేతులెత్తేసింది. ఎవరిని బుజ్జగించాలో, ఎవరిని బెదిరించాలో పిసిసి నాయకత్వానికి అర్థం కాకపోవడంతో ఎఐసిసికి అప్పగించింది. నేడో రేపో ఏదో ఒక విషయం తేటతెల్లమయ్యే అవకాశముంది. అధిష్టానం పిలుపు మేరకు పిసిసి మాజీ అధ్యక్షులు, మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య బుధవారం ఢిల్లీకి బయలుదేరి వెళ్ళారు. రెండు రోజులుగా ఆయన అక్కడే మకాం వేశారు. మాజీ శాసన సభ్యులు, పిసిసి సభ్యులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి కూడా ఏ మాత్రం వెనుకకు తగ్గడం లేదు. తనకున్న అన్ని వనరులను సమకూర్చుకొని ఎలాగైనా డిసిసి పదవిని సాధించాలనే పట్టుదలతో ఉన్నారు. కొమ్మూరి ప్రతాప్‌రెడ్డికి పదవిని దక్కకుండా చేసేందుకు పొన్నాల లక్ష్మయ్య తన అనుభవాన్నంతా డిల్లీ స్థాయిలో ఉపయోగిస్తున్నారని సమాచారం. ఇరువురు శాసనసభ్యులుగా పని చేసిన అనుభవం ఉన్న వారే. గత ఎన్నికల్లో ఇరువురి మధ్య పెద్ద మనుషుల ఒప్పందం జరిగిందని సమాచారం. తెలంగాణ జిల్లాల్లో మిగిలిపోయిన 10 డిసిసిలను భర్తీ చేసేప్పుడు జనగామ డిసిసిని ప్రకటిస్తారని అంతా భావించారు. కానీ అటు పొన్నాల లక్ష్మయ్య కాని, ఇటు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి కాని ఎవరికి వారే పంతం నెగ్గించుకోవడంలో వెనక్కి తగ్గేదే లేదనడంతో పిసిసి తన నిస్సహాయతను వ్యక్తం చేసినట్లు విశ్వసనీయంగా తెలిసింది.

ఒకరికి హైదరాబాద్ స్థాయిలో...మరొకరికి ఢిల్లీ స్థాయిలో

పిసిసి అధ్యక్షులుగా, 3 పర్యాయాలు మంత్రిగా పని చేసిన పొన్నాల లక్ష్మయ్యకు సీనియర్‌గా రాష్ట్రంతో పాటు డిల్లీ స్థాయిలో పరిచయాలు ఉండడంతో ఎలాగైనా కొమ్మూరికి డిసిసి రాకుండా డిల్లీ స్థాయిలో కృషి చేస్తున్నారు. పార్టీ రాష్ట్ర ఇన్‌చార్జి ఠాక్రేను గురువారం కలిసినట్లు విశ్వసనీయంగా తెలిసింది. మాజీ శాసన సభ్యులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డికే పిసిసి అండదండలు పుష్కలంగా ఉన్నట్లు పార్టీలో ప్రచారం జరుగుతోంది. స్థానిక లోక్‌సభ సభ్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి మద్దతు ఆయనకే ఉన్నట్లు తెలుస్తోంది. రేవంత్‌రెడ్డి వర్గం అయినందునే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డిని పాదయాత్రలో పాల్గొనొద్దని భట్టి కోరినట్లు ప్రచారం జరుగుతోంది. భట్టి పాదయాత్రకు రెండు రోజుల ముందు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డిని సస్పెండ్ చేస్తున్నట్లు పొన్నాల వర్గం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రకటించి సంచలనం రేపారు. పిసిసి సభ్యులైన కొమ్మూరి ప్రతాప్‌రెడ్డిని సస్పెండ్ చేసే అధికారం డిసిసికి ఉంటుందా అనేది ప్రశ్నార్థకమే. అంతా రాజకీయ వ్యూహం ప్రకారమే నడిచిందని విశ్లేషకులు చెబుతున్నారు. భట్టి పాద యాత్ర మొత్తం ఒక వర్గాన్ని పొగడడానికే సాగిందని కార్యకర్తలు చర్చించుకుంటున్నారు.

డిసిసి లేకుండానే ఎన్నికలకా...

ఇది నిజంగానే ఆశ్చర్యకరమైన అంశమే. డిసిసి లేకుండానే రాబోయే ఎన్నికలకు వెళ్లాలనేది పిసిసిలో కొంత మంది ఆలోచనగా సమాచారం అందుతోంది. రాష్ట్రంలో డిసిసి లేని లేకైన జిల్లా జనగామ. ఇంత కాలం మూడు ముక్కలుగా నడిచిన ఇక్కడి కాంగ్రెస్ రాజకీయం ఇప్పుడు రెండు వర్గాలుగా సాగుతోంది. ఇరువురు కూడా అంగ బలం, అర్థ బలం ఉన్న వారు కావడం, ఒకరికి పిసిసి స్థాయిలో, మరొకరికి డిల్లీ స్థాయిలో ప్రభావితం చేయగల ప్రతిభ ఉండడం తదితర కారణాలతో అసలు ఇప్పుడు డిసిసి ప్రకటన ఎందుకు అనే ప్రశ్నను ముందుకు తెస్తున్నారట. నియోజకవర్గంలోని పార్టీలో రెండు, మూడు రోజులుగా ఇదే తీవ్ర చర్చనీయాంశమైంది. పొన్నాల లక్షయ్యను, కొమ్మూరి ప్రతాప్‌రెడ్డిని ఏదో విధంగా నచ్చజెప్పి డిసిసి లేకుండానే ఎన్నికలకు పార్టీ శ్రేణులను సన్నద్ధం చేయాలనే ఆలోచన ఎంత వరకు సత్ఫలితాలనిస్తుందో కాలమే తేలుస్తుంది.

జనవాసాల మధ్య నీటిమడుగు...

ఇబ్బంది పడుతున్న స్థానికులు



నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

మండలంలోని బొమ్మెర గ్రామంలో బమ్మెర పోతన స్మారక పర్యాటక ప్రాంతానికి వెళ్లే దారి మధ్యలో నీరు నిలిచి నీటిమడుగులా తయారైంది. చినుకు పడితే చాలు స్థానికుల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు తలెత్తుతాయి. పరిసర ప్రాంతాల్లోని చెత్తా చెదారమంతా మడుగులోకి చేరి దుర్వాసన వెదజల్లుతున్నదని ఆ ప్రాంత ప్రజలు వాపోతున్నారు. గ్రామపంచాయతీ అధికారులు శ్రద్ధ వహించి వర్షాకాలం వచ్చేలోపు గుంతను పూడ్చాలని ప్రజలు కోరుతున్నారు. నీటి మడుగు ఉన్న స్థలంకు సంబంధించిన బాధ్యులను అడిగితే గతంలో సమస్య లేదని, ఇటీవల చుట్టూ గృహ నిర్మాణాలు చేపట్టడంతో నీరు నిలుస్తుందని చెబుతున్నారు. సమస్యను అధికారులు పరిష్కరించాలని కోరుతున్నారు.

నోటీసులు ఇచ్చినా పట్టించుకోవట్లేదు.

కాలనీలో నీటి మడుగు ఉన్న ప్రాంతం ముదిరాజ్ కమ్యూనిటీ వారిది. గ్రామపంచాయతీ నిధుల నుండి కొంత భాగం మడుగు పూడ్చినాము. నీరు నిలువ ఉండడం వల్ల స్థానికులకు ఇబ్బంది జరుగుతున్న మాట వాస్తవమే. మడుగు కు సంబంధించిన వారసులకు మరొకసారి నోటీసులు జారీ చేసి అట్టి నీళ్లమడుగును పూడ్చే ప్రయత్నం చేస్తాం.

-జలగం నాగభూషణం, సర్పంచ్ బొమ్మెర

ఘనంగా జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-జఫర్‌గడ్

మండల కేంద్రంలోని ప్రజా ఆదరణ ఆశ్రమంలో గురువారం ఎమ్మెల్సీ కడియం శ్రీహరి సతీమణి వినయ్ రాణి జన్మదిన వేడుకలు మండలంలోని తమ్మడపల్లి ఐ సర్పంచ్ అనిత సుధాకర్ బాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. జన్మదిన వేడుకలు పురస్కరించుకొని అనాథ ఆశ్రమంలోని పిల్లలకు ఒక పూట భోజనాన్ని అందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అనిత సుధాకర్ బాబు మాట్లాడుతూ స్టేషన్ఘన్పూర్ అభివద్ధి దాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి కడియం శ్రీహరి సతీమణి ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో యువత పాత్ర కీలకం

రాష్ట్ర యువ నాయకులు,

జెడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి



నవతెలంగాణ-లింగాలఘనపురం

బిఆర్ఎస్ పార్టీ హ్యాట్రిక్ సాధించేందుకు యువత పాత్ర కీలకం గా పోషించాలని రాష్ట్ర యువనేత జడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి అన్నారు. గురువారం మండలం లోని నెల్లుట్ల గ్రామ శివారు భ్రమరాంభ హాల్ నందు లో పార్టీ మండల యువత అధ్యక్షుడు గట్టగల్ల శ్రీహరి ఆధ్వర్యంలో నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర యువ నాయకులు జెడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి హాజరై రానున్న రోజుల్లో యువత కార్యక్ర మాలకు గానూ దిశా నిర్దేశం చేశారు. నియోజక వర్గంలో రాజన్న నాయకత్వం కోసం ప్రత్యేక కార్యాచరణతో పని చేయాలన్నారు. ఈ పదేండ్లలో అనేక అభివృద్ధి పనులను చేసుకున్నామన్నారు. యువత కోరిక మేరకు మనిక్యపురం, బండ్ల గూడెం, పటేల్ గూడెం గ్రామాలలో గ్రంథాలయాలు, నెల్లుట్ల, వనపర్తి, గుమ్మడవెల్లి గ్రామాల్లో ఓపెన్ జిమ్‌లు ఏర్పాటు చేశామన్నారు. రానున్న రోజుల్లో రాజన్న ముఖ్య అతిథిగా యువత ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేస్తామని, విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బస్వాగానీ శ్రీనివాస్, నియోజక వర్గ వర్క్స్ కమిటీ చైర్మన్ బోల్లంపల్లి నాగేందర్, దిశ కమిటీ సభ్యులు ఉద్దుల భాగ్య లక్ష్మీ , సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షులు ధుసరి గణపతి, మార్కెట్ డైరెక్టర్ భుషిగంపల ఆంజనేయులు, సేవెల్లి మధు, వట్టిపల్లి సంపత్, గోపాలదాసు ఉపేందర్, దండిగా మహేష్, మబ్బు కరుణాకర్, దయ్యాల గణేష్, గాడేపక విష్ణు, దామేర ప్రభాకర్, ఓరుగంటి రాజు, గ్రామాల యూత్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి జిల్లా అధ్యక్షులు రమణ పరామర్శ



నవతెలంగాణ-బచ్చన్నపేట

బచ్చన్నపేట మండల కేంద్రంలో ఇటీవల మరణించిన కోన నర్సింహులు దశధిన కర్మ కు హాజర్ అయ్యి తమ ప్రగాఢ సానుభూతిని జనగామ జిల్లా పెరిక కుల అధ్యక్షులు ముత్తినేని రమణ తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యనిర్వహణ కార్యదర్శి సందెల బాల సిద్దులు, యువజన అధ్యక్షుడు మల్యాల హరినాథ్ మండల అధ్యక్షులు మంచాల వెంకటయ్య బొడకుంటి అంజయ్య, కొన వెంకటయ్య,కొన మల్లయ్య, కొన కర్ణాకర్, అభి, కార్తిక్, లెంకల నవీన్,ఆంజనేయులు. వనలేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.